ఉత్తరకాండము నందు శ్రీరాముడీవిషయమై అగస్త్యునితో హనుమంతుడు వాలి సుగ్రీవులకన్నను హెచ్చువ బలాఢ్యుడని చెప్పియుండెను. కాని అతడు సుగ్రీవుని పక్షమున నుండియు వాలినెందుకు యెదుర్కొనడు? అని యొన్నడో అడిగి యుండవలసినది. అది వరకెపుడు. అంత నగస్త్యుడు హనుమంతుడెట్లు తన బలము నెరుగకుండెనో ఆ వృత్తాంతమంతయు చెప్పెను. అది తృప్తికరమైన సమాధానము కాకాలదు. ఆ విషయము సుగ్రీవునకు తెలియదా? అతడేల హనుమంతుని ప్రోత్సహించి యుండరాదు? బాల్యము నుండియు వారిరువురు వాయువు అగ్నులవలె ప్రాణస్నేహితులేగదా! కావున మునుల శాపము వలననే హనుమంతుడు తన బలమును విస్మరించెననుట నిజము. వాలి సుగ్రీవులు కలహించి విరోధులైనపుడు హనుమంతుడు తన బలమును జూపి వాలిని సంహరింపకుండుటకు హేతువు వాలికన్న తాను బలాఢ్యుడని తెలియకయే. ఆ విషయము సుగ్రీవునకును తెలియదు. హనుమంతునకు ఆ మతిమరపు గుణముండెను. ఈ కాలమున దానిని అమ్నీషియా యందురు. సాధారణముగ మనము కొన్ని పదముల పేర్లను మరచుట పరిపాటి. రామాయణమున హనుమంతుడు తన బలమును విస్మరించుట మాత్రమే సూచింపబడెను. కాని ఆ మతిమరపు మూడునాలుగు ఇతర విషయములందును అగపడుచున్నది. మనము దాని నట్లాహించుకొనవలయుననియే వాల్మీకి అభిప్రాయమై

యుండునపుడిలో నాకెంతమాత్రమును సందేహములేదు. అందొక సందర్భము నాకు ముఖ్యమైనదిగ గోచరించుచున్నది. సుగ్రీవుని దుష్ప్రవర్తనకు అతనిని శిక్షింపవలెనని వాలి యతనిని తరుముకొనెను. తన మంత్రులగు హనుమంతుడు నలుడు నీలుడు తారుడు వెంబడింపగ సుగ్రీవుడు నలుదెసలకు పరువిడి ప్రపంచ మంతయు చుట్టెను. చతుస్సముద్రములను పరునగా లంఘింపగల మహాబలశాలి యయ్యును వాలి యతనిని తరిమి పట్టుకొనలేకపోయెను. ఆ సందర్భమున రామ భూగోళమంతయు సవిస్తరముగ జూచితినని సుగ్రీవుడు పలికియుండెను. చాల కాలముగ వెలిగియుండియు మరచిన అంశమును హనుమంతు డాకస్మికముగ జ్ఞప్తికి దెచ్చుకొనెను. కిష్కింధకు సమీపమున నున్న ఋశ్యమూక పర్వతమును వాలిగాని అతని యనుచరులుగాని యెక్కినంతనే వారి తల వేయి వ్రక్కలగునని మతంగ మహర్షి శపించిన విషయ మతని జ్ఞప్తికి దెచ్చెను. దీని వరకు మొదట విస్మరించియుండెను. అదృష్టవశముగ హనుమంతున కది గోచరించి తప్పు గడించె నని సుగ్రీవుడు శ్రీరామునితో విన్నవించెను.

హనుమంతుడు విస్మృతి నొందిన సమయ మింకొకటి గలదు. మదమున లక్ష్మణుని కోపమును దర్శించినపుడు తార అతనితో "లక్ష్మణా! అంతగ కోపింప కుము. నా భర్త యోగ్యుడు మిత్రు డెడల విశ్వాసము గలవాడు. అతడు నన్నైన ను కిష్కింధనైన మరేదైనను పరిత్యజించునుగాని మీ చెలిమి నుపే క్షింపడు" అని పలికియుండెను. ఆ సందర్భమున జ్ఞప్తియందుంచుకొనుడు. ఆమె లక్ష్మణుని కోప ముపశమింపజేసి "నా భర్త తన కర్తవ్యమును మరచినవాడు గాడు. అతరింతకుపూర్వమే వానరులందరను సమావేశపరుప నాజ్ఞాపించియుండె" నని పలికెను. లక్ష్మణుడది వినిన పిదప తాను తొందరపడి మాటాడితినని యు తరువాత సుగ్రీవుని తీవ్రముగ మందలించినప్పుడును చాల తొందరపడితినని యు గ్రహించి చాలించెను. సుగ్రీవుడు తన అసంఖ్యాకమైన వానరసేన యంతయు నడుపవలసినవారు వచ్చితీరవలెనని ఆజ్ఞాపించినపుడు ఆ కార్యమంతయు చక్కగ నిర్వ హింపుమని హనుమంతుని హెచ్చరించెను. ఆ భారమంతయు నతనిపైనుంచి సుగ్రీవు డంతఃపురము జొచ్చెను. లక్ష్మణు డాగ్రహావేశముతో పురద్వారమును సమీపింపగ నందరును భీతిల్లిరి. హనుమంతుడు సుగ్రీవునితో "నీ కర్తవ్యమును నెరవేర్పవలసిన సమయ మాసన్నమైనది. నీవు అజాగ్రత్తగ నుంటివి. శ్రీరాముడు తీవ్రమైన సందేశమునే పంపియుండును. అందుకు పూర్తి బాధ్యత నీదే. కర్త

గిరిన గిరి దాటుకుందు కార్యమైలె వినమ్రతగ చేతులు జోడించి, నన్ను క్షమింపుమని శ్రీరాముని ప్రార్థింపుమ అని పలికెను సుగ్రీవుడు తన కర్తవ్యము నింతవరకే నిర్వహించియుండె నని హనుమంతుడు విస్మరించెను అదియునుంగాక ఆ విషయమున అపరాధియైనవాడు తానే యనియు మరచెను ఆ ప్రయత్నము ఆరంభింపక పోయి యుండినయెడల అదింత హనుమంతునిపైననే మోపబడియుండును విశ్వాసపాత్రుడైన సేవకుడేమి చేసియుండవలెను? అతడు లక్ష్మణునితో నీవు సుగ్రీవునిపై కోపింపకుము అపరాధిని నేనే నన్ను నిందింపుము అని చెప్పి యుండవలెను కాని అతడట్లు కావింపడాయెను మీదు మిక్కిలి అతడు తన యజమానునకు విరుద్ధముగ లక్ష్మణునే బలపరచెను దీనికి కారణమేమైయుండును? రామలక్ష్మణులయెడ తన ప్రేమ అపారమైనందున వారు కోపించినపుడు అతడు వారి పక్షము వహించి తన యజమానినే మందలించెననియు చెప్పవచ్చును లేక యజమానుడు కోపించినపుడు సేవకుడు అంతకన్న నెక్కువ తీవ్రముగ మాటాడుట స్వాభావికము హనుమంతుడా సహజ దౌర్బల్యమునకు లోనైనాడనియు చెప్పవచ్చును కాని ఈ రెండు సిద్ధాంతములును సరిగావు హనుమంతుని మతిమరపు మునుల శాపఫలితమని వాల్మీకి అభిప్రాయమై యుండునని నాకు తోచుచున్నది

హనుమంతుడు విస్మరించిన చాల ముఖ్యమైన సందర్భ మింకొకటి గలదు. వాలి సంహరింపబడెనని వినిన తార యుద్ధభూమికి పరుగెత్తి మిగుల శోకించెను విచ్చి చేసెను ఆ సమయమున వాలి నిజముగ మరణించలేదాయెను అతడు మరణించినట్లు స్పృహదప్పిపడియుండెను శౌర్య ధైర్య ధురంధరుడును వివేకనిధియు రాజనీతి విశారదుడును వాక్యవిశారదుడును నగు హనుమంతు డరుదెంచి తన యంకమున వాలి శిరమునుంచి దుఃఖించుచున్న తారను కనుగొని ఆమెతో తల్లినై మానినీ! ఏల దుఃఖించెదవు? వాలి వీరస్వర్గ మలంకరించెను అనంతర కర్తవ్యము నాలోచింపుము అంగదుని కిష్కింధకు రాజుగ నభిషేకింపవలసి యున్నది అతడు బాలుడు కావున నీవే సంరక్షకురాలవై రాజమాతవై యావం దింపగలవని హితము చెప్పెను

అదే సమయమున అతడు రామలక్ష్మణులతో సుగ్రీవుని రాజుగా నభిషేకింప యోచించుచుండెనని జ్ఞప్తియందుంచుకొనుడు అతనియందున్న ఉత్తమ అంతఃస్ఫురణవలన, అంగదుడు న్యాయమైన వారసుడని యతడు తలంచెను

శ్లో॥ సర్వేహి హరిశార్దూలాః పుత్రశ్చాస్యాంగద స్తథా
ఇదం హర్యృక్ష రాజ్యంచ త్వత్సనాథ మనిందితే ॥
తావిమౌ శోక సంతప్తౌ శనైః ప్రేరయ భామిని
త్వయా పరిగృహీతోయ మంగదః శాస్తు మేదినీమ్ ॥
సంస్కార్యో హరి రాజస్య అంగదశ్చాభిషిచ్యతామ్ ।
సింహాసన గతః పుత్రం పశ్యన్తీ శాంతి మేష్యసి ॥

కిష్కింధ 21 వ 8 9 11 శ్లో

చేసి। ఈ వనరులకు సముచితసుతుడైన పుత్రరూపమున్న అంగదుని అదుపులో నుంచుము వాలికి దహన సంస్కారము గావించి అంగదు నభిషిక్తునిగా అతడు సింహాసనాధిష్ఠుడై యుండుట గాంచి ముదమందిన వాలి మరణమును విస్మరింపగలవు సుగ్రీవుని ఆప్తమిత్రుడైనవాడు రామ తెలివిగలవాడైన మొదల నీ విప్పుడు గావలసినదేమందువా జ్ఞానశక్తి గింతగ తోచింది వదులకిది మరియొక దృష్టాంతము అటువంటి తారా శోకమును దురదృష్టురాలు గలది అమె రాజపీఠి కలిగియుండు హనుమంతుని మిండపడి అమె హనుమంతుతో నీ మాటకు కాని ఏలు నయవాదము నాకు అంగదునితో నిలేదు అతనిని సింహాసనాధిష్ఠునిగాజేయుట నాకు సంబంధించినదిగాదు అదియునుగాక వాలి స్వర్గస్థుడై పిదప సుగ్రీవుడు అధికారమునకు వచ్చెను నేను ఈ రాజ్యము అంగదుని కా కాగోరదయును పితృవ్యునిపై సుగ్రీవు దాధికత్యము వహించెను అని పలికి తన నాథ శోకమున దు ఃఖముగ్రత్వముచ్చెను హనుమంతుని లాటని తిక్షిత స్ఫూర్తి విఫలమైన సందర్భమున కిది యొక దృష్టాంతము. తార మరియు యిట్లు చెప్ప దొడంగెను ఈ మృత కళేబర స్పర్శమే నాకు సకమానందము అది అంగద శరమ కన్న మిన్న యిది ఈ రాజ్యమునకును అంగదునకును నేను యజమానురాలిని గాను పిదప నొక సర్గమంతయు సుగ్రీవుని విలాపముతో గూడియున్నది అది యంతయు విషాదమయమైనదే తన సోదరుడెంత గొప్పవాడైనదియు నెంత పరాక్రమశాలియైనదియు నెంత యోగ్యుడైనదియు తానతనియెడల నెంత విశ్వాస ఘాతుకముగ ప్రవర్తించినదియు తలచుకొని వంతబడి సుగ్రీవుడు యథార్థముగ పశ్చాత్తప్తుడాయెనని దాటుచున్నది అతడు తన్నే నగించుకొని నేను మహాపరాధ మును గావించితిని ఇక జీవింప నసమర్థుడను అగ్ని జొచ్చి ప్రాణములు విడిచెదను కాని నా వంటి పాపాత్మునికి నిదే మిగిలియున్నది. అంగదుడు దానిని గావింపగలడు

ప్రాణముల వీడ నాకు సెలవిమ్మని శ్రీరాముని ప్రార్థించెను. ఆ క్షణమున గలిగిన దుఃఖాతిశయముచే సుగ్రీవుడటు మాటాడెనని నమ్మవలెను. అది హృదయ పూర్వకమైనదే. శ్రీరాముడు తన కృత్యమును, తారా విలాపమును, సుగ్రీవుని మనస్కరమైన దుఃఖమును, వానరుల శోకభయ సంభ్రమములు ముప్పిరిగొన పరుగిడగ, విన్యాసన్యమైన యాదృశ్యమును గాంచి, దాన వ్యథచెందు యుద్ధమున సాహస కృత్యము సముచితమే యను నెపమున, తాను గావించిన అసాధారణమైన కార్య ప్రభావమతని పూర్తిగ నావరించెను. హనుమంతుడును పశ్చాత్తప్తుడై సింహాసనమును న్యాయమైన వారసున కర్పించుట సాన పరిహారమని తలచి యుండునని మన మెందుకు భావింపగూడదు? ఇట్టి భావనతోనే హనుమంతు డటుగావించి యుండనియెడల, అతని అసాధారణ చర్యను వీనినెట్లు వ్యాఖ్యానింపగలవు? అతని సహజమైన మనోభావమతని పైకొనెను. మొదటి నుండియు సుగ్రీవుని సచివుడై అతని వెంట ప్రవసించు నలుమూలలు తిరుగిడిన విశ్వాస పాత్రుని వలెగాక, ఆ క్షణమున అద్భుత నిష్పక్షపాతముగ విషయమును పరిశీలించిన వానివలె నతడు మాటాడెను. రామ సుగ్రీవులవలె అసాధారణ మార్గమున వాలి సంహరింపబడిన ఫలితముగ జనించిన పశ్చాత్తాపము, అతనిని సైతము ఆవరించెనని యూహించుట వలన నేమియును లేదు. ఈ విషయముపై రామాయణమునందు వేరొక వివరణమేదియు కనుపించదు. ఈ యుక్తివాదమును ఖండింపనవసరము లేదు. కావున ఈ సందర్భమున మనము ఈ విధముగ వ్యాఖ్యానింపవచ్చును. వాల్మీకి ఉద్దేశముగ నుండునని నే చెప్ప సాహసింతును. నేను వాల్మీకిని గాని, హనుమంతుని గాని అగౌరవ పరచువాడగాను. హనుమంతుని ఘనతకేమియు భంగములేదు. ఆ పశ్చాత్తాపము అంతరియందును స్పష్టముగ గానవచ్చినందున అందేదియో ప్రబల కారణముండునని మన మూహింపవచ్చును.

18 వ ఉపన్యాసము

సోదర సోదరీ మణులారా!

నేను గత పర్యాయము ఏతను గురించి చర్చించిన సందర్భములో హను మంతుడు విస్మరించిన విషయములను ప్రస్తావించినపుడు రామాయణ పఠితలు కొందరు నేను వాల్మీకి పలుకులను విగలాగి వ్యాఖ్యానించుచుంటినని తలచి యుండవచ్చును. ఆ సందేహ నివృత్తికై రామాయణము నుండి కొన్ని శ్లోకముల నుదాహరించెదను. నా వాదమేమన కిష్కింధా ద్వారము కొద్ద లక్ష్మణుడు గర్జించుటకు పూర్వమే సుగ్రీవుడు తన కర్తవ్యమును నెరవేర్చి యుండెను. అతడు గావించిన ఘోరమైన తప్పిదమేమన తనివితీర త్రాగి స్త్రీలోలుడై తన మిత్రుడైన శ్రీరామునకు చాల విసుగు జనించు విధముగ కామోపభోగముల ననుభవించు చుండెను. అతడు విషయలోలుడై యుండుటయేగాక చాల నవివేకముగను ప్రవర్తించెను. కాని తానాడిన కార్యము నెరవేర్చుట కతడు చాల జాగరూకత వహించి యుండెను. తార తన భర్తను సమర్థించుచు ఈ విషయమును స్పష్టము గావించి ఉద్రేకితుడైన లక్ష్మణుని సమాధానపరచెను. ఆ సందర్భమున ఏట్టి అంశముపైనను వాదించుట యందు ప్రావీణ్యము గలదనుటకు దృష్టాంతముగ ఆమె సుగ్రీవుని యపరాధమును అంగీకరించినట్లు ప్రారంభించి, పిదప నతడు నిర్దోషి యని నిరూపించెనని నేను తెలిపియుంటిని. ఆ విషయమై గోవిందరాజ వ్యాఖ్యాన మీ విధముగ నున్నది

శ్లో॥ అపరాధ మంగీకృత్య సాంత్వ యిత్వా ఇదానీం విచార్య
మాతే అపరాధ ఏవ నాస్తీత్యాహ   కిష్కింధ 35 వ 10 11 శ్లో

తరువాత లక్ష్మణుని సమక్షమున సుగ్రీవుడు హనుమంతునకు రెండవ పర్యాయము ఉత్తరువు లిచ్చెను

శ్లో॥ ప్రేషితాః ప్రథమం యేత మయాజ్ఞాతా మహాజవాః।
త్వరణార్థంతు భూయస్త్వం హరీన్ సంప్రేషయాపరాన్॥
యే ప్రసక్తాశ్చ కాలేషు దీర్ఘ సూత్రాశ్చ వానరా॥
ఇహానయస్వతాన్ సర్వాన్ శీఘ్రంతు మమ శాసనాత్
అహోభిర్దశభిర్యేహి నాగచ్ఛంతి మమాజ్ఞయా
హంతవ్యాస్తే దురాత్మానో రాజశాసన దూషకాః॥

కిష్కింధ 37 వ 10 12 శ్లో

ఈపర్యాయము వానరు లేతెంచుటకు గడువు పదునైదుదినములకు మారుగ పదిరోజులే నిర్ణయించి ప్రతివారును నిర్ణీతకాలములో వచ్చునట్లు రావింపుమని హను మంతు నాజ్ఞాపించెను. సుగ్రీవుడు నే నింతకుపూర్వ మంపిన వార్తాహరులు త్వర పడునట్లు హెచ్చరింపుము. ఇంకను వివరింపవలసిన మరియొక ఉత్తరు వంపుము అని పలికెను

ప్రేషిత తద్గత త్వరణార్థో క్తిః వ్యవస్య ప్రకృతకార్యే
పూర్వమేవ సావధానతాం లక్ష్మణాయ ద్యోతయితుమ్

రెండవ యుత్తరవిధి

గడువుదోషాదు తగ్గించుచు విధ్యున ఈ రెండవయుత్తరువు ఇట దదివరకే అవిషయమై తగువర్య తీసికొనియుండెననియు హనుమంతు డది జరపెననియు లక్ష్మణునకు విస్పష్టముగ తెలుపుటకే ఉద్దేశింపబడినది. ఈసందర్భముగా రెండు ఉత్తరువు లం కాని పూర్తికార్యక్రమ నహింపవలసిన హనుమంతుడు లక్ష్మణునకును నహించి సుగ్రీవుడు యుక్తముగ నవధానియైనట్లు మాటాడుటను మతిపోయినప్పటి లతని నాటకమున సోకినది యూహించినేగాని నమ్మను నమర్థింపజాలము

అతడు విస్మృతినొందిన రెండొక సందర్భమును నీ కొంచము ఇది యంత హానికరమైనది గాదు. అది పూర్తిగ మతిపోవుటయే. వాల్మీకియు చెప్పెను. ఆ యంశమును స్థిరపరచుటకు అధికముగ శ్రమింపబని లేదు. అది యుద్ధకాండమున 101 వ సర్గలో నున్నది. రావణుడు తనకు నమోఘ శక్తిని లక్ష్మణుపై ప్రయో గింపగ నది యతనిరొమ్మున నాటి యత డెట్లు మూర్ఛిల్లినదియు విందుచుండిన వానరసేనకును ముఖ్యముగ శ్రీరామునకును తీవ్రమైనశోకము పుట్టెగ. శ్రీరాము డెట్లు తన ప్రాణములను వదలి సోదరించినదియు మీకు జ్ఞప్తియందుండును. అంత రెండవ లంకాపంతుడనదగిన తడు వృద్ధుడైన సుషేణుడు సంజీవనీమహౌషధముపై నున్న యౌషధులను మరల దెమ్మని హనుమంతు నాజ్ఞాపించెను. నేను దాని పూర్తి వివరములను వేరొకసందర్భమున తెలిపెదను. సుషేణుడు నిర్దేశించి వర్ణించిన ఆ యౌషధుల నొకపర్యాయము హనుమంతుడు మాచియుండెను. కావున వానిని సులభ ముగ గుర్తించి తేగలడని విశ్వసింపబడెను. హనుమంతుడు గగనమార్గమున నెగసి సులభముగ నా పర్వతమున వ్రాలెను. కాని వాని లక్షణములను మరచి అతడా పర్వత శిఖరమునంతయు వెదకియు నా యౌషధులను గుర్తింపజాలక మరల వానిని జ్ఞప్తికి

దెచ్చుకొనఁ బ్రయత్నించెను వాల్మీకి ఆశ్చర్యము పైదారు శ్లోకములలో వర్ణించెను హనుమంతుడు తనతో నేనిప్పు డేమి చేయుదును? నేను వేటికొరకై యేతెంచితినో వాని వివరములే మరచితిని నేను మరల సుషేణుని గలసికొని వాని వివరములడిగి, మరలివత్తునా? అని యాలోచించెను అంత వాడా పర్వతమును పూర్వము పెల్లగించి తీసికొనిపోయి యుండెనను విషయము జ్ఞప్తికి దెచ్చుకొని సుషేణు డాయోషధిని గుర్తింపగలడనియెంచి దాని శిఖరమునూడ పెకలించి మోసితెచ్చి వానరసేనా మధ్యమున నిలిపెను అంత సుషేణు డా యోషధినిదీసి వానిని జాంబవంతునే లక్ష్మణుడు పునర్జీవితు డాయెను విచిత్రమేమన హనుమంతు డా పర్వతశిఖరమును యథాస్థానమున జేర్చెనని కవి యెచ్చటను సూచింపలేదు స్పష్టముగ దాని గతినే విస్మరించియుండును

కథలో అంత ముఖ్యముకాని రెండు ఇతరసందర్భము లున్నవి కాని కవి వానిని హనుమంతుని మతిమరపునకు వేరొకరకమైన మచ్చుతునకలుగ భావించి యుండలేదు కావున వానిని లేశమాత్రము ప్రస్తావించెదను భరతుని పాత్రను గూర్చి చర్చించినపుడు శ్రీరాముడు సాకారంబుమాని పునరాగతి తన సోదరుడు రాజ్యము వంచుచు రాజ్యభోగములందును ధిక్ప్రేమ గలిగియుండునని అనుమానించి ఆవిషయమంతయు తక్కుగ గ్రహించి క్రమ్మరమ్మని హనుమంతుని ముందుగ బంపెనని చెప్పియుంటిని కాని యథార్థమేమన హనుమంతుడు తిరిగి రాలేదు అతడు భరతునొద్దనే నిలచి శ్రీరాము డతనితో రహస్యముగ మాటాడుట తనకొకమీదుక భరతునివెంట వచ్చెను అతడు భరతునకు వృత్తాంతమంతయు జెప్పునపుడే అతని ముఖమును జూచి మార్పు తెలుసునా? సహనము కోలుపోయినచిహ్నము లున్నవా? శ్రీరామునియెడ వలదిభావ మెట్లుండును? ... సంగతులు గ్రహించి వచ్చియుండవలసినవాడు కాని అతడేం రాడు? రామాయణము నింతకుపూర్వము పరిశీలించిన వారి కీప్రశ్న స్ఫురించును శ్రీరాము డెప్పుడు ముందు రాకముందే అతడు అరిగి రావలెనని స్పష్టముగ జెప్పియుండియు వెంటనే రావలెను కాని యతడు యజమానుని యాజ్ఞను తిరస్కరించు సేవకుడుగాడు వాస్తవమేమన అతడు భరతుని గూర్చి విషయమంతయు మాటాడుటయే మరచి ఇతరాలోచనలతో నిండియుండుట భరతుని అద్భుతచర్యచే అతని నాకర్షించియుండుటను అందువలన నతడు తన కర్తవ్యమును విస్మరించియుండవచ్చును ఇది హనుమంతుని మతిమరపునకు అనుగుణముగనే యున్నది ప్రఖ్యాత వాఙ్మయకర్తయగు గోవిందరాజు

ప్రత్యేకమార్గము ననుసరించి దాని కొక విపరీతార్థమును కల్పించెను. నేను దాని నామోపంపదారాను హనుమంతునకు తిరిగివచ్చి వృత్తాంతమంతయు నివేదింపవలెనని శ్రీరాముడు కల్పించినట్టి ఆజ్ఞ నీయలేదనియు అతడు భరతుని ఇంగితమును వర వని పరీక్షించి అది ప్రతికూలముగ నున్నయెడల నే తిరిగివచ్చి విషయము తెలుప వలెనని యుండెననియు వ్యాఖ్యాతల అభిప్రాయము. ఇది హనుమంతునియందే లోపము లేదని నిరూపించుటయందు అతనికిగల ఉత్సుకతనే చాటుచున్నది. అతడు శ్రీరాముని మాటలకు విపరీతార్థము కల్పించెను. హనుమంతుడు భరతునందు రాజ్య కాంక్ష యున్నదేమో పరిశీలింపవలెనని శ్రీరాముని భావమైయుండగ నేను భరతుని కలిసికొనువప్పుడు రాజ్యము నతనికి సమర్పించి అతనిని రాజుగ చేయునె చితిని నాయంతట నేనే దాని నతని కొసగినప్పుడు అతడు దానిని సంతోషపూర్వకముగ స్వీకరించునో నిరాకరించునో నే తెల్పగలను. అతడు నిరాకరించినయెడల పీడ దానము. అతడు దానిని స్వీకరింప నెంచినయెడల తిరిగివచ్చి ఆవృత్తాంతము నా కెరింగింపుమని శ్రీరాముని అభిప్రాయమని గోవిందరాజు వ్యాఖ్యానించెను. కాని, అది ఉపహాసముగ నున్నది. మనము దానిని త్రోసిపుచ్చుటకప్పు గత్యంతరము లేదు. హనుమంతుడు భరతునిగూర్చి చాల అతిశయముగ వినియుండినందున అతనిని కలిసికొనిన సందర్భమునందు కలిగిన ఉద్వేగమువలన తాను శ్రీరాముని హెచ్చరికను విస్మరించితినని హనుమంతు డనిన సమాధానము స్పష్టముగ నున్నది.

మరొక ముఖ్యముగ పరిశీలింపదగిన సందర్భ మింకొకటున్నది. నేను రామాయణమును అంతటను పరిశీలించినను దానిని గమనించితిని. హనుమంతుడు భరతుని కలిసికొని శ్రీరాముడు సీతా లక్ష్మణులతో చిత్రకూటమును విడచినపిదప జరిగిన విషయమంతయు చెప్పెను. భరతుడు ప్రతియంశమును సవిస్తరముగ తెలియ గోరెను. హనుమంతుని కథనమునందొక ముఖ్యమైన అంశము లోపించెను. అది సీతాగ్ని ప్రవేశమే! అట్టి ముఖ్యాంశము లోపించుట విచిత్రమే! హనుమంతుడా సందర్భమేల చెప్పమరచెను? అది కేవలము మతి మరపా? లేక భరతుని మనస్సున అతని అగ్రజునిగూర్చి ప్రతికూలభావ మేర్పడునని అతడు భరతునకా విషయము చెప్పకుండెను. ఆ ఘోరమైన విషయ మాతని చెవిసోకిన [illegible] అతడెంతో దుఃఖించియుండవచ్చును. సాధారణముగ మన మాటప్పుడు [illegible] ఒక విషయమును పూర్తిగ తెలుసుకొనునపుడు అది బయటపడక నేమియు జరుగనట్లు మెలగుదుము

మనము అప్రియమైనవిషయముండు అవి చాల ఘోరముగ పరిణమించి తామై బయటపడువరకు ఇతరులతో చెప్పకుందుము కావున ప్రజలు ఒకవిషయమునందు వృత్తాంతమంతయు చెప్పకుండుట సాధారణమైన లోపముగనే పరిగణింపవచ్చును

నే నింతవరకు హనుమంతుని మతిమత్వరో తీవ్రమైనవానినిగూర్చియే చర్చించియుంటిని నేను చెప్పవలసిన ఇతరవిషయములు కొన్నియున్నవి వానిలో స్పష్టముగ గోచరించిన రెంటిని యిదివరకే ప్రస్తావించితిని హనుమంతుని సామర్థ్యము రాజ్యతంత్రజ్ఞత ఇతరులకొక సందర్భమునను తెలియజెప్పుటయందు కౌశలము అందరెరింగినవే అట్లయ్యును రెండు ముఖ్యమైన విషయములలో నతడు కృతకృత్యుడు గాలేకపోయెను అందులో నొకటి అంగదు నభిషేకమునకు తార నంగీకరింపజేయుటకు అతడు కావించిన ప్రయత్నము. అతడామెను స్థిమితముగ గూర్చుండి తన్ను నాశ్వాసించుకొని అంగదునివిషయమై జాగ్రత్తవహించి అతనిని యువరాజుగ చేయుమని కోరెను ఇతర సర్గలను పరిశీలించినమీదట ఆసందర్భము నందు నేరమనదగిన పొరపాటు జరిగెనని యెంచి సుగ్రీవుడును వాలియాప్తులును దాని దుష్ఫలితమును నివారించుట కేమైన నుపాయ మాలోచింపవలెననియు తలంచినట్లు అగపడుచున్నది కోపతుని యనంతరము తాను రాజు కాగూడదని సుగ్రీవుడెంచుట న్యాయమని హనుమంతునకు తోచెను అందున్నవారందరు దుఃఖసముద్రమున మునుగుట ప్రత్యక్షముగ జూచినంతట పొరపాటు జరిగెనని శ్రీరాముడును భావించి వాలివలె తానును తప్పుదిద్దుకొనమనై కొంతతడవు మాటాడకపోయెను ఆట్టి సందర్భమునవే వాలియనంతరము సుగ్రీవుడు గాక అంగదుడే రాజు గావలెనని యెంచి హనుమంతుడు తారతో నావిషయము ప్రస్తావించెనని నా వాదన తన్ను శోకము క్రుంగదీయుచున్నను తార వివేకముతో అది సరిగాదు వాలియనంతరము సుగ్రీవుడే అన్నిటిపై ఆధిపత్యము వహించెను (రాజ్యముపైనను తనపైనను నని యామె యభిప్రాయమై యుండును) అతడే రాజ్యమునకు ప్రభువు కావున అతడే యంగదునివిషయము పరిష్కరింపగలడని అంతటితో పలికెను ఆమె యెంతటి అనన్యసామాన్యమైన సామర్థ్యము గలదో గమనింపుడు ఒకప్పుడు నేనామెను ప్రాచీనపు కోర్నియా యని పేరిడితిని

హనుమంతుడు కృతకృత్యుడుగాక పోయెనని స్పష్టముగ గోచరించిన మరియొక సందర్భమున్నది వింధ్యపర్వత ప్రాంతమంతయు వెదకియు స్వయంప్రభాబిలమునందు ఫలమూలముల నారగించి యచ్చటి వినోదములగాంచి యానందిం

డుదు కొంతకాలము గడిపియు తమకు విధించిన వెలగడువు దాటినందున అంగ దుడు వానరులను కిష్కింధకు తిరిగిపోవ వలెనావంగి తా వచ్చుటనే కాలము గడుప దలంచెను అతనిని తన మహావిశ్వాసమునుండి మరలింప హనుమంతుడు ప్రయ త్నించెను కాల మతిక్రమించినందున సుగ్రీవుడు విధించిన మరణశిక్షకు వారందరు పాత్రులైరి అంగదుని మేనమామయగు తారుడు తాము మరల స్వయంప్రభా బిల మును ప్రవేశించి పోయిన కాలము గడపుటయే శ్రేయస్కరమని సూచించెను అందు చాల ప్రమాదమున్నదని హనుమంతుడు గమనించి తనలో నిట్లాలోచించెను అంగదుడును వానరులలో చాలమందియు నిచటనే నిలచినయెడల నతడి ప్రదేశ మునకు రాజు కాగలడు సుగ్రీవుని రాజ్యము విభజింపబడును సుగ్రీవున కీనద వంతవించుటకు అంగదుడు మూలమగును కావున అతడు తన రాజనీతికౌశలమును జూపి అంగదునితో నీవు మావెంట కిష్కింధకు వచ్చుటే శ్రేయస్కరము నేను సుగ్రీవునివిశ్వాసము బాగుగ నెరుగుదును అతడు నీకెన్నడును హాని గావింప దలచడు. ఈ వానరులను విశ్వసింపకుము వారు నీయందు విశ్వాసముగలిగి యిచ్చట నిలచియుండరు వారి భార్యాపుత్రులు కిష్కింధయందుండుట మరువకు మని హెచ్చ రించెను అంగదుని తనమాటల వేమాత్రమును నాలకింపకాయెను అతడు హనుమం తునితో నా పినతండ్రి నాయందు దెబ్బతావముతో నుండునదియు నే నెఱుంగుదు నేను వాలి కుమారుడననుట అతనికి జ్ఞప్తియే నన్ను యువరాజు గావించినవాడు అతడు గాడు ఆతని కాయభిప్రాయము లేదు అని పలికెను హనుమంతుడు రాజనీతి విశారదుడయ్యును ఈ సందర్భమున బాలుడైన యంగదుని లోగొనజాలక వాదమున నోడిపోయెను ఇదియంతయు కిష్కింధాకాండములో నున్నది

మన మిక సుందరకాండమును పరిశీలింతము. నేను హనుమంతుని కౌశలము తంగవదినదృష్టాంతమునుమాత్రమే పేర్కొనుచున్నాను అతడు సీతాదేవితో మాట్లా డుచున్న సమయమున ఆమె దైన్యముతో తా ననుభవించుచున్న బాధల నెరింగించి, తాను జీవించి రామలక్ష్మణులకు వ్యాకులము కలిగించుటకన్న తన ప్రాణములు వదలి వారందరకును అనవసరముగ శ్రమలేకుండజేయుట ఉచితమేమోయని యతనితో పలికెను ఆమె యింకను నిట్లు పలికెను వారిద్దరును మరవియు నీ సాగర మెట్లు తరింపగలరు। వారు సాయము గావించుటకు వానరసేన దీనినెట్లు దాటగలదు? అని తన సంశయమును వెలిబుచ్చెను అంత హనుమంతు డామెతో చెప్పి; నీవెందుకటుల బాధ చెందవు? నేను చాలబలపరాక్రమములు గలవాడను నేనీసాగరము

వెళ్లి తరించివచ్చితినో అటులే తిరిగి పోగలను నీవు రామునిపైన గూర్చుండిన యెడల మరుక్షణమున నీపతియెదుట నుండగలవు శీఘ్రముగ వ్యాకులమును శోకమును వీడుము వాకిపని రాలమునకరము" అని చెప్పసాహసించెను ఆతరుణమున నతడు పల్లియంతరూపు దాల్చియుండెను ఇతరులకంటబడకుండ ఆమెకొరకు లంక యంతయు గాలించుటకై అతిడా చిన్నిరూపమును దాల్చవలసెను అతడా రూపముతో నామెను తనమూపున మోసికొనిపోయెదననగ అమె కది హాస్యాస్పదముగ నగ పడెను ఆమె యతనివిట్లాడి నవ్వె

శ్లో॥ హనుమన్ దూర మధ్వానం కథం మాంవోఢు మిచ్ఛసి
తదేవ ఖలు తేమన్యే కపిత్వం హరి యూథప॥

సుందర 37 వ 31 32 శ్లో

హనుమా। ఇంతదూరము నన్నెట్లు మోసికొనిపోగలవు? నీపలుకులు వింతగ నున్నవి అది నీ కోతిబుద్ధిని చాటుచున్నది

శ్లో॥ కథం చాల్పశరీర స్త్వం మామితో నేతుమిచ్ఛసి।

సుందర 37 వ 31 శ్లో

ఇంత చిన్నవాడవు నన్నెట్లు మోయగలవు

ఆమాటలకు హనుమంతున కింతక కోపము వచ్చెను అతడు తొలిసారిగ వెక్కిరింపగ అవమానింపబడినట్లు భావించి తానీ పల్లియంతరూపము గలవాడు కాడనియు తనకు యథార్థముగ నపరాక్రమము లున్నవనియు కేవలము ప్రకటించుట కొరకటమే కాకనిశ్చయించుటకు నిజరూపమును జూపెను నీవు నన్నెంత వానిగ నెంచితివి? నిన్ను మోసికొనిపోజాలననుకొంటివా? పర్వత కాననసహితముగ లంకను పెకలించి రావణునితోడ సాగరమును తరింపగల నని దలంచెను అది యెంతటి అతిశయోక్తియే యాయూపుదికదినములం దె దైవమ యోధుడై యుద్ధ భూమియందు కాలూనినంతనే ఆ వెంతవరకు సత్యమైనదో ఎటువగలడో వానికే తెలియును అతడు సత్యము పలుకడని దానివలను గాదు ఎదుటి పక్షమువారు వాని మాటలకు అర్థమున్నదని భావింతురని కాదు యుద్ధమునందు నత్యాగాయముతో పోరు టకు వారు కొన్ని అసంబద్ధములైన విషయములను చెప్పవలయునది ఇవన్ని బాలవిధములైన విషయములన్నవనియు బలియమైన మారణయంత్రము లున్నవియు శత్రువుల వేలగూల్పగలవనియు ప్రగల్భములు పలుకుదురు ఎన్ని అంతటి

[illegible]

నదియు మహాకీర్తిశాలినియైన యామెను రక్షించితివను గౌరవమును బొందవలె నదియు నాకు కోరికయే శ్రీరామునియెడగల నీ హనుమంత హృదయము మాత్రమైనం దున అతనిని న రీతి కవచకార్యమును చేయనందితిని ఈ లంకాద్వీపము మన దేశమునుండి విశాలమైన సాగరముచే విడబడి బలియమైన సేనచే రక్షింప బడిన అభేద్యమైన దుర్గము దీనిని ముట్టడించుట చాల కష్టము నేను వారిని మెరుంగు దును కావున నీ కార్యార్థము నది చేసితి నాకు వేరొక ఉద్దేశముండెనని తలంప కుము నీవు నావెంట వచ్చుటకు సమ్మతించనియెడల నేను నిన్ను బలిమి మాటాడితి నని నీవు తప్ప విశ్వసించుట కాక అనవలయును అని ప్రార్థించెను హనుమంతుడు కృతకృత్యుడు గాకపోయిన మరియొక విషయమిది కాని సీత తాను సూచించిన మార్గము సరియైనదని నదే తెల్పినందున, అతడు తాను తగ్గకపోయినను తుదకు న కరించెను

మన మిక కథాంతమునకు వచ్చితిమి రావణుడు సంహరింపబడి విభీషణుడు రాజ్యాభిషేకము నొందినపిదప విజయోత్సాహమున శ్రీరాముడు సీతకు ఆమె యొక్క చెంతకు సందేశము బంపి కాంతయు ఇప్పుడు లంకాధిపతి విభీషణుడును కావున నామె స్వేచ్ఛ నొందినదనియు దెలుప హనుమంతుని బంపెను హనుమంతుడీవార్త నామెకు వినిపించిన విజయోత్సాహమున దెలుపగ నత మాటలు తలవాటుపడిన సీతయు నాశ్చర్యచకితయాయెను ఆమె తనలో ఈ హనుమంతుడు అద్భుత ముగ మాటాడగల డని మెచ్చుకొనెను ఇటి శుభవార్త వినుటకే ప్రాణములు నిగ బట్టియున్న సీత చాల సంతోషమున హనుమా! నేనెరిగినవారిలో నీ వొకడవే యిత విపులముగ భాషింపగలవు ఇది నీకెంతయు తగియున్న దనెను అది చాల మనోహరమైన అభినందన ఎవ మాటవినియెదరు తర్కవిహాంపకుండియు గాక చేసిన మహాకార్యము చెప్పినట్లుగ ఊర్ధ్వమునుపరి ఎవరో సమానులైన వారి యెడ మ ము సమాంప ఒరానౌ సనోభావము సామాన్యదె దైవను ఇంగ్లాండు దేశపు చక్రవర్తియొకలను అమెరికాధ్యక్షులగు యస్ పెద్ద నెడలను, ఊర్ధ్వ హిం దునా! ఎరెవ్వకిని నం పొత్తుంపది యుక్తి ఉత్తమాభినందనను స్వీకరించి హనుమం తుని హృదయము సంతోషాతిశయమున పొంగ అతడామెకు నమస్కరించి, తల్లీ! నీవు నన్ను పొగడుచుందుదు మాదుగ ఇ తకాలములుగ నిన్ను భయపెట్టుచు, దూషించుచు బెదరించుచు నుండిన ఈ రా పత్నిపై నంగ దీర్చుకొనుటకై వారిని హింసించి, మోఱ కొలం కష్టఘాతముల నొందయు కొరల కొరికియు గోళ్ల చె

తియు వీరిపైన జాలి వహింపుము" అని ప్రార్థించెను. అట్టివర మడుగుటవలన హనుమంతుడు తన అంతఃకరణమునుండి బాల దిగజారి కౌటిల్యభంగముగ ప్రవర్తించెనని తలంచెదను. కాని తన ఆరాధ్యదేవతను క్రూరముగ బాధించినవారిని గాంచినంతనే, యతడు క్రోధోద్రిక్తుడాయెను. ఆమె అతనిమాట లాలకింపక "హనుమా! పాపము వారేమి చేయగలరు! వారు తమ యజమానుని యాజ్ఞను పాలింపవలసినవారై రి" అని పలికెను. ఆ పలుకులందు ఆమె జూపిన తమ సహనము ఔదార్యము వేరెవరి యందును గనజాలము. హనుమంతుడది వినినంతనే దాని యౌచిత్యమునరసి తన తపిత్వమును వదలివేసెను. అతడా పర్వతమునుండి వెడలిపోవుటకు శ్రేష్ఠమని తలంచెను.

ఇక ఈ దృశ్యమును ఈ యంశమును వదలివేసెదను. దీనిని బోలిన ఇతర దృశ్యములు రెంటిని ఎవరించెదను. అవి కథలో జరిగిపోయిన భాగములోనివి. సీత తన దుర్గతికి శోకించుచు దానినుండి తప్పించుకొనుటకు మార్గము లేదేమోయని భావించుచుండగ త్రిజట తన మనోహరమగు స్వప్నమును రాక్షసస్త్రీలకు వినిపించెను. అందామె రావణ కుంభకర్ణులను ఇతర రాక్షసయోధులను చాల అవమానకరమైన అపాయకరమైన పరిస్థితులలో నుండినట్లును సీతారాములిద్దరును చతుర్దంత మదగజము నారోహించినట్లును సీత సర్వాలంకారభూషితయై తన భర్తయంకమున ఆసీనయై యున్నట్లును కల గాంచెను. ఆమె రాక్షసస్త్రీలతో "నా స్వప్నము సఫలమగును. మీరామెను బాధించుట శ్రీరాముని దాని తెలిసినచో అతడు మీపై పగ దీర్చుకొనగలడు. కావున సీతాదేవి పాదములపైబడి క్షమింప వేడుకొనుడని హెచ్చరించెను. సీత యీ వృత్తాంతమును వినెను. హనుమంతుడు దాని నాలకించెను. కొంతసేపటికి హనుమంతుడు రాక్షసస్త్రీలను శిక్షించెదనని పలుకుటయు సీత యతని నివారించుటయు సంభవించినది. ఈ త్రిజటాస్వప్న వృత్తాంతమును ఎవరును జ్ఞప్తికి దెచ్చుకొనవలెను. ఈ రెండు సందర్భములను మనము శోధించుకొనవలెనని నా కోరిక యభిప్రాయమై యుండెను. సత్పురుషుల స్వప్నములు ప్రతి అంశమునందు గాకపోయినను చాల యథార్థముగ జరుగును. అవి జరుగబోవు సంఘటనలను సూచించు. తన దివ్యమగు ఈ రెండు దృశ్యములను మనము మనస్సులందు భావింపుటకై ఓటమి హనుమంతుని తనకు తెలియకయే బాహ్య వ్యాపారము త్రిజట వలన ఎరిగెను. ఏది యేమైన స్వభావమును విషయములను విడిచి సురల

తెన్పుచుండిరని, (మనము) భావింతుముగాక యని, వాల్మీకి ఆశయమై యుండునని నిస్సంశయము

ఈసందర్భమున నొకటి రెండు విషయములు చెప్పదలచుకొంటిని. అవి హను మంతుని మహతకు భంగము గలిగించునవి కావు. అత డెంత గొప్పవాడైనవియు, అతడు నిర్వహించినకార్యము లెంత ఘనమైనవియు మన మూహింపగలము. అసా ధారణమైన పరాక్రమములుగల యొకకార్యమును విధి నవలనియున్నయెడల అవి యితరులకు అసాధ్యమైనను (వాని) హనుమంతుడే సాధింపగలిగెను. నేవింతయు సౌశీల్యము, అతడు స్మరించిన విషయములను, కృతకృత్యుడు గాకపోయినసందర్భ ములలోను, అతని దౌర్బల్యమును, సాహసకృత్యములను, ఎత్తిచూపెట్టియుంటిని కాని అతనికి తమున అత్యంతాసక్తమగు కార్యములలో నొకటని ప్రస్తాపించక విడిచితిని. ఈ పుస్తక సుందరకాండమునుండి యుద్ధృతములైన కొన్నిభాగములను చదివి వినిపించి హనుమంతుని వృత్తాంతమును సమాప్తి గావించెదను. వాల్మీకి హనుమం తుని పాత్రను చాల ఉత్కృష్టముగ సృష్టించి, శోభాయమానముగ నిర్వహించెను. అతడు హనుమంతుని పాత్రను అతిశయోక్తిగ వర్ణించెనని కొందరను చున్నారు. దాని అతిశయ విషయములలో మనకు సంబంధము లేదు. ఆతనికార్యములు నేయుద్దేశము తోడను నెంత యుత్సాహముతోడను గావించెనన్నదియే మన లక్ష్యము

19 వ ఉపన్యాసము

సోదర సోదరీమణులారా!

ఈనాడు మనము వర్ణింపవలసిన విషయము, హనుమంతుడు గావించిన సాహసకృత్యములు. అవి యన్ని శ్లాఘ్యములేగాక దాంభమైన గానున్నవి ఆశ్చర్యమేయగు అవి యతని జన్మతోనే యారంభమైనవి. అతడు వాయుదేవుని కుమారుడని వచింతురు. వాయుపుత్రుడై యుండుటచే తన చిన్నాయనిని పీడకు దూరిగ దెంపుటకు తన జనక్రమము నాపె కెగిరించెను. అతని జననము కొంత విచిత్రమైనది. అతని తండ్రి కేసరియను వానరుడు. అతడు సుమేరుపర్వతముపై నుండు నొక చిన్నరాష్ట్రమునకు రాజు. అచ్చట పుణ్యనదీ స్నానఘట్టమున కందరా మునులను అసురులు రాక్షసులు పీడించుచుండెను. వారలను సంహరింపుమని కేసరిని వియోగించిరి. అతడా కారణమున కొంతకాలము ఇంట లేకుండెను. ఆకాలమున అతనిభార్య గర్భవతియై హనుమంతుని ప్రసవించెను. ఆమె శాపకారణమున కోతి కాంతయై జన్మించెను. కాని యంతకుపూర్వ మామె రూపవతియైన మానవ యువతి. ఆమె తన పూర్వరూపము ధరించి వనవిహారము సలుపుచుండెను. వాయువేగమున నామె వివస్త్రయగుట, వాయుదేవు డామె మనోహర రూపముగాంచి ముగ్ధుడై యాలింగనము గావించుకొనెను. ఆమె యాగ్రహముతో పలు దెసలు వరించెను. వాయుదేవు డామెతో "మానినీ! విచారపడకుము. నేను నీకేమియు హాని గావింపను. నీ భర్తయగు కేసరి దేవతలకు సాంప్రాయము గావించియుండెను. దానికై యతనికి బహూకరింపనెంచి త్రిలోకములందును ప్రఖ్యాతి వహించి అద్భుతమైన కార్యముల ఘటింపగల కుమారుని నీకు ప్రసాదించెద" నని పలికెను. అంత నామె ఆ పవనగుహయందు మహామహిమాన్వితుడైన బాలుని గనెను. ఆ బాలునకు పుట్టిన తోడనే విపరీతమైన యాకలి కలిగెను. చేరువ ఫలము లెవ్వియు గానక అతడు ఉదయించుచున్న సూర్యునిగాంచి ఫలమని యెంచెను. అవలికథ రామాయణమునందే రెండు చిన్నమార్గముల వర్ణింపబడియున్నది. కిష్కింధాకాండమున జాంబవంతుడు హనుమంతుని సాగరమును లంఘింప ప్రోత్సహించువాడై అతని వారిని తెలిపించెను. అతడు శైశవమున గావించిన కార్యము స్మరింపజేయుట హనుమంతున కాహ్లాదకరముగ నుండియుండును. అతనిసాయ మవసరమైనసమయమున అతడు నిరుత్సాహముతో నొంటరిగ గూర్చుండియుండినందున అతని కావిషయము జ్ఞప్తి

చేయవలసివచ్చెను. అంగదు డతని హితబోధను తిరస్కరించుటయేగాక తీవ్రముగ ఖండించెను గావున హనుమంతుడు బహుశః తన తొంగిపాటునుగూర్చి పర్యాలోచించుకొనుచుండెను కావున తను తక్కిన వానరులను వీడి తొలగి దూరముగ కూర్చుండియుండెను. సాగరమును లంఘించి లంకకేగుటకు గల బలపరాక్రమములున్నవారెవరైన గలరేమో యనుకొనుటకు అంగదు డొక మంత్రాంగసభను సమావేశపరచెను. ఆ సమావేశమునకు ఒక సర్గయంతయు వినియోగింపబడెను. అంతకు పూర్వము తమ బల పరాక్రమములగూర్చి సగర్వముగ మాటాడుచుండిన వానరులు మహోదధిని గాంచగనే మిగుల భీతిజెందిరి. వారిలో నొకడు పదియోజనములు లంఘింపగలననెను. వేరొక డిరువదియోజనములు దాటగలననెను. ఇంకొకడు ముప్పది యనెను. తనకు జాంబవంతుడు తానెంత లంఘింపగలడో సూచించుటకు మారుగ పూర్వము తాను చాల బలపరాక్రమములుండి ఇరువదియొక్కమారు భూప్రదక్షిణము గావించినవాడనని ప్రస్తుతము తొంబదియోజనములుమాత్రమే లంఘింపగలనని చెప్పెను. శతయోజనములు లంఘింపగలను గాని తిరిగి రాలేనని అంగదుడు పలికెను. జాంబవంతునకు పూర్వముండిన దేహబలము నశించినను సంభాషించుటయందును రాజ్యతంత్రజ్ఞతయందును నైపుణ్యము నశించినదిగాదు. గాన అంగదునితో, నీవు తిరిగి రాగలిగినను నిన్ను పంపజాలము. నీవు కళత్రమువలె రక్షింపదగినవాడవు. నీవు మాకు రక్షకుడవని తలంచితిని. యథార్థమే! కాని రక్షకుడవైన నిన్ను రక్షించుకొనుట మాకర్తవ్యము. కావున నిన్ను సాహసమున కొడిగట్టనీయము అని పలికెను. అంత వరకు హనుమంతు నొద్దకేగి యతనితో హనుమా! నీ బలము నీ వెరుంగవు. ఇపుడు నీసాయము అత్యంత మవసరమైనది అని యతనిని ప్రోత్సహించెను. సుందరకాండములో ప్రథమసర్గయంతయు హనుమంతుని సముద్రోల్లంఘనము సంపూర్ణముగ వర్ణింపబడెను. దానిని లంఘన మున గూడను గగనమార్గమున నెగసిపోవుట యనవలెను. ఏలన అతడు మార్గమధ్యమున చాల సాహసకార్యములు గావించియుండెను. వానిలో రంటియందు అత డాటంకపరుపబడి ఇంచుక పోరాటముగూడ సలిపియుండెను. అవి మీకందరకును తెలిసియున్నందున మరల తెలుపనవసరముండదు. ఈ సాహసకార్యములందు సాగరలంఘనమేగాక లంకాద్వీపమున నతడు గావించిన పనికార్యములును నిముడియున్నవి. అతడు సీతకొరకు విస్తారముగ వెదకి ఆమె యునికి దెలిసికొని ఆమెతో సంభాషించినపిదప, తనలో నేను వెనువెంటనే తిరిగిపోరాదు. నే గావింపవలసిన

కార్యము లింకను కొన్ని గలవు స్వామిభక్తి పరాయణుడై బాగుగ నాలోచించి యవసరమగునెడల నా కార్యవిధానమునందు మార్పు గావించుకొందు నని తలచెను కాన నతడు రావణుని కలసికొని వీలైనయెడల శాంతముగ హెచ్చరించెద నని నిశ్చ యించుకొనెను కాని రావణుని దృష్టి నాకర్షించు టెట్లు? హనుమంతు డొక పన్నాగ మును పన్నెను అతడా యశోకవనము నేలపాలుచేసి లంకాపురమున కొంతవర కైన ధ్వంసము గావించినయెడల వారు తన్నెదుర్కొనఁ గొందరు సైన్యమం పెద రని యూహించెను అతడట్లు రక్షకభటులదృష్టి నాకర్షించి ఆత్మరక్షణప్రయత్న మున పెక్కు రాక్షసవధ గావించెను అందులో నొకఁడు మహాయోధుడని పేరొందిన రావణకుమారుఁడగు అక్షుని వధ దానియనంతర మతఁడు ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమునకు కట్టుపడి రాక్షసులచే బంధింపబడి రావణు నెదుటికి గొంపోబడెను అప్పటి వరకతఁడు పరిబద్ధుఁడై యుండెనని తలంపఁగ బ్రహ్మాస్త్రప్రభావ మంతరించ గనే అతడా బంధముల త్రెంచివైచి రావణునితో సంభాషణ సాగించెను అతఁడు ప్రారంభమున రామదూతగా సుగ్రీవుని రాయబారివలె నటించి రాక్షసేశ్వరా! సుగ్రీవుఁడు నీ మైత్రి నపేక్షించి సీతను విడువుమని యారంభించి తాను తాను ఆతనిని తిరస్కరించి మాటాడెను రావణుఁ డతనిని సంహరించుటకు ముదల గావిం చెను విభీషణుని యోక్త్యనుసారమై హనుమంతుని వాలమును గాల్చి పంపు దలఁపుతో తృప్తి జెందఁగ హనుమంతు డాయగ్నిచే లంకాపురమునే దగ్ధము గావించెను సముద్రలంఘనమైనపిదప లంకాపురమున గావించిన అద్భుతమైన మొదటి సాహస కృత్యము ఇది వాల్మీకి దాని నెంతో నిపుణముగ వర్ణించెను హనుమంతుని సాహస కృత్యములలో నదియు నొక గొప్పదని విశ్వసించుచున్నను యథార్థముగ దానిని మించిన ఇతర కార్యము లెన్నియో గలవు

తరువాత మనము పరిశీలింపబోవునది రావణుఁడు స్వయముగ రణముఖమున నిల్చి కావించిన తొలియుద్ధము అతని సేనానాయకుఁడగు ప్రహస్తుఁడు అతని ప్రతి యోధుఁడగు నీలునిచే సంహరింపబడెను రావణుఁ డంతట నేను ప్రజల శత్రువు నుపేక్షింపరాదు నని యెంచి సేనలను సమీకరించుకొని తానే స్వయముగ యుద్ధము నకు బయలువెడలెను హనుమంతు డతని నెదుర్కొనెను అంతకుపూర్వము వా రిరువురు పరస్పర మెఱుగుదురు కాని తమ బలాబల తారతమ్యములు స్వయముగ నెఱుగరు కావున హనుమంతు డతనితో, వానరులు దివ్యాస్త్రము లెన్నడును ప్రయో గింపరని నీకు చెప్పవలసియున్న దని పలికెను వారి ఆయుధములు వృక్షములు

కొండలపై యున్నవి వారు వానిని సులభముగ పెకలించి శత్రువులపై ప్రయోగింప
గలరు చిన్న పర్వతశిఖరములను పెద్ద బండలను అద్భుతమైనగురితో విసరివైవ
గలరు వృక్షములు రెంటిని చేతులతో కొంతమంది ధనుర్బాణములను ప్రయోగింప
గలరు కొంతమంది బలిష్ఠులు ద్వంద్వయుద్ధమున ముష్టిఘాతములచే తీవ్రముగ
నొప్పింపగలరు రావణుడు రెండవ బాహుసమర్థుడు హనుమంతుడు రావణుపై
గవిసి తన పిడికిలి బిగించెను రావణుడు హనుమంతుని వక్షస్థలముపై బలముగ తన
అరచేతి గాయముచే హనుమంతుడు చెప్పచే దగుడు పడెను కాని యతడు తీవ్ర
ముగ లేచి రావణుని తన ముష్టిచే గొట్టెను రావణుడు దానికి మిక్కిలి వణంకి
అతి వ్యథచెందెను అతని బలము శ్లాఘ్యమునొంది నీవు శత్రువైనను నాల
మెచ్చితి ననెను కాని హనుమంతుడు నీ యందు తొందరపడి సంతోషించుట
గాదు నా ముష్టికాఠినియు నీవింకను ప్రాణములతో మిగిలి యున్నందుకు నా పాటి
బలము లేదు నీవు ఇంతటి వాడను దాని వారికి ... నట నీవు
మాటలు ... తెలిపెను అప్పుడు రావణుడు తన
పిడికిలితో హనుమంతుని యురము తాకెను దాని చేత స్పృహ తప్పెను
చెను హనుమంతుడు తనకోరిన రావణుని నీచునిగా తలచెను తాన
నెరవేర్చుకొని పోరునకు సిద్ధమై నిలువబడెను పారిపోవలేదు సీత
విరామము లేని యుద్ధమునకు విరిచెను అగ్నియంతో రావణుడు
నీలునిపై యాగ్నేయాస్త్రమును ప్రయోగించెను నీలుడు క్రిందపడి నేలకొరగి
నను పూర్తిగ నష్టము లేనివాడాయెను అగ్నిదేవుడు తనకు తండ్రియైన యున ఆతని
కాపాడ ప్రయత్నించెను

పిదప రావణుడు లక్ష్మణునిపై తిరిగెను వారిరువురికిని తీవ్రయుద్ధము జరి
గెను అంతట రావణుడు లక్ష్మణునిపై తన శక్తి యాయుధమును ప్రయోగించగ
వది సూటిగ నతని యురమున నాటెను లక్ష్మణుడు విలవిలలాడి నేలకు ఒరిగెను
నేలకొరగెను రావణుడంతట నొక విజయోల్లాసము పొందెను అతడు పట్టుదలనె
కదలివేసి యతడు మరల స్వస్థత నొందవచ్చును అతని మరణమునకు ఈ
వకాశమును గోల్పోవలదని తన బాహువులతో లాగి యతనిని
పైకి లేవదీయ ప్రయత్నించియు విఫలుడాయెను లక్ష్మణుడు వేంగూరియు తన
విష్ణ్వంశమును సంస్మరించినందున రావణునకు మోయనలవిగాని బరువాయెనని
వాల్మీకి వచించెను లేనియెడల రావణుడు అతనిని తన ప్రక్కన పైకెత్తియుండును

రావణుని కోపము దోచక దిగ్భ్రమ జెందియుండెను. హనుమంతుడు దనిగాంచి వాని కుపితుడై తన ముష్టిఘాతముచే రావణుని మూర్ఛను కీనముగ నొప్పించెను. రావణుడు మోకరించి తన పదినోళ్ళ రక్తము గ్రక్కె. ఆరసావు దప్పెను. హనుమంతుడు రావణుడుమున లక్ష్మణు వహించి తడుము తమగ లేవనెత్తి శ్రీరామునొద్దకు గొంపోయెను. హనుమంతుడు తనయందు భక్తి శ్రద్ధ గలవాడగుటయెంచి లక్ష్మణు డతనికి తేలికాయెను. అంత శ్రీరాముడు రావణుపై నాగ్రహముజెంది ఘోరయుద్ధము గావించెను. ఇరువది యొక్కటి గుణించిన శరవర్షము దేవతల నాశ్చర్యచకితుల గావించెను. ఆతురుడైన హనుమంతుడు శ్రీరామునితో "దేవా! దేవవిరోధుల నెదుర్కొనుటకు విష్ణువు గరుడారూఢుడైనట్లు నీవు నామూపుపై నెక్కి యతని శాసింపుమని వచించెను. శ్రీరాముడందుల కంగీకరించి యతని మూపుపై నెక్కి రావణు నెదుర్కొనెను. రావణుడు శ్రీరాముడెక్కిన హనుమంతునిపై కోపమెక్కుడు వహించి ముందుగ నతనిని శరవర్షములో ముంచెను. హనుమంతుని శరీరమంతయు శరాకృతముగాగ నతడింతను దేదీప్యమానముగ వెలిగెను. రావణు డద్భుతముగ పోరాడెను. అంత మన శ్రీరాము డతనిశక్తి మించినవాడాయెను. శ్రీరాముని శరములచే విహ్వలతజెంది యతడు తనచేతనున్న ధనుస్సును జారవిడిచెను. శ్రీరాము డర్ధచంద్రబాణముచే నతని కిరీటమును నేల దొరలించెను. అతడు భగ్నకిరీటుడై నిరాయుధుడై నగ్నుడైన వాని వలె నిస్సహాయుడై నిలచెను. శ్రీరాముడు ఆ యవకాశమును వినియోగించుకొనుట వీరోచితము కాదనియెంచి "రావణా! నీవు కడు బడలియుంటివి. ఇంటికేగి సేదదీర్చుకొని మరల రమ్ము" అని పలికెను. రావణుడు తన దైన్యమునకు సిగ్గుపడి శ్రీరాము దయనకాక మెలగినందుకు సంతసించి పురము ప్రవేశించెను. ఆనాటి పోరాటమున శ్రీరాముని యందలి గౌరవమంతయు హనుమంతునకే దక్కవలెను. ఆయనకానందము అపరిమితమాయెను.

రావణ ప్రస్తావింపబడిన తరువాతి సాహసకృత్యము ఇంద్రజిత్తు శ్రీరాముని సైన్యముగ నాశము గావింపనెంచి బ్రహ్మాస్త్రమును ప్రయోగించిన సమయము నాటిది. ఆనాడు రామలక్ష్మణులు మూర్ఛిల్లిరి. వానరసైన్యమంతయు క్షతగాత్రమై నేలకొరిగెను. ఇంద్రజిత్తు సాగరమును తరించిన సేనయంతయు ధ్వంసముగ నశించెనని యెంచి ఆ విజయోత్సాహమున తనతండ్రి కెరిగింప పురము ప్రవేశించెను. ఆ నిశాముఖమున చీకటి దట్టముగ వ్యాపించి కడు ఘోరముగనుండెను. వానరుల యందనేకులు మరణించిరి. కొందరు కొనయూపిరితో తన్నుకలాడుచుండిరి. హనుమ

ద్వివిదుఁడు శరభుఁడు మున్నగువారు తరగక మేల్కాంచియుండిరి. హనుమంతుఁ డొకఁడు మాత్రము నొచ్చియుండెను. అంత నతఁడు విభీషణునితో నెచ్చెలీ! మనము చేత గొరవబడరి యుద్ధభూమియంతయు వెదకి యింకను ప్రాణములతో నున్నవారి కేదైన చేతనైన సాయము చేయుద మని పలికెను. అంత వారిరువురు వెళ్ళి పెద కాలమున మిగుల నొచ్చియున్న జాంబవంతుని గాంచిరి. అంత విభీషణుఁడు మహాత్మా! యింకను కొనయూపిరితో నుంటివా? యని వాకొనెను. అతఁడు దీనస్వరముతో నీవు విభీషణుఁడవా? నిను నే నానవాలుపట్టఁజాలకున్నను నీ కంఠస్వరమును గుర్తింపఁగలిగితిని. ఏ సంగారమున హనుమంతుఁ డెట్లున్నాఁడు? జీవించియున్నాఁడా? యని యడిగెను. హనుమంతుని పేరు వినుచునే విభీషణుఁ డాశ్చర్యపడి హెచ్చైన యానంద మైకొనినవదనమున ప్రతివాక్యము తెలుపక నొచ్చియుండఁగ నీవు శ్రీరామునిగూర్చియు లక్ష్మణునిగూర్చియు నడుగక హనుమంతునిగూర్చియే ప్రశ్నించుచుంటివి. సుగ్రీవాంగదులఁగూడ విచారింపవైతి వని యడిగెను. జాంబవంతుఁ డందుల కిట్లనెను: నేనిట్టి యుద్దేశముతోడనే యడిగితిని. హనుమంతుఁడు జీవించియున్నయెడల నీ సైన్యమంతయు బ్రతుకఁగలదు. హనుమంతుఁడు జీవముతో నుండనియెడల మనము జీవించియు మృతప్రాయులమే. అతఁ డుండిన మనము మృతజీవులమగుదుము. ఆది హనుమంతుని ప్రత్యేకమైన శక్తి. అతఁడు తన తండ్రియగు వాయుదేవునివలె మహాబలవంతుఁడు. కాన నతఁడు జీవించియున్నయెడల మనము బ్రతుకఁగలము. అది యెందుకనఁ గలదు అని వ్యక్తము గావించెను. ఈ యసాధారణమైన కీర్తి విని హనుమంతుఁడు తన్నెఱిఁగించుకొని యతని పాదములపైఁ బ్రాలి, తన్నట్లు ప్రశంసించినందుకు కృతజ్ఞత దెలిపెను. అంత జాంబవంతుఁ డతనితో, నేను పునర్జన్మ మెత్తినవాఁడనైతిని. ఆపదలో మేమందఱమును నిన్ను నమ్ముకొనియుంటిమి. అంతయు నీపైనే యాధారపడియున్నది. నీ నైపుణ్యమును బలమును జూపవలసినసమయము మా సన్నిహితమైనది. దుర్మదులైనవారు మరెవ్వరును లేరు. ఈ వానరసైన్యమును ప్రాణదానముగావించి రామలక్ష్మణుల నూఱిరి సల్పకుండ చేసిన శరముల నుండి విముక్తిం జేయు మని ప్రోత్సహించెను. అంత నతఁడు అద్భుతమైన ప్రభావముగల సంజీవకరణి సావర్ణ్యకరణి సంధానకరణి విశల్యకరణి యను నోషధుల నాల్గింటిని తేర్చి వానిని దెమ్మని హనుమంతుని నియోగించెను. అవి హిమాలయము నందు కైలాస ఋషభగిరుల మధ్యమున నున్నవి. హనుమంతుఁడు పూర్వము

గావించిన శతయోజనలంఘనము దీనితో పోల్చినయెడల పది లెక్కలోనిది కాజాలదు. ఆతరువాత హనుమంతుడు స్వీయబలమును గుర్తించి తన శక్తిసంపదయు వినియోగించి దిగ్గెగసి గగనమార్గమున బోయి యచ్చోట వ్రాలెను. ఆ యాశ్చర్యకరమై దృశ్యమును దేవత లెట్లు తిలకించినదియు కవి వర్ణించియుండెను. హనుమంతు డాయోషధులకై వెదకనారంభించెను. అవి వివేచనజ్ఞానము కలవైనందున నెవరో తమకొరకు వచ్చుచుండిరని కనుగొని అదృశ్యమాయెను. అవి గోచరింపనందున నతడా పర్వతశిఖరము నంతటిని పెకలించి తెచ్చి యుద్ధరంగమున దించెను. ఆ మహౌషధుల వాసన సోకగనే విక్షతులైన వానరులందరును పునర్జీవితులైరి. రామలక్ష్మణులును మూర్ఛదేరిరి. యుద్ధభూమియంతయు వానరులతో కళకళలాడజొచ్చెను. వానరసేనలు సింహగర్జనలు గావించుచు లంకపైబోయి సర్వనాశము గావించిరి. ఇది రెండవసారి ముఖ్యమైనవిషయము జరిగెను. అని వానర రాక్షసులు కలసి పోరాడిన యుద్ధమందు ఓడిన రాక్షసులను లేవనెత్తియునులేదు. కవి లెక్కలాడిగ మృతులైన రాక్షసులలో నొక్కడైనను పునర్జీవితుడు గాడాయెను. రాక్షసులు రాముని చేత సంహరింపబడినవారిని ఎందుకు వివేకబుద్ధి గలుగునట్లు చేయుదురని వాల్మీకి కవి చెను. రావణుడు యుద్ధమునందు మరణించిన రక్కసులను సాగరమందు దొర్లింపవలెనని ఆజ్ఞాపించియుండెను. ఏలన వానరవీరులు యుద్ధమున శత్రువులచేత నెంతమంది నశించిరో యెంతలో తెలిసికొనరాని విధముగను. కావున ఔషధులప్రభావమున వారికి లభింపకపోయెను. ప్రకృతియందు శాశ్వతమైన మార్పు గావింపగూడదని యెంచి హనుమంతుడా పర్వతశిఖరమును యథాస్థానమున జేర్చెను. రెండవపర్యాయము నిది గాని చిన్నప్పుడు హనుమంతుడు సూర్యుని గావించియుండినను అది ప్రత్యేకముగ చెప్పవలసినదను ఆవశ్యకము. హనుమంతుడా పర్వతశిఖరమును మోసికొని గావించి శ్రీరాముని వద్దకు తిరిగి వచ్చుటను అర్ధశ్లోకమున ముగించెను. హనుమంతుడు దంతత్వరితముగ నానిని గావించెనని కవి మనకు సూచించియుండును.

వేరొకపుడు వేరొకవిధమైన సాహసకార్యమును వివరించెదను. హనుమంతుడు యుద్ధరంగమున అసాధారణమైన పరాక్రమములను ప్రదర్శించియుండెను. అందులో నొకటియగు అక్షయకుమారుని వధను నేనింతకుపూర్వమే తెలిపియుంటిని. ఈ సందర్భమున నతడు పేరుమోసిన యోధులను సంహరించెను. వారిలో దాం

ముఖ్యులనదగినవారు దేవాంతకుడు త్రిశిరుడు నికుంభుడు ఈ తయమున నికుంభుడు అత్యధికబలాఢ్యుడు విచిత్రమేమన వాల్మీకి రాక్షసుల ప్రస్తావించునప్పుడు వాలి సుగ్రీవ రావణులకు ప్రతివానికి నలుగురు మంత్రులు ముఖ్యులుగా నుండిరని తెలిపెను వాలి యొక్క వారి మంత్రులను పేర్కొనడాయెను. రావణుని దుర్ధర ప్రహస్త మహాపార్శ్వ నికుంభుల ప్రత్యేకముగ విశ్వసించి వారిపైనే భార ముంచియుంచెను అతడు ప్రహస్తుని యుద్ధమునకు పొమ్మని యాజ్ఞాపించినపుడు అతనితో మనసతమున సమర్థులైన సేనానాయకులు చాలమంది మనకుండిరి ఈ వానరులు చాల భయంకరులై మనతో పోరాడుచుండిరి వారు సమర్థులైన వారిలో నీవొకడవు నీవు అత్యంతముగ జయము లభించునని యోచించెను నీ కాక నేను కుంభకర్ణుడు ఇంద్రజిత్తు నికుంభుడుమాత్రమే వీరిని విజయముగ నెదుర్కొనగలమని నా విశ్వాసము అంతే కాకను యుద్ధమునకు పోయిన నెడ విపత్తును నెటుల రక్షింపగలనో నాకగోచరముగ నున్నది అని పలికి అతనిని యుద్ధమునకంపెను

యుద్ధమునందు పేరొందిన కథయందు కుంభకర్ణుని పుత్రులగు కుంభనికుంభులు రణరంగమున ప్రవేశించిరి కుంభుడు సుగ్రీవునిచే సంహరింపబడెను నికుంభుడది గాంచి యాగ్రహోదగ్రుడై వానరుల పై గవిసెను హనుమంతుడతని నెదుర్కొనెను నికుంభుడు హనుమంతుని యంతటి పరాక్రమశాలి హనుమంతుడు ధనుర్బాణముల నుపయోగింపక నికుంభుడతనితో మనము చేయిచేయి గలిపి యుద్ధమాచరింతము అని పలికెను వాల్మీకి కావించిన యుద్ధవర్ణనలలో మచ్చుగ నేనీ నికుంభ హనుమంతుల పోరాటము నంతయు వర్ణించెదను (యుద్ధ 77 స)

నికుంభ వధ

తన సోదరుడగు కుంభుడు నిగతజీవుడై నేలపైబడియుండుట గాంచినంతనే నికుంభుడు తన బాహుబలచేతనే సుగ్రీవుని దగ్గరకు చేరెను అతడు మంద పర్వతమునంతయై గంభీరమైన యావన ఐశ్వర్యముగల పరిఘాయుధముచేత బట్టెను అందమైన స్వర్ణహారమొకటి దాని నలంకరించుచుండెను బ్రహ్మరాక్షసుని చేత ప్రేర్పబడి దానియందు వనుపకల్పనుర్వబడియుండె అది పరమ దివ్యమై వజ్రములచేతను పద్మరాగములచేతను పొదుగబడియుండెను అది సూర్య ప్రకాశమైన

యమదండమువలె వానరులకు భయమును, రక్కసులకు ధైర్యమును గొలుపుచుగ నుండెను ఇంద్రధ్వజము నలెనయుండు నాగదను త్రిప్పుచు నతడు నోరుదెరచి యాస్ఫాలించుచు భయంకరముగ సింహనాదము గావించెను అతని విశాలమైన వక్ష స్థలమున సువర్ణపతకమొకటి మిరుమిట్లు గొలుపుచుండెను క్రొక్కారు మెరుపు చుక్కవలె యు నతని దేహమంత ప్రకాశించుచుండెను దేదీప్యమానముగ వెలుగుచున్న మణి హార మతనికంఠము నలంకరించియుండెను అతడా భూషణములధరించి తిరుగుచు మెరుపులతో గూడిన కాలమేఘమువలె భయంకరుడై విహాయసమును చీల్చి, ప్రచండవేగమున త్రిప్పగ జనించిన ధ్వని సప్తసముద్రముల విధ్వంసమును బోలియుం డెను ఆ గొప్పగదను చంద్రాగ్నిగతి తారకవలె ప్రకాశించుచుండెను ఆ యా యుద్ధమున నమర్చబడిన మణులకాంతులు ప్రకాశించునట్లు అగ్ని వలె వానర రాక్షసులను భయకంపితుల గావించెను వానరసేన కదలనేరక నిశ్చేష్టమాయెను హనుమంతుడొకడే ధైర్యముగ నతనియెదుట నిలచెను నికుంభుడు తనచేతి గదచే వజ్రసదృశమైన యతని యురమును తీవ్రముగ మోదినంతనే యది సహస్ర ఖండములాయెను హనుమంతుడించుకయు చలింపక తన బలమునంతయు గూర్చి తన ముష్టిచే నతని రొమ్మున బొడిచెను నికుంభుడు దానిచే తీవ్రముగ నాఘాతము నొంది రక్తము వెల్లువలై ప్రవహించెను కాని యతడు వెంటనే తెప్పరిల్లి దను జూచి త్వరితగ హనుమంతు పైబడి యతని బంధించెను హనుమంతుడతని దృఢబంధనమునుండి తీవ్రముగ విడిపించుకొని యతని దొరకపుచ్చుకొని నేల గూల్చి ఖండఖండముగ పై పై మోదెను తరువాత యతనిపై కెక్కి రెండు చేతుల నతని కుత్తుకను బట్టి తిప్పి యతని శిరమును పెద్దగా పై కెత్తి గొప్పగా మరియు విజయోత్సాహమున సింహగర్జన గావించెను రక్కసుల మృతి నొందెనని తెలియగనే వానరులు సంతసించిరి దేవతలు తృప్తిచెంది పుష్పవృష్టి గురిపిరి ప్రపంచమంతయు నానందమున తేలియుండెను కొందరు భయ విభ్రమములు మున్నుగాగొని రక్కసులు లంక జొచ్చిరి

నేను ప్రస్తావించదలచిన చివరి సాహసకార్యము హనుమ తెండగవర్తీ యము జూపించుటయే కేవలము నేను హనుమంతుని మతిమంతునిగా వివరించినపుడు దాని వివరము ప్రస్తావించియుంటిని ఈనాడు దాని వివరములను తెలి పెదను లక్ష్మణుడు రావణుని యొక్క శక్తిచే మూర్ఛనొందియుండెను సంజీవని యౌషధముచే నతనికి చికిత్స గావింపవలెనయియుండెను లంకాగ్నుడైన సుషే

ఋడు హనుమంతుని మరల నొకని సాహసమును జూపుమని ప్రార్థించెను ఈ సందర్భమున నొక ఉపాఖ్యాన మున్నది ఇది మన దక్షిణదేశ ప్రతియందు లేదు కాని ఉత్తరదేశపు ప్రతియందు మార్గమధ్యమున హనుమంతు డెట్లు ఆటంకముల నెదుర్కొనెనో గుండెలు జలదరించునట్లు వర్ణింపబడియున్నది రావణుడు ఓషధులకై హనుమంతుడు పోవుచుండగా నేమియు చేయజాలని ఆతని కాటంకపరుప నాజ్ఞాపించెను ఆ కాలం ధైర్యముతో/గాసిన సాహసకృత్యము హనుమంతుని ప్రయాణము మార్గమధ్యమున కొంతకాల మాగిపోయెను కాలనేమి మారీచునివలె నొక తాపసవేషముదాల్చి హనుమంతున కాతిథ్యమొసగెను హనుమంతు డతని కుటీరమున విందుకై పోగా [illegible] అతడొక మకరముగ నదిప్రయాణ మాపుటకు వచ్చిన శత్రువని యెరిగి కాలనేమిని సంహరించి యోషధుల కేగెను సుషేణు డాయోషధుల నెట్లు వర్ణించుచుండెను వివరము స్పష్టముగ గుర్తింపవలెననియు తెల్పియుండెను కాని ఈ రామాయణమం దెల్లెడల వ్రాసినప్రకారము, కాలనేమితో పోరాటమున కలిగిన యుద్వేగమున నతు డతనితో [illegible] సంతోషించి ఆనందమున హనుమంతుడు ఆయోషధుల సరియైన రూపము విస్మరించెనని తెలియుచున్నది కాన నతడా పర్వతశిఖరమునే పెరికి తీసికొనిపోయి సుషేణుని కిమ్మని ప్రార్థించెను సుషేణుడా యోషధి రసముదీసి లక్ష్మణునకు వాసన జూపి నంతనే యతడు మూర్ఛదేరెను

హనుమంతుని కార్యము ముఖ్యముగ నతడే నిర్వహించిన యొకటి రెండు అంశములను ప్రస్తావించితిని కాని వాని పేరొక్కొక్కటి చెప్పెను ఆనాడు హనుమంతుని సాయము పట్టాభిషేక దురత్యమున కొరకయి [illegible] విశేష రీతిగ చేదను లతను అంతయును [illegible] వెదకుచు [illegible] తమ్ముని కెరిగి మకొని [illegible] విశ్వాసము కలిగించి రామ లక్ష్మణులనుగూర్చి యనేక విషయములను [illegible] వారి [illegible] క్రమమును తెలిపెను [illegible] దరకొండయు [illegible] ఎంతయొక్క ఘోర అద్భుతముగ [illegible] ఆ విషయమై నేను ప్రత్యేకముగ [illegible] హనుమంతుని [illegible] పీటవరదు [illegible] సీతనుగూర్చి ప్రముఖముగ [illegible] దరకొండవ [illegible] సూచి [illegible] హనుమంతుడు సీతయు [illegible] వారి స్వాగతము నందు అంతరంగికముగ [illegible] సౌందర్య మిమిడియున్నది



20 వ ఉపన్యాసము

సోదర సోదరీమణులారా!

అధిక్రమతో గూడుకొనిన కార్యములను నిర్వహించువారిలో చాలమందివలె హనుమంతుడును అసాధారణుడన్న నటు తోచియుండెను. కొన్నివేళలందు ఈ మానవకార్యమును నెరవేర్పగలనని భావించి ఇంకను నేమి చేయగలుగునని యాలోచించుచు మరికొన్నిసమయములందు ఆకార్యమును నిర్వహింపగల సమర్థత తనకు గలదా యని ప్రశ్నించుకొనుచు వాల్మీకి యతనిని ఒకప్పుడు శోక చిత్త వృత్తియందును వేరొకప్పుడు శోక చిత్తవృత్తియందును నుండినట్లు వర్ణించియున్నారు. సాగర లంఘన మొక్కటే అతడు నెరవేర్చిన సాహసకార్యములలో చాల గొప్పది గాదు. అతడు శైఘ్రమున గావించిన కార్యములలోదను హిమాలయమునకు నెగసి ఒక పర్వతశిఖరమునే గొనివచ్చి మరల దానిని యథాస్థానమున చేర్చుటలోదను పోల్చి చూచినయెడల సాగరలంఘనము లెక్కలోనికి రాజాలదు. కాని రామాయణమునందు దానికి పేరు ప్రతిష్ఠలు నెలకొల్పినది సముద్రలంఘనమే. ఏలన, అది సీత యునికి దెలుసుకొనుటకును లంకలో యుద్ధమునందు చాల సాహసకృత్యముల గావించుటకును పీఠికగా నుపయోగపడెను. అట్టి కార్యమును కూని పుడు, అతని తండ్రియగు వాయుదేవుడును గరుత్మంతుడు మాత్రమే యాపని చేయగలరని విశ్వసింపబడెను. ప్రసంశమానగల ప్రాణులందు గరుత్మంతుడు వాయుదేవుడు హనుమంతుడు మాత్రమే ఈ యద్భుతావహమైయున కార్యములను నిర్వహింపగలరని సీతారాములు హనుమంతుని వనమునందే ముమ్మారు ప్రశంసించియుండిరి. చిత్రమేమన ఇది యిన్నిపర్యాయములు ప్రశంసింపబడినను ఇట్టిపనులను గావింపగలిగినవారు మరికొందరు గలరని వాల్మీకి స్వయముగ జెప్పను. అది వాల్మీకి స్వభావము. అతడు తరచుగ నొకవిషయమునే అనేకవిధముల వర్ణించును. అందువలన కొన్ని ముఖ్యాంశములు వివాదాస్పదములైనవి. ఉదాహరణకు సుందరకాండమునందు మూడవసర్గలో కుముద అంగద సుషేణ మైందద్వివిద సుగ్రీవ కుశపర్వ జాంబవంత హనుమంతులపేర్లు చెప్పబడినవి. రెండవసర్గలో అంగద నీల సుగ్రీవ హనుమంతుల పేరుమాత్రమే కనబడును. యుద్ధకాండమునందు మూడవసర్గలో అంగద, ద్వివిద మైంద జాంబవంత పనస నల, నీలులను వారి

చేర్లు కలవగుట చెప్పబడినది. మరల మరల కావ్యమాధుర్యముతో వర్ణించుట వాల్మీకి స్వభావమని వ్యాఖ్యాతలు పూర్ణముగ చెప్పిరి. ఉదాహరణకు సుందరకాండములో 30 వ సర్గయందు హనుమంతుడు సీతను గాంచి యామెతో వచనము గావించుకొని శ్రీరాముని యంగుళీయకము నిచ్చి యోదార్చి యెట్లు ప్రోత్సహించె నను రాయని యాలోచించుచుండ నామె యతనిని గాంచి రావణుడే మారువేషమున వచ్చెనని అనుమానించి యతడునేమోయని యనుకొనియున్న రాక్షస స్త్రీలు పేళ్ళాంటి భయసంభ్రమమున కేకలు వైచినయెడల రావణ రక్షకభటు లరుదెంతురనియు అతడు వారితో తీవ్రముగ పోరాడవలసివచ్చునేమో యను నతని కొక సంశయ మొదవెను. అతడు తనలో నేను వేనవేల రక్కసుల నాయాహవమున సంహరింపగలను కాని ఆ బడలికచే సాగరమునుదాటి మరలిపోగలనా? వేఱొకవేళ యుద్ధమునందు సంహరింపబడినను వారిచే పట్టుబడి చెరసాలయందుండవలసినను, సీతాదేవి వార్త రామలక్ష్మణులకు చెప్పువారెవరు? శ్రీరాముని కార్యమును సమర్థముగ నెరవేర్పగలవాడు వేరొకడు లేడాయెను. యుద్ధారంభమున నొకరికి జయము కలుగునను విశ్వాసమున్నను అంత్యమున తానే విజయము పొందునని నిశ్చయమేమున్నది? యుద్ధమునందు జయాపజయములు అనిశ్చితములు కాన సందేహాస్పదమైన కార్యమును వివేకము గలవాడు చక్కగ నాలోచింపక చేయ సాహసింపరాదు అని తలంచెను. పిదప నతడు తన్నామె గుర్తించుకొనుటకు పూర్వము తన గానము నామెకు వినబడునట్లు శ్రీరాముని కీర్తించినయెడల నది యామె సందేహమును బాపి తనయందు విశ్వాసము కలిగించునని నిర్ణయించుకొనెను.

అతడు కొంతతడవు సీతాదేవితో మాట్లాడినపిదప నేను సంపాతితో సంభాషించినయనంతరము సాగరతీరము చేరితిమి. నా సహచరులు దానిని గాంచగనే నిరుత్సాహము చెందిరి. నేను వారి నూరడించి, ధైర్యము గొలిపి సాగరమును లంఘించి యిట కరుదెంచితి నని వచించెను.

హనుమంతుడు సీతాదేవి వెంట దీసికొనిపోవ సమయమున నామె కొక సంశయ మొదవెను. ఆమె హనుమంతునితో వానరసేన ఈ సాగరమెట్లు దాటి రాగలదు? రామలక్ష్మణులైనను వెట్లు రాగలరు? నీవు గరుత్మంతుడు వాయుదేవుడుమాత్రమే యీపని చేయగలరు. ఈ మాసాంతమున రావణు డిచ్చిన గడువు ముగిసిన యెడల నే నతని భర్తగనైన నంగీకరింపవలెను లేదా మృత్యువునైన పొందవలెను, అని వాపోయెను. హనుమంతు డామెకు ధైర్యము గొలుపనెంచి యొక కొంత

కొంటెను. ఈ వానరులు మహాబలవంతులు, ఒక గంటలోని ప్రపంచమునే చుట్టి రాగలరు. సుగ్రీవునియొద్దగల లక్షలాది వానరులలో నాకంటె నధికులును నాకు సములును గలరు. నాకన్న తక్కువవారైనవారు ఒక్కడైనను లేడు. వారిలో నధముడనైన నేనే యీపని గావించితిని. మిగతవారిని చెప్పనేల? వారు కడుసులభముగ సాగరము దాటి రాగలరు. సాధారణముగ ప్రభువులు తమ యాస్థానమున నున్న వారిలో శ్రేష్ఠులయినవారినిగాక మిగతవారినే దూతలుగ బంపుదురు. అది వారి యనౌచము. సుగ్రీవు డావిధముగనే నన్ను బంపెను. కావున నధైర్యపడకుము. వానరులొక గంటలోనే యిచ్చట వ్రాలగలరు," అని పలికెను. అదియంతయు కొంత వరకు అసత్యముతో గూడిన అతిశయోక్తియే. కాని యది యవసరమై యుండెను. లేనిచో నా సీతాదేవి శోకభారమున క్రుంగి ఆత్మహత్య గావించుకొనియుండెడిది. కాని ఆశ్చర్యమేమన మన మనుకొనునట్లు హనుమంతు డాపె సత్యాపహరుణ చెప్పలేదని, సత్యముగాదని సీతయు నెరుంగును. కావున లంకాదహనముగావించి యంత్యమున తన పెంపు దీసికొను హనుమంతునితోడ నామె నీవును నీ తండ్రియగు వాయుదేవుడును గరుత్మంతుడును మాత్రమే యీపని గావింపగలరని మరల చెప్పెను.

మనమిప్పుడు కథలో కొంత వెనుకకుపోయి ఈ వానరులు కిష్కింధనుండి బయలుదేరునప్పటి దేమని కలికలో పరిశీలింతము. వారు సీతను వెదకుటకు పలు దిక్కులకేగుటకుపూర్వము నే నొకడనే దక్కనుల పేరుమదంపగలను. సుగ్రీవు డింతమంది నెందు కంపవలెను? నేనొకడనే రావణు నొకవ్రేటునకు యమపురి కంపగలను. నేనొకడనే ఈ వృక్షముల పెల్లగించియు పర్వతశిఖరముల పిండిపిండి గావించియు సాగరము నింకించియు లంకయు ధ్వంసము గావింపగలనని సుగ్రీవునియెదుట ప్రగల్భములు పలికియుండిరి. మన మజ్ఞానవశమున కార్యములను తరచు వాని విజయస్వరూప మెరుంగక చేయునానుభవముని పూరించుటకే దీని నుదాహరించితిని. మన మెంతటివారము నరితూగగలమని తలంతుము. మానవుడు స్వా (సుఖ వాదు గావించినది ఈ వాదము గావింపగ దమ లోకోత్తిని గ ము తరచు ఉదాహరింతుము. కాని మనము సంపూర్ణముగ కొరబడితిమని సందర్భము లు యుతాపై మన ఆశ్వాసము కాయమారై నప్పుడు, మనము శోకమున క్రుంగిపోదుము. హనుమంతుడున నీవిధముగ ప్రజలు పలికినవారే. అంగదు సీతాదేవియెద్ద పెంపు దీసికొని లంకాపురవాసులతో జెప్పియుండిరట్లు ఒకటి రెండు సాహసకృత్యములుగావింప నిశ్చయించుకొని యా

పురవీధులలో ఒక వేయిమంది రక్కసులు నన్నెదుర్కొనలేరు ఈ రక్కసు లందరు దిగ్భ్రమజెందిరి యేమిచేయుదమా యని మునిగియున్నంతలో ఈ పురమంతయు ధ్వంసముగావించి సీతాదేవి సెలవుగైకొని సముద్రము దాటిపోగల నని బిగ్గరగా కేకలు వేసెను దానిని సింహనాదమనియే చెప్పవలెను యుద్ధమాడబోవుచో సేన మున తన ఉత్సాహము చూపవలెను అతడు తన్నుగూర్చి చాల అతిశయముగ చెప్పుకొనవలసియుండును కావున హనుమంతుడును ఇట్లే గావించెను

అతడు రావణుని సమీపించినపుడు అతని ప్రభావమునకు ముగ్ధుడై సుగ్రీవుని సందేశ మును పలికి యథార్థముగ పలికినాడు సుగ్రీవుడు నీ క్షేమమడిగె నని ప్రారం భించి అతడు ఉట్టిమర్యాదల నుల్లంఘించి రావణుని ఎదిరింప మొదలిడెను రావణా! నీవు చాలకాలముగ ఈ ప్రపంచమునకంతయు వేదనపై నీ యిష్టము చొప్పున పెం గుచు రాజ్యముల నాశముగావించి రాజకుమార్తెల బంధించి వారి శీలము చెరబెట్టితివి నీవు ఇదివరకు దేవతలొసగిన వరప్రభావమున గాచియుంటివి నీ వార్జించిన తపః ఫలమంతయు సమసిపోయెను ఇక నీ వాచరించిన పాపఫలము ననుభవింప గలవు వానరముఖ్యులైయుండి సీత నపహరించిన వానిని సమూలముగ నాశము గావించెద నని శ్రీరాముడు ప్రతిన బూనియుండెను నీవు అపహరించిన సీత సామాన్యురాలని తలంచితివా? ఆమె నీపాలిటి కాళరాత్రియే! ఆమె నీలంకను నాశము గావించుటకే జనించినది. ఆమెను నీకంఠమునకు జుట్టుకొనియున్న కాలపాశమని తలంపుము. కొలదికాలములో అది బిగిసికొనగలదు నీకు మృత్యువాసన్నమైనది నీవు నిన్ను రక్షించుకొనదలచినయెడల సీతాదేవిని శ్రీరామున కర్పించి శరణు వేడుము శ్రీరాముడు మహాయోధుడు స్వర్గమర్త్యలోకములందు చెప్పదగిన అతని యెదుట నిలువజాలరు శివ బ్రహ్మేంద్రాదులును వచ్చి యుద్ధమున నెదుర్కొన జాలరు అని రావణుని హెచ్చరించెను ఇచ్చట వాల్మీకి జాగ్రత్తగ విష్ణుశబ్ద మును వదలివేసెను దాని యభిప్రాయమేమన శ్రీరాముడు విష్ణుని యవతార మైనందున, విష్ణువు శ్రీరామునెదుట నిలువలేడనిన అర్థరహితముగ నుండును లంకను చాల సందర్భములందు విష్ణుశబ్దము వదలివేయబడెను యుద్ధమునందు శ్రీరాముడు గాంధర్వాస్త్రము నుపయోగించి ఆశ్చర్యకరముగ ప్రతి రాక్షసునెదుటను నొక రాముడై కనబడుటయే యిందుకు నిదర్శనము వాల్మీకి యభిప్రాయమున ఇచ్చటనే శ్రీరాముడు మానవబలము సంపూర్ణముగ నాశముగావించెను దేవతలు పుష్పవృష్టి గురిసి గంధర్వులాడి పాడిన యానందోత్సవమున ఆశ్చర్యచకితులై యుద్ధవిధి చూచు చుండిన సుగ్రీవ విభీషణాదులగాంచి శ్రీరాముడు విజయోత్సవమున నిట్లు పలికెను

[శ్లో॥ ఏతదస్త్రబలం దివ్యం మమవా త్ర్యంబకస్యవా॥

యుద్ధ 94 స. 33 వ శ్లో

"ఆ యస్త్రము దానిని ప్రయోగించినవానిని ప్రతిపక్షమున ప్రతివాని నెదు టను సాక్షాత్కరింపజేయును నేనును శివుడును మాత్రమే దానిని ప్రయోగింప గలము అని బోధించెను ఇట్టిదను వాల్మీకి యతని నిట్టు చేయుటని యెంచి ఎట్టి పేరును ప్రత్యక్షముగ మన్మరింప జాలెను రామాయణమునం దప్పుడప్పుడు నిటువంటి ప్రకరణములు కలపించుచుండును

నేనిపుడు శ్రీరాముడే హనుమంతుని ప్రశంసించిన పద్ధతిని తెల్పెదను. అతనికంటె మరెవ్వరును హనుమంతుని కీర్తింపజాలరు. కావున శ్రీరాముడతనిని హృదయపూర్వకముగ నేమని భావించియుండెనో తెలిసికొందుము. రామాయణము నందు మూడు నాలుగు సందర్భములను పరిశీలింపవలయుచున్నది. కిష్కింధాకాండ మున సుగ్రీవుడు తన మంత్రివర్గముతోడ ఋశ్యమూకపర్వతముపై నుండెను. సంపాతకమున హనుమంతుడు భిక్షురూపమున రామలక్ష్మణులను కలిసికొని వారెవ రని యడిగెను ఆ సంభాషణమున నతడు తన వ్యాకరణశాస్త్రపాండిత్యమునందును ప్రాచీనసంప్రదాయమునందును రాజ్యతంత్ర పదజాల ప్రయోగమునందును తన ప్రావీణ్యమును ప్రదర్శించి వారిని ముగ్ధుల గావించెను.

రాజాస్థానములందొక మర్యాద గలదు. ఒకరాజు వేరొకరాజుతోడను ఒక మంత్రి వేరొక మంత్రితోడను మాటాడుట ఉచితమగును హనుమంతు డడిగిన ప్రశ్నలకు సమాధానము చెప్పగలిగియు శ్రీరాముడు తన సోదరుని చెప్పుమని హను మంతుని వినబడునట్లు సూచించెను ఆ కొద్దినిమిషముల సంభాషణములో శ్రీరామునివంటి విశేషమానవునకు అత్యద్భుతమైన అభిప్రాయము నేర్పడునట్లు తన కలిగింపగలిగెనను నా తాత్పర్యము గొప్పదగుటను శ్రీరాముడు హనుమంతుని చాల అధికముగ ప్రశంసించెను శ్రీరాముడు లక్ష్మణునితో

శ్లో॥ నానృగ్వేద వినీతస్య నాయజుర్వేద ధారిణః
నా సామవేద విదుషః శక్యమేవం ప్రభాషితుమ్॥
నూనం వ్యాకరణం కృత్స్నమనేన బహుధా శ్రుతమ్
బహువ్యాహరతానేన న కించి దపశబ్దితమ్॥
న ముఖే నేత్రయోశ్చాపి లలాటేచ భ్రువోస్తథా
అన్యేష్వపిచ గాత్రేషు దోషః సంవిదితః క్వచిత్॥

అవిస్తర మసందిగ్ధ మవిలంబిత మద్రుతమ్
ఉరస్థం కంఠగం వాక్యం వర్తతే మధ్యమేస్వరే ॥
సంస్కార క్రమసమ్పన్నా మద్రుతా మవిలంబితామ్
ఉచ్చారయతి కల్యాణీం వాచం హృదయ హారిణీమ్ ॥
అనయా చిత్రయావాచా త్రిస్థాన వ్యంజనస్థయా
కస్య నారాధ్యతే చిత్త ముద్యతా సేరరే రపి ॥
ఏవం విధో యస్యదూతో నభవే త్పార్థివస్యతు
సిధ్యంతి హి కథం తస్య కార్యాణాం గతయో నఘ ।
ఏవంగుణ గణైర్యుక్తా యస్యస్యుః కార్యసాధకాః
తస్యసిధ్యంతి సర్వార్థా దూతవాక్య ప్రచోదితాః ॥

కిష్కింధ 3 స 28 35 శ్లో

ఎవరైనను ఈవిధముగ మాటాడుటకు వేదత్రయమును నేర్చియుండవలెను అతడు చాలవిస్తారముగ మాటాడినను ఒక్క అపశబ్దమైనను కానరాదు. అతడు వాగ్ధాటియందు అతిశేరి వాడుగ నుండవలెను వాగ్ధాటి మూలమైన అంగము లన్నియు నతని హస్తగతమైయున్నవి వానిలో నేకొక్కటైనను లోపించియుండ దాయెను అతని మధురమైన వాక్కు నా హృదయము నాకర్షించి నామనమ్మున కాహ్లాదము కలిగించెను ఎవ్వడైనను ఇట్టి మాటాడగలిగినయెడల అది పట్టినపట్టు వదలని అధమశత్రువైనను మోహింపజేయును ప్రభువుగానుండువాడు మంత్రికార్యములు నెరవేర్పదలచినయెడల హనుమంతునివంటి మంత్రి నొకనినైనను తన యాస్థానమున గలిగియుండవలెను అట్టివారతనియొద్ద నెక్కుడుగ నున్నయెడల, అతడు నిర్వహింపజాలని కార్యమే యుండదు పనులన్నియు సక్రమముగ నెరవేరగలవు అని వచించెను అతడు తన సంస్కృతభాషాపాండిత్యమువలన, వచోనైపుణ్యమువలన తన ఎదుట కర్తవ్యమును నెరవేర్చుటయందుగల శక్తి కర్థం కాదను ఎంత ప్రయాసకరమైన ఘనకార్యమునైనను నెరవేర్చగలడను విశ్వాసము పుట్టించుటచేతను ఆయన్నదమ్ములకు గలిగిన ఆ మొదటి అభిప్రాయమును తుది వరకు దిగ్విజయముగ నిర్వహించెను. అతడు తన యజమానుని అభీష్టసిద్ధికై యెంత కష్టమైన అపాయమును కోరాదని శత్రువును శేదించిన సత్యదూరము కాజాలదు

సీతాన్వేషణకై నలుమూలలకు వెడలిన వానరసమూహములలో నాయకు లనేకులుండిరి. వారిలో హనుమంతుడును గలడు. వీరిలో నెవరైనను

సీతను గాంచినయెడల, నతడు తన దూతయని ఆమె విశ్వసించుటకు అనవాలుగ నేమియొసగగా యీయవలసినది యీయవలెనా యనియు శ్రీరాము డాలోచించెను కావున నతడును సుగ్రీవుడును హనుమంతు నీ కార్యమునందు నియోగింప నిశ్చయించిరి. అంత సుగ్రీవుడు హనుమంతుని చేరబిలచి హనుమా! ప్రపంచమునం దెచ్చటను నిన్ను ప్రతిఘటింపగలవాడు లేడు గమనవేగమున నిన్ను మించువా డెవడు. కావున నీ వానరయూథమునకు [illegible] శ్రీరాముడు నేనును నీ కార్యభారమంతయు నీపై నుంచియుంటిమి దీనిని సాధించుటకు బలమును దేశకాలజ్ఞానము గుణదోష విచారశక్తియు దేశకాలానువృత్తియు నీయందే కలవు అని పలికెను శ్రీరాము డదివిని హనుమంతుని విశ్వసించి తన పేరుగల యుంగరము నతనియొద్ద నొసంగి యిటు పలికెను

శ్లో॥ అనేనత్వాం హరిశ్రేష్ఠ చిహ్నేన జనకాత్మజా
మత్సకాశా దనుప్రాప్త మనుద్విగ్నానుపశ్యతి ॥
వ్యవసాయశ్చ తే వీర సత్త్వయుక్తశ్చ విక్రమః
సుగ్రీవస్య చ సందేశః సిద్ధిం కథయతీవ మే ॥

కిష్కింధ 44 స 13 14 శ్లో

నీవు సీతనుగాంచి ఈ యుంగరమును నామె కొసగినయెడల నామె నిన్నెమాత్రమును సంశయింపక నా దూతవని విశ్వసించును సుగ్రీవు డీకార్యమునకు నిన్ను ప్రత్యేకముగ నియోగించినందున, నాకు వేరొక నిదర్శన మవసరము నీవలననే కార్యసిద్ధి యగును హనుమంతునందు శ్రీరామునకు సంపూర్ణమైన విశ్వాస ముండెననుట కిదియే ప్రబల నిదర్శనము.

అంత హనుమంతుడు సీతాదేవి జాడలనారయు గొనివచ్చిన సంతోషకరమైన సన్నివేశమును పరికించెదము వానరులు సీతాకుశలము క్షేమముగ నున్నదని వచించి, ఆమెను ప్రత్యక్షముగ జూచి మాటాడి వచ్చినవాడు హనుమంతుడు గావున, నతని మాటవలనే తెలుపుమని యడిగిరి హనుమంతుడు [illegible] సీతాదేవి యందు [illegible] అతని హృదయ మెంత కోమలమైనదో ఆమెయెడల భక్తిప్రపత్తు లెంత గాఢమైనవో తన విధ్యుక్తధర్మము నెంత చక్కగ నెరిగినవాడో గమనింపుడు. అది, అతడు [illegible]

యుండెనని చూడిందియున్నది. అంత నతఁడామె వృత్తాంతమును దెలిపి యామె యొసంగిన చూడామణిని శ్రీరామునిచేత నుంచెను శ్రీరాముడు దాని నక్కునఁజేర్చి దుఃఖాతిశయమున హనుమంతునివైపు దిరిగి

శ్లో॥ కిమాహ సీతా వైదేహీ బ్రూహి సౌమ్య పునః పునః।
పిపాసుమివ తోయేన సించంతీ వాక్యవారిణా॥
చిరంజీవతి వైదేహీ యది మాసం ధరిష్యతి।
న జీవేయం క్షణమపి వినా తామసితేక్షణామ్॥
కిమాహ సీతా హనుమన్ తత్త్వతః కథయాద్య మే।
ఏతేన ఖలు జీవిష్యే భేషజే నాతురో యథా॥
మధురా మధురాలాపా కిమాహ మమ భామినీ।
మద్విహీనా వరారోహా హనుమాన్ కథయస్వ మే॥

సుందర 66 స 8 10 14 16 శ్లో

హనుమా। సీత పలికినవాక్యములను సవిస్తరముగ దెలుపుము మిగుల దాహముచే స్మృతి దప్పినవానికి నానీరు ప్రాణము పోయునట్లు ఆమె వాక్సుధారసము నన్ను పునర్జీవితుని గావించెను నీవు వర్ణించనరీతిగ నామె యింకొకనెల ప్రాణము బిగబట్టి జీవించియుండగలదేని ఆమె చిరంజీవియే। నేనామె విరహితుఁడనై యొకక్షణమైనను జీవింపఁజాలను ఆమె పలుకులు పరం వినిపింపుము వ్యాధిగ్రస్తుడు ఔషధముపై ఆధారపడునట్లు నేనామెపలుకు లాధారముగ జీవించెదను," అని వాపోయెను

శ్లో॥ కృతం హనుమతా కార్యం సుమహద్భువి దుష్కరమ్।
మనసాపి యదన్యేన న శక్యం ధరణీతలే॥

యుద్ధ 1 స 2 శ్లో

అంత నతఁడు వేరొకరు తన మనమున నూహింపనైనను వలనుకాని కార్యమును హనుమంతుడు సాకారమై ప్రత్యక్షముగ నెరవేర్చెనని హనుమంతుని ప్రశంసించెను

యుద్ధకాండమున ప్రఖ్యాతినపొందిన ప్రకరణ మొకటి కలదు అందు ఒక కార్యమున నియోగింపదగిన దూత లక్షణములను దెలుపు మూడుశ్లోకము లున్నవి. శ్రీరాముడు దూతలను మూడువర్గములుగ విభాగించెను అట్టి దూత లెవరు అగ్రో

తరుల ఉపద్రవయం దుపయోగించిన పదజాలము వాల్మీకికిది అనుగుణముగ దాని అర్థము తెలియజెప్పగ వ్యక్తపరుపజాలకున్నది కాని భావము స్పష్టముగనే యున్నది

శ్లో॥ యోహి భృత్యోనియుక్తః సన్ భర్త్రా కర్మణి దుష్కరే।
కుర్యాత్తదనురాగేణ తమాహుః పురుషోత్తమమ్॥
భృత్యస్తు యః పరంకార్యం న కుర్యాన్నృపతేః ప్రియమ్।
భృత్యో యుక్తః సమర్థశ్చ తమాహుర్మధ్యమం నరమ్॥
నియుక్తో నృపతేః కార్యం న కుర్యాద్యః సమాహితః
భృత్యోయుక్తః సమర్థశ్చ తమాహుః పురుషాధమమ్॥

యుద్ధ 1 స 8 10 శ్లో

తరువాతి వాక్యములను ఏ దూత స్వీకరించ ప్రఖ్యాతిచె దినది మన అనుభవమును దీనికి చేర్చి దాని భావము గ్రహింపవలెను దూతలలో తొలి రకమువారు తమ యజమాని యభిప్రాయమును స్పష్టముగ గ్రహించి దానిని నెరవేర్చుటయేగాక అతని ప్రయోజనమునకు అనుగుణముగ నుండు ఇతరకార్యములను కూడ నెరవేర్తురు వారు మేధావంతులై స్వామి భక్తిపరాయణులై యుందురు రెండవ వర్గమువారు యజమాను డాజ్ఞాపించినదానిని మాత్రమే చేయువారు అంత కెక్కువ తలపెట్టరు మూడవ వర్గమువారు పవిత్రమైన కర్తవ్యముగలిగియు దానిని నిర్వహింపజాలకపోవుటకు తెగినవారు హనుమంతుడు తొలివర్గమునకు చేరి అత్యధిక శ్లాఘాపాత్రుడాయెను శ్రీరాము డతనిని స్తుతించి నిన్ను ఉచితముగ సత్కరించుటకు నేను రిక్తహస్తముతో నుంటిని ఏమి చేయగలవాడ నని చింతించెను దాని ప్రఖ్యాతిచెందిన సూర్యవంశమున జనించిన రాజుమాతుడై తన సర్వస్వమును దానము గావించిన శ్రీరాము డిప్పుడు సుగ్రీవుని అతిథియై చేత కాసైన లేనివాడాయెను ప్రపంచమునందు మహాపురుషులు తమకు సంతోషము కలిగినచో తమ యొద్దగలట్టి ఐశ్వర్యమైనను పలమైనను కానుక గావించుచుందురు వారి కాగ్రహము కలిగినచో వారి పరాక్రమమును చూపుచుందురు వారి యాని మనకు సర్వథా అనుసరణీయము వారి యాగ్రహ మెల్లవేళల శాశ్వతము ప్రయత్నపూర్వముగా నుండువారు ఒక మహాయోగ్యుని సత్కరింపలేని దీ స్థితియం దుండినయెడల అతని పరితాపము వర్ణనాతీతముగ నుండును దీనికెట్లు ప్రఖ్యాతిచెందిన పారంపర్యముగూర్చి మీరు వినియుండలేదా? అత డెల్లవేళల ఇద్దరు మగ్గురు సేవకులను బంగారు వెండి

వానిములతో నిండిన వంటలతో తనయొద్ద సిద్ధముగ నుంచుకొని యుండెడువాడు అతడు, అపూర్వమైన విషయము గాంచినను అద్భుతమైనవిషయము నెవరైన ప్రదర్శించినను అసాధారణమైన జ్ఞానము జూపినను అట్టివారికి గొప్పబహుమాన మిచ్చెడివాడు ఇది గొప్పవారిలక్షణము. యోగ్యులగా నుండువారిలో చాలమంది తమకు సంతోషమును తృప్తియు కలిగించి వారిని తమచేతిలో ద్రవ్య మెక్కుడు లేకపోయినను సత్కరింపక యుండలేరు. శ్రీరాముడు తాను దీనుడనని యెంచి హనుమంతునితో —

శ్లో॥ ఇదంతు మమదీనస్య మనో భూయః ప్రకర్షతి ।
యదిహాస్య ప్రియాఖ్యాతు ర్నకుర్మి సదృశం ప్రియమ్ ॥
ఏషసర్వస్య భూతస్తు పరిష్వంగో హనూమతః ।
మయాకాల మిమం ప్రాప్య దత్తస్తు మహాత్మనః ॥

యుద్ధ 1 స 13 14 శ్లో

ఇట్టి సంతోషవార్త దెలిపిన వానిని తగినట్లుగ సత్కరించుటకు సాధ్యమేమియు లేదాయెను కావున నన్నే సమర్పించుకొందును ఇదిగో నా కౌగిలి అని పలికి యతనిని గాఢముగ నాలింగనము గావించుకొనెను. హనుమంతున కంతకన్న భాగ్యమేమిగావలెను? హనుమంతుడు తరించిపోయెను. అతనిజన్మ సార్థకమాయెను రామాయణమునందు ఆలింగనమునకు అంతటి అధికమైన విలు విచ్చిన యింకొక ప్రకరణము గలదు. అరణ్య కాండమున శ్రీరాముడు ఖరదూషణాదులను పదునాల్గువేల రక్కసులను సంహరించెను. ఆ తత్పూర్వ మతడు సీతా లక్ష్మణుల నొక బిలమునందుండ నియోగించియుండెను. సంహారానంతరము పర్ణశాలకు జేరుకొనిన సీతాదేవి యానందమునకు మేరలేకుండెను. ఆనంద ప్రముఖ వాల్మీకి యిట్లు వర్ణించెను

శ్లో॥ తం దృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహమ్ ।
బభూవ హృష్టా వైదేహీ భర్తారం పరిషస్వజే ॥

అరణ్య 30 స 39 40 శ్లో

కట్టు మర్యాద పెరిగిన నాగరిక కుటుంబములందు భర్త భార్యను నాలింగనము గావించుకొనుట పరిపాటి కాని భార్య భర్తనే నలుగురుముందుగ కౌగిలించుకొనుట కాదు. సీతాదేవి దానినంతయు మరచి తన భర్తను గాంచగనే ఆనందపార

కళ్యాణమున నతనిని గౌగలించెను. ఇది శత్రుఘ్నుడందువారు అనుభవించు అద్వైత సంతోషము.

రావణుడు సంహరింపబడి విభీషణుడు పట్టాభిషిక్తుడైన పిదప శ్రీరాముడా సంతోషకరమైనవార్తను సీతకెరింగింప హనుమంతుని నియోగించెను. సీత యా వార్త వినగనే హనుమా! ఈ ప్రియమైనవార్తను గొనివచ్చిన నిన్ను సత్కరింపఁ దగిన బహుమతి యేదియు నా దగ్గర లేదాయెను. ఈ సంతసమునకుఁ దగిన రతత వాహనంబులను త్రైలోక్యాధిపత్యము నిచ్చినను దానికి సరిగాదని తోచుచున్న దని పలికెను. ఆమె రాజకులము నందు పుట్టి పెరిగి రాజభోగము లనుభవించెను గావున శ్రేష్ఠమైన వస్తురూపముగనే యొసగి సంతోషింపదలంచెను.

మన మిక శ్రీరాముని పట్టాభిషేకఘట్టమును పరిశీలింతము. ఆ మహోత్సవ సమయమున సుగ్రీవాది వానరులు రాక్షసులలో విభీషణుడును వసిష్ఠాది మంత్రులు మొదలగువారందరు కొల్వుకూటమున జరిగిన యా వేడుకలు చక్కగ నలంకరింపబడిన శ్రీరాము డతిథులందరకును తమ తమ స్థానములకు తగిన యాసనంబుల నొసంగెను. అందు హనుమంతునిగూర్చిన ముచ్చటను పరిశీలింతము. రామాయణమున యుద్ధకాండాంతమునను ఉత్తరకాండమునందును రెండు ప్రస్తావన లున్నవి. అవి యొండొంటితో సంపూర్ణముగగాక ముఖ్యాంశములందు మాత్రమే సరిపడును. ఆ యుద్ధకాండమునందు శ్రీరాముడు హనుమంతున కేదియు బహుమతి యీయదాయెను. ఆతడు సీతకు రత్నములతో గూడుకొని చంద్రుని వలె ప్రకాశించు ముత్యాలహారము నొసంగెను. ఆమె దాని నొక క్షణకాలము ధరించి చెంతకు దీసి ఇది యెవనికిత్తునా? యని వానరులందరను కలయజూచి, పిదప శ్రీరామునివైపు పరమార్థముగ వీక్షించెను. శ్రీరాము డామె తలంపెరింగి యిట్లు పలికెను.

శ్లో॥ ప్రదేహి సుభగే హారం యస్య తుష్టాసి భామిని।
తేజో ధృతిర్యశో దాక్ష్యం సామర్థ్యం వినయో నయః॥
పౌరుషం విక్రమో బుద్ధిః యస్మిన్నేతాని నిత్యదా॥

యుద్ధ 131 స 81 82 శ్లో

జానకీ! ఏ పురుషుడు తన గుణములచేతను బలపరాక్రమములచేతను నీకు మెప్పు గొలిపెనో, యతని కా ముక్తాహారము నిమ్ము అని పలికెను. అనవిని యా హనుమం

తుదియందు మూర్తీభవించియున్నందున సీత దానిని హనుమంతునకు బహూకరించెను. ఉత్తరకాండము నందలి యొక్కవివరముతో వర్ణింపబడియున్నది. హనుమంతునకు మౌక్తికహారమేగాక వస్త్రాద్యలంకరణములను ఇయ్యబడినవి. ఇతరులందరును శ్రీరాముని సెలవుగైకొనిపోవగ హనుమంతుడు తనప్రేమ నిట్లు విజ్ఞాపించెను

శ్లో॥ స్నేహో మే పరమో రాజ౯ త్వయి తిష్ఠతు నిత్యదా।
భక్తిశ్చ నియతా వీర భావో నాన్యత్ర గచ్ఛతు॥
యావ ద్రామ కథా వీర చరిష్యతి మహీతలే।
తావచ్ఛరీరే వత్స్యన్తి ప్రాణామమ నసంశయః॥

ఉత్తర 40 స 16 18 శ్లో

దేవా! నీయెడ నాకు ప్రేమ యెన్నటికిని తరుగకుండునట్లును సర్వకాల సర్వావస్థలయందును నీ నామస్మరణ మేమరకుండునట్లును నీయం దనన్యమైన ప్రేమ భక్తి ప్రవర్తిల్లునట్లును ఈ మానవలోకమున నీపవిత్రమైన నామ మెంతవరకు వ్యాపించియుండునో అంతవరకు నేను జీవించియుండునట్లును నిరంతరము నీ పాదసేవకుడనై యుండునట్లును వరమిమ్ము అని ప్రార్థించెను. అంత శ్రీరాము డతనితో అట్లే యగుగాక! ప్రపంచమునందు రామాయణ మెంతకాలము వ్యాపించియుండునో అంతవరకు నీకీర్తి స్థిరముగ నిలిచియుండుగాక యని యనుగ్రహించెను

అంత నొక ఆశ్చర్యకరమైన ప్రకరణ మున్నది. శ్రీరాముడు హనుమంతునితో —

శ్లో॥ ఏకైకస్యోపకారస్య ప్రాణా౯ దాస్యామి తే కపే।
శేషస్యేహోపకారాణాం భవామ ఋణినో వయమ్॥

ఉత్తర 40 స 22 శ్లో

హనుమా! నీవు నాకు అత్యున్నతమైనసేవ లెన్నియో గావించియుంటివి. వానిలో నొకదానికే నా జీవితమంతయు ధారవోసిననే సరిపోదను అసంఖ్యాకమైన నీ సేవలకు నేను శాశ్వతముగ ఋణపడియుంటిని

శ్లో॥ మదంగే జీర్ణతాం యాతు యత్త్వయోపకృతం హరే।
నరః ప్రత్యుపకారార్థీ విపత్తి మభికాంక్షతి॥

ఉత్తర 40 స 23 శ్లో

ఇతరులు కష్టము ననుభవించునప్పుడు, ప్రతిఫలాపేక్షముగ సహాయము గావించుటయే సత్పురుషలక్షణము ప్రాణికోటికి ఇదియే ఉత్తమోత్తమమైన ధర్మము నీవు కష్టములందుండినపుడే నిస్వార్థ సహాయకుడనై యుండుచు కావున అమృతుడు నీకొక ప్రతిఫల మపేక్షించనేని, అట్లయిన అది సంభవింపవలె యునుగదా! ఓ పుత్ర రామా! నీవు నాకు గావించిన సహాయమునకు ప్రతిఫలమపే క్షించరాదు నేను ఎక్కువలో నుండి భయంకరమైన యుద్ధము గావించవలసి యుండెను నీవు వాలి నుంచియుద్ధరీతితో సహాయము గావించితివి నీకు ప్రతిఫల పేక్షతో సహాయము గావించియుండిన యెడల నేను నీకి ప్రతి గావింపగలనని, నీకు కీడు సంభవించి నేను విన్న దానినుండి రక్షింపబడియుందుము కావున నీవు గావించిన యుత్తమకార్య మను ప్రతిఫలాపేక్షముగ నాకొప్పింపుము, అది వచించెను లేక దీని కింకొక అర్థమును చెప్పుచున్నాను నీవు గావించిన ఉపకార కారమునకు నేను ప్రత్యుపకారము గావించలేను అందుకైనను మేలు చేయదలచిన వాడిగూడ ప్రత్యుపకారార్హి యగును

21 వ ఉపన్యాసము

సోదర సోదరీమణులారా!

హనుమంతుడు సీతాదేవిని లంకయం దన్వేషించునపుడు రాక్షసులు తన్ను గుర్తింపకుండుటకును సులభముగను శీఘ్రముగను సంచరించుటకు, పిల్లియంత రూపు ధరించెను. ఆతడు రావణ ప్రాసాదమంతయు వెదకి తుదకు అంతఃపురమును ప్రవేశించెను. అట తనకు చూడదగినదంతయు జూచెను. అచ్చటనున్న ఆ యువతీ తారకలలో వివిధ అంతస్థులవారిని అన్ని యవస్థలయందున్నవారిని, మధుపానమత్తులై యొడలెరుంగక నిద్రించువారిని గాంచెను. వారియందు మిగుల సౌందర్యవతియు, పట్టమహిషియునగు మందోదరి యాతని కంటబడెను. ఆమె రాచఠీవియునుగాంచి యాతడు ముగ్ధుడయి, ఆమెయే సీతయని యెంచి సంతోషభరితుడైనవాడై కొన్ని మర్కటచేష్టలు గావించెనని వాల్మీకి హాస్యరసము నొలికించెను. ఇది చాల ప్రసిద్ధమైన శ్లోకము.

శ్లో॥ ఆస్ఫోటయామాస చుచుంబ పుచ్ఛమ్
నన్ంద చిక్రీడ జగౌ జగామ
స్తంభానరోహ న్నిపపాత భూమౌ
నిదర్శయన్ స్వాం ప్రకృతిం కపీనామ్॥ సుందర 10 వ 54 శ్లో

అతడు తనవాలమును నేలపై రాచి, ముద్దిడుకొని, ఆనందమున గంతులు వేయుచు, స్తంభములెక్కి దూకుచు మెల్లగ బాడుచు నైజమగు జాతిస్వభావమును వెల్లడించెను. అతడు సద్గుణసంపన్నుడై యెంత ఔన్నత్యము నొందినను, వాల్మీకి అతని జాతిని మన కప్పుడప్పుడు స్మరింపజేయుచుండును. కాని, యతడు కేవలం వానరమాత్రుడు గాదనియు వేదవేదాంగములను క్షుణ్ణముగ అధ్యయనము గావించినవాడనియు నైతికశాస్త్ర పారంగతుడనియు, ఎరుగుదుము. పిదప నిద్రావస్థయందు అంతఃపురమందు వివస్త్రలై యున్న రాజపత్నులను గాంచినపుడు, తాను ధర్మహాని గావించె నని పరితాపమును బొందుట గమనింపగలము. అతడు తనలో "నే నిపు డేమి చేయవలెను? వీరిని గాంచుట నా కర్తవ్యమగునా?"

శ్లో॥ నిరీక్షమాణశ్చ తదా తాః స్త్రియః స మహాకపిః ।
జగామ మహతీం చింతాం ధర్మ సాధ్వస శంకితః ॥
పర దారావ రోధస్య ప్రసుప్తస్య నిరీక్షణమ్ ।
ఇదం ఖలు మమాత్యర్థం ధర్మలోపం కరిష్యతి ॥
నహిమే పరదారాణాం దృష్టి ర్విషయవ ర్తినీ ।
అయంచాత్ర మయాదృష్టః పరదార పరిగ్రహః ॥
సుందర 11 స 38 40 శ్లో

నేను నీతిశాస్త్రము నుల్లంఘించితిని నాకంత్రాక పస్త్రీల నైపరటి స్త్రీలందు పరదేశమునకు గొనివచ్చి పాపవుతాలోకనలు చేసినట్లు గావించెను ఇది నాకనుచితమైనకార్యము ' అని తలపోయు హనుమంతునకు పిదప యాలోచన స్ఫురించెను

శ్లో॥ కామం దృష్ట్వామయాసర్వా విశ్వస్తా రావణస్త్రియః ।
నహిమే మనసః కించి ద్వైకృత్య ముపపద్యతే ॥
మనోహిహేతుః సర్వేషా మింద్రియాణాం ప్రవ ర్తనే ।
శుభాశుభా స్వవస్థాసు తచ్చమే సువ్య వస్థితమ్ ॥
నా న్యత్రహి మయాశక్యా వైదేహీం పరిమార్గితుమ్ ।
స్త్రియోహిస్త్రీషు దృశ్యంతే సర్వదా పరిమార్గణే ॥
యస్య సత్త్వస్య యాయోని స్తస్యాం తత్పరి మృగ్యతే ।
నశక్యా ప్రమదా నష్టా మృగీషు పరిమార్గితుమ్ ॥
తదిదం మార్గితం తావ చ్ఛుద్ధేన మనసామయా ।
రావణాంతః పురం సర్వం దృశ్యతే నచ జానకీ ॥
కిం నుమాం వానరాః సర్వే గతం వక్ష్యంతి సంగతాః ।
గత్వా తత్ర త్వయావీర కిం కృతం తద్వద స్వనః ॥
అదృష్ట్వా కిం ప్రదాస్యామి తామహం జనకాత్మజామ్ ।
ధ్రువం ప్రాయ ముపైష్యన్తి కాలస్య వ్యతివ ర్తనే ॥
సుందర 11 స స 42 46 శ్లో 12 స స 7 8 శ్లో

నేను రావణుని స్త్రీలనందరి గాంచితిని నామనస్సు ఇంతమాత్రమున చలించినది గాదు మేలుకీడులయెడ ఇంద్రియములను ప్రవర్తింపజేయునది మనస్సు అట్టి

మనస్సు నా యధీనమందే యున్నది. కావున నేరమేమియు లేదు. అదియునుగాక ఆమె స్త్రీలయందుగాక మరెచ్చట నుండును? ఏజాతివస్తువు ఆజాతియందే వెదక తగును. స్త్రీని జింకలమందలో వెదకఁదగునా? నేను విశుద్ధ హృదయమున చక్కగ వెదకితిని. కాని నా ప్రయత్నము వ్యర్థమాయెను. ఏమి చేయుదును? తిరిగిపోయినయెడల వానరులు నీవేమి చేసినావని ప్రశ్నింతురు. నే నేమని ప్రత్యుత్తర మీయ గలను? గరుడు దాటినందున ప్రాయోపవేశము గావించి నా జీవిత మును చాలించెదను. అని యొకతఱి ఆలోచించెను. అంత వేరొక ఆలోచన స్ఫురింప నతడు రావణు ప్రాసాదమున నలుమూలల మరల వెదకదొడంగెను. అందతడు గాలి వెలి ప్రవేశము నాలుగంగుళముల మేరయైనను లేదాయెను. అంత నతని కింకొక యాలోచన పుట్టెను.

శ్లో॥ అనిర్వేదః శ్రియోమూలం అనిర్వేదః పరం సుఖమ్ ।
అనిర్వేదో హి సతతం సర్వార్థేషు ప్రవర్తకః ॥
కరోతి సఫలం జంతోః కర్మ యత్తత్కరోతి సః ।
తస్మాదనిర్వేదకృతం యత్నం చేష్టేఽహముత్తమమ్ ॥

సుందర 12 వ స 10 11 శ్లో

నేటి ఓరాకాలెందరాదు. ఇంతవరకు వెదకని ప్రదేశములను మరల గాలిం చెదను మా వృత్తాంతము గావింతును జయాశను వీడరాదు. అనంతరమున సుందర కాండమునందు 13 వ సర్గయంతయు నతని వ్యగ్రతను ఆలోచనలతో నిండియున్నది. ఈ యుపన్యాసాంతమున నేను దాని సారాంశమును వెల్లడించెదను. అంత హనుమంతుడు అశోకవనము ప్రవేశించి సీతను గాంచి శ్రీరాముడామె సౌందర్యమును శుభలక్షణములను సంపూర్ణముగ వివరించియుండినందున కొంచెమైనను తడవుకాలము లేక ఆమెయే సీతయని నిశ్చయించెను. త్రిలోకములందును సర్వోత్కృష్టములు సాత్త్వికములు విశేషములగు వాయువాహనుడైన ఆమె యీ వనము మునందున్న దైన్యస్థితిని జూచి త్రిలోకములను బాగుగ నెరింగిన హనుమంతుడు చేసిన విలాపించినదియు వాల్మీకి యిట్లు వర్ణించెను.

శ్లో॥ ప్రణష్టాపి సతీ యస్య మనసో న ప్రణశ్యతి ॥
ఇయం సా యత్కృతే రామశ్చతుర్భిః పరితప్యతే ।
కారుణ్యేనానృశంస్యేన శోకేన మదనేన చ ॥

స్త్రీ ప్రణష్టేతి కారుణ్యా దాశ్రితేత్యానృశంస్యతః ।
పత్నీ నష్టేతి శోకేన ప్రియేతి మదనేన చ ॥

సుందర 15 వ స 50 శ్లో

శ్రీరాముడు కోల్పోయిన సీత ఈమెయే. అత డామెను గానకను తన మానసమును హృదయమున నేమెయుండెనో పలువిధములగు బాధల ననుభవించు చుండెనని పలికెను. శ్రీరామున కామెయెడల చతుర్విధములగు భావము లుండెను. అవి యాతనిని క్రుంగదీయుచుండెనని వాల్మీకి చెప్పెను. అవి బహుళః బాల అసాధారణముగ నున్నవి. అవి శ్రీరాముని మనమును మండెనని యెట్లు వచింపగల మని? సీతాదేవి హరింపబడెను. ఆమె యతనిపై యాధారపడి అతనినే విశ్వసించి అతని సంరక్షకత్వక్రింద నుండెను. మరియు నామె యతని భార్యయు ప్రాణ ప్రియయునై యుండెను. కావున శ్రీరాముడు సత్ప్రార్థనుడై బాల బాధపడు చుండెను. అతనిదుఃఖము భరింపరానిదై అరాటముగ రెట్టించెను. కావున నతడు చతుర్విధ దుఃఖము వేదనలచే క్రుంగుచుండెనని హనుమంతుడు పలికెను.

శ్లో॥ దుష్కరం కృతవాన్ రామో హీనో యదనయా ప్రభుః ।
ధారయత్యాత్మనో దేహం న శోకేనావసీదతి ॥

సుందర 15 వ స 53 శ్లో

ఇది బాల మనోహరమైన శ్లోకము. శ్రీరాముడు బాల కఠినహృదయుడు. అత డసాధ్య దురావహమైన కార్యమును గావించియుండెను. ఈమె వెడబాసియు నత డింతవు జీవించియుండెను. అతనిహృదయము పాషాణమై యుండవలెను.

శ్లో॥ తుల్యశీల వయోవృత్తాం తుల్యాభిజన లక్షణామ్ ।
రాఘవోఽర్హతి వైదేహీం తం చేయ మసితేక్షణా ॥
యది రామః సముద్రాంతాం మేదినీం పరివర్తయేత్ ।
అస్యాః కృతే జగచ్చాపి యుక్తమిత్యేవ మే మతిః ॥
రాజ్యం వా త్రిషు లోకేషు సీతా వా జనకాత్మజా ।
త్రైలోక్యరాజ్యం సకలం సీతాయా నాప్నుయాత్ కలామ్ ॥

సుందర 16 వ స 5 13,14 శ్లో

హనుమంతుడు తనలో నిట్లు తలంప నారంభించెను. శీల వయో వృత్తము లందు సీతారాము లన్యోన్యమెంతయు తగియుండిరి. వారి వంశములును సదృశే

ఆ దాంపత్యము దివ్యమైనది అట్టి నాయికామణియైన సీతాదేవిని గోర్పోయి యత ద్గ్రహణమున సాగరము నింకించినను బ్రహ్మాండమును సర్వనాశము గావించినను నదేమియు వతికయము కాజాలదు ఆమెను మరల బడయుటకు అత దేమిగావించి నను సమర్థమే యగును ఆమె నొకవైపునను త్రైలోకాధిపత్యము నొక వైపునను నుంచినయెడల త్రైలోకాధిపత్య మామెకళ నొకదానికి సరితూగజాలదు

అంత రాముడు తకోళవచనము ప్రోత్సింపగ హనుమంతు డప్పుడు జరిగిన ఘోరమైన చూదృశ్యమునుగాంచి భరింపరాని మనోవ్యధ నొందెను అంత్యమునం దెల్లను నెదలిపోయినపిదప రాక్షసస్త్రీలు నిద్రించుచుండినటులుండ హనుమంతుడు సీతాదేవితో మాటాడ నిర్ణయించుకొని కోసలదేశమందుండు వ్యవహారభాషలో మాటాడ నెంచెను అటుగాక సంస్కృతమున మాటాడినయెడల నామె రావణుడు మారువేషమున వచ్చెనని భ్రమించును కావున నామె కొరకసకుండ నత డామె మాతృభాషయందే మాటాడ నెంచెను అంత నతడు చాల వివేకముతోడను దూర దృష్టితోడను యాలోచించి తానామెయెదుట హఠాత్తుగ కనుపడగూడదనియు శ్రీరాముడే యామెకు సర్వస్వమైనందున అతనినిగూర్చియు అతని వంశమును గూర్చియు వినుట ప్రశంసించినయెడల నామె కింపుగ నుండుననియు తలంచి శ్రీరాముని కీర్తించెను కాని యామె కింకను సంశయ నివృత్తి గ్రహించి తా నుండు వృక్షాగ్రమునుండి క్రిందకు దిగి ఆమె సీతాదేవియేయని స్పష్టముగ తెలిసి యు సుదీర్ఘముగ నామెను ప్రశ్నింపదొడగెను

శ్లో॥ రోదనాదతి నిశ్వాసాత్ భూమి సంస్పర్శనాదపి
తత్వాం దేవి మహం మన్యే రాజ్ఞ స్సంజ్ఞావధారణాత్ ॥
సుందర 33 వ స 10 11 శ్లో

దేవీ నీ వెవ్వతెవు ? నీవు దుఃఖించుచున్నందునను నిట్టూర్పు లందుటవల నను నీపాదములు భూమిని స్పృశించుచున్నందునను దేవతాస్త్రీవి గావని యెంచె దను నీవు రామనామస్మరణ గావించుచున్నందున సీతాదేవివనియె తలంచెదను నాయూహ సరియైనదని విశ్వసించెదను అని పలికెను అంత నామె తన స్వీయ వృత్తాంత మెరిగించి అంత్యమున నిట్లు పలికెను

శ్లో॥ ద్వౌమాసౌ తేన మే కాలో జీవితానుగ్రహః కృతః ।
ఊర్ధ్వం ద్వాభ్యాంతు మాసాభ్యాం తత స్త్యక్ష్యామి జీవితమ్ ॥
సుందర 33 వ స 31 32 శ్లో

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఇతీవ దేవీ వచనం మహార్థమ్
తం వానరేంద్రం మధురార్థ ముక్త్వా
శ్రోతుం పునస్తస్య వచోభిరామమ్।
రామార్థయుక్తం విరరామ రామా॥ సుందర 36 స 30 31 శ్లో

నా హృదయాధినాథుడైన శ్రీరామునికి ప్రపంచమున నాయంత ప్రియమైన ప్రాణి మరెవ్వరును లేరు అతనికి కన్నతల్లికన్నను తండ్రికన్నను సోదరుల కన్నను నాపై ప్రేమ మెండు నేను శ్రీరాముని వార్త వినుచున్నంతవరకే జీవించియుండును అని పలికెను వాల్మీకి చాల వివేకముతో రామనామస్మరణ నాలుగు పర్యాయములు గావించెను ఆ శ హనుమంతుడు చాల మృదువుగ వీటికి ప్రత్యుత్తర మిచ్చెను అతడు రామ లక్ష్మణుల నుద్దేశించి మాటాడినపుడెల్ల శిరసా నమస్కరించును అతడు పలికిన శ్లోకములు చాల మనోహరములైనవి అతడు సీతాదేవితో

శ్లో॥ తవాదర్శనజే నార్యే శోకేన స పరిప్లుతః।
న శర్మ లభతే రామః సింహార్దిత ఇవ ద్విపః॥
మలయేన చ వింధ్యేన మేరుణా మందరేణ చ।
దర్దురేణ చ తే దేవి శపే మూలఫలేన చ॥
యథా సునయనం వల్గు బింబోష్ఠం చారుకుండలమ్।
ముఖం ద్రక్ష్యసి రామస్య పూర్ణచంద్ర మివోదితమ్॥
క్షిప్రం ద్రక్ష్యసి వైదేహి రామం ప్రస్రవణే గిరౌ।
శతక్రతు మివాసీనం నాక పృష్ఠస్య మూర్ధని॥
న మాంసం రాఘవో భుంక్తే న చాపి మధు సేవతే।
వన్యం సువిహితం నిత్యం భక్త మశ్నాతి పంచమమ్॥
నైవ దంశా న్న మశకా న్న కీటా న్న సరీసృపాన్।
రాఘవోపనయే ద్గాత్రా త్త్వద్గతే నాంతరాత్మనా॥
నిత్యం ధ్యానపరో రామో నిత్యం శోకపరాయణః।
నాన్య చ్చింతయతే కించి త్స తు కామవశం గతః॥

[illegible]
[illegible]

[illegible]
[illegible]

[illegible]
[illegible]

[illegible]
[illegible]

[illegible]

[illegible]

[illegible]

గింపఁబడదని హనుమంతుఁడు పలికెను. శ్రీరాము డెల్లవేళల నామెనే తలంచుచు నామెకై శోకించుచు నామెను మరల బడయుటకు చాల ప్రయత్నములు చేయుచుండె నని విని సీతాదేవి తన హృదయమున హర్షించెను. ఆమెముఖము శరత్కాల చంద్రునివలె ప్రకాశించెనని వాల్మీకి వర్ణించియున్నాడు.

ఇక నే నాంగ్లీకరించిన ఈ హనుమంతుని సుదీర్ఘమైన స్వగతభాషణమును మీకు చదివి వినిపించెదను. సుందరకాండమునందు హనుమంతు డాలోచనా పరంపర యందు నిమగ్నుఁడగుటను వాల్మీకి అత్యద్భుతముగ వర్ణించెను. దానిని సంపూర్ణముగ మెచ్చుకొనుటకు, మనము హనుమంతునితో తాదాత్మ్యము నొందవలెను. అతఁడు సంపూర్ణముగ నిమగ్నుఁడై యుక్తాయుక్తముగ నొకటి యాలోచించుచు పిదప వేరొక ఆలోచనకు తరలుచుండును. అది చాల మనోరంజకముగ నుండును. నేను భిన్నప్రకరణ ముల నుండి వేరుకొంటిని. అందులో నీ క్రింది ప్రకరణము పదమూఁడవసర్గలోనిది —

హనుమంతుఁడు పుష్పకవిమానమును విడిచి కోటప్రాకారము పైనుండి యొకసారి తనలో విచారించెను. నా ప్రయత్నమంతయు వ్యర్థముగ నిష్ఫలమాయెను. ప్రతిచోటను వెదకితిని. ఎడారులు చెరువులు జలాశయములు నదులు కాలువలు నదీతీరములు కోటలు దుర్గములు అంగళ్ళు రణస్థలములు వీనిలో నొక్కటియును వదలివేయలేదు. సీతాదేవి నిర్బంధింపబడియున్నదని సంపాతి చెప్పిన దీ పట్టణము నందే. అయోనిజయై జన్మించి బ్రహ్మవిదుడైన జనకునింట పెరిగి ప్రఖ్యాతిగాంచిన ఇక్ష్వాకువంశమును మెట్టిన యామె నైరాశ్యమున రావణునకు లోనై వశపడుట సంభవమా? శ్రీరాముని బాణములు వెంబడించునను భయముచే రావణు డామెను క్రింద జారవిడిచెనా? ఉత్తుంగతరంగాభీల సాగరమును గాంచి భయముచే నామె మరణించెనా? ఒకవేళ రావణు నాకాశగమనవేగమును సహింపలేక దారుణమైన బాహుపీడనమును సౌకుమార్యశాలిని ప్రాణములు బాసెనో? తన శీలమును కాపాడు ప్రయత్నమున ప్రతిఘటించుటవలన నతఁడు నామె నాగ్రహమున వధించెనో ఎవ రెరుంగుదురు? అతఁడు గాకపోయినను అంతఃపురమునగల యువతి రాక్షసస్త్రీ లామె నమాయకురాలని భక్షించిరో? పూర్ణచంద్రముఖుడును పద్మపత్రాయతాక్షుడును నగు శ్రీరాముని ధ్యానించుకొనుచు నామె స్వర్గలోకమేగెనో? ఆమె పరలోకమున కేగుచు రామా లక్ష్మణా అయోధ్యా యని దీనముగ నరచెనో? ఒకవేళ పంజరమున చిలుకవలె చెరసాల యందు బంధింపబడి రామా రామా యని యరచుచు జీవించియున్నదో? ఆమె

అప్రతిహతుడైన రక్కసుని చేతం బడవలసినదేనా ? ఆతురముగా వచ్చిన నాపై భర్తను ఆమె కానరాదనియో దండియుంచబడినదనియో మరణించెననియో నేనేమని సమాధానమీయవలెను ? అది వాడు కచ్చితముగ తెలియదు గావున నేనేమని చెప్ప వలెను ? సమాధానము చెప్పినను చెప్పకున్నను యుక్తముకాదని తోచుచున్నది నేను కిష్కింధకు మరలిపోయి నా సాగరలంఘనమును లంకానందర్శనమును తెలియ జేసి సీతాదేవిని గాంచనైతినని అంగీకరించినయెడల సుగ్రీవుడును వానరసోదరు లును నన్నేమని భావింతురు ? సీతాదేవిని గాంచనైతినను దారుణవార్తను వినిన తోడనే శ్రీరాము డసువులబాయును. ఆత డావల నొకక్షణమైనను జీవింపనోపడు సున్నితమైన హృదయముగలవాడును సోదరునం దనురక్తుడును నగు లక్ష్మణుడును వెంటనే మరణించును ఆ సోదరయుగ్మము గతించుట వినినంతనే భరతుడు ప్రాణ ముల విడగలడు భరతుని పాటుగాంచి శత్రుఘ్నుడు జీవము దాల్చడు వారి తల్లు లగు కౌసల్య కైక సుమిత్రలు వారి ననుసరింతురు ప్లవగాధిపుడైన సుగ్రీవుడు శ్రీరాముడు తనకు గావించిన మహోపకారమును దానికి తాను గావింపవలసిన మరు మేలును స్మరించి యీ యుపద్రవమును భరింపజాలక ప్రాణములను విడగలడు దుఃఖోపహతయు తపస్వినియు దీనయు నగు రుమ ఆకస్మికముగ సంభవించిన భర్తృ శోకమున సంతత్వము నొందగలదు వాలి వియోగదుఃఖముచేత సంపూర్ణముగ స్వస్థత నొందని దౌర్భాగ్యురాలైన తార వెంటనే మరణించును అనాథుడగు నంగ దుడు తలిదండ్రులను పినతండ్రియు గతించినపిమ్మట నెట్లు జీవింపగలడు ? దాన మానావమానాదులచే సుగ్రీవునిచే రక్షింపబడిన వానరులు అతడు లేని తమ నిస్సహా యతమూలంబడి ముష్టిఘాతములచే తలలు మోదుకొని మరణింతురు వారికమీదట వన గుహాదులయందుజేరి వినోదముగ క్రీడింపరు అమాత్యప్రేరితులై వారు దార పుత్రాదుల తోడ పర్వతశిఖరములనుండి దూకియో విషము గ్రోలియో ఉరితోసికొనియో ప్రజ్వ లించుచున్న అగ్నిం బ్రవేశించియో ప్రాయోపవేశముగావించియో శస్త్రముచే కంఠము నుత్తరించుకొనియో పదులు సందలు వేలుగా మరణింతురు నా తిరుగుప్రయాణము వలన అయోధ్య రాజ్యకుటుంబమును వానరజాతి సమూలముగను వినాశ మొంద గలదు సీతాదేవిని గాంచక కిష్కింధ కెట్లేగగలను ? సుగ్రీవుని మోమెట్లు చూడ గలను ? నేనిచ్చటనే యుండినయెడల ధర్మాత్ములును మహారథులు నగు నా సోదర యుగ్మమును వానరసోదరులును ఆశతో నా రాకకై నిరీక్షించుచు జీవించియుందురు భగ్నమనోరథుడనగుటచే నేను వానప్రస్థుడనై వృక్షచ్ఛాయల వాసముండి చేతకో నోటికో రాలిన ఫలాదులచే జీవించుటయే యుత్తమము లేక సాగరతీరమున వృక్ష

గుల్మ లతా ప్రదేశమున దాగిపేర్చి యీ శరీరము నగ్ని కాహుతి గావించెద లేక కదలక కూర్చుండి, క్రూర మృగపక్ష్యాదులకు నా శరీర మెరగావించెద కాని నేనీ ప్రబల ప్రయత్నము లెందుకు చేయవలెను ? అంత్యదశయందున్న నాయట్టివాడు నీటమునిగి ప్రాణము వీడదగునని మహర్షులు యూగించియుండలేదా ?

కాదేయి ఆగంతుకము శాస్త్రోక్తముగ నుండెను యశస్సును గడించువాని యువీక్షించును కాని సీతాదేవిజాడ తెలియకయే అది నిరాశాదైన్యముతో గడచిపోవుచున్నది

నేనెంత తెలివిమాలినవాడను ! నిరాశకు తావొసంగినయెడల చాల అనర్థములు సంభవించును బ్రతికియుండిన శుభములు బడయగలము కాన ప్రాణత్యాగము కావింపక జీవించియుందును అదియే జయమూలము

నా ధైర్యపరాక్రమములు లేమైనవి ? మహాబలుడగు నీ రావణుని సంహరింతెదను సీతాదేవి సంహరింపబడియుండినయెడల ప్రతీకారము చేయవలసియుందును లేక యతనిని పట్టి బంధించి యీ వార్ధిమీదుగ నీడ్చుకొనిపోయి శ్రీరామున కప్పగించెదను అది యగ్నిదేవునకు పశుబలి యిచ్చినట్లగును

కాని ఈ లోకనాయకుడు కాని యాలోచనలను దుర్నిమిత్తములను నెందు కెరమియకరలెను ! నేటంతను సీతాదేవికొరకు కార్యసిద్ధి నొందువరకు అన్వేషింపవలసియున్నది కలవరపడిన నామనస్సున కింకొక యూహ స్ఫురించుచున్నది సీతాదేవి యిచ్చట నున్నదని సంపాతి అభయమిచ్చియుండెను మేము కిష్కింధకేగి శ్రీరాముని గొనివచ్చియుండినయెడల నతడు బాహుబలముల తన పరాక్రమమును జూపియుండును కాని ఆమె యిచ్చట నుండనియెడల నతడు తన క్రోధాగ్నిచే నీ వానరుల భస్మము గావించియుండును కాన నేనిచ్చటనేయుండి నియమితాహారినై జితేంద్రియుండనై తపశ్శక్తిచే కాలము గడపుదునేని ఏకైకమార్గము అట్లైన యెడల నావలన నీ వానరజాతి నశించిపోకుండును

అదిగో ! విశాలవృక్షయుక్తమగు అశోకవనము. నేనింతవరకు దానిని వెదకిన వాడగాను కాన బయలుదేరి కదలెదను ఈ యాలోచన మాకు ప్రయత్నమున కుత్సాహము గలిగించుచున్నది నేను వసురుద్రాదిత్యులకును అశ్వినీదేవతలకును నమస్కరించి ఈ సాహసకార్యమున కుపక్రమించెదను రక్కసులెవరైన నన్నాటంకపరచినచో వారిని తుదముట్టించెదను అంత నేను సీతాదేవిని గాంచి దేవతలు తన

స్వకీ తపఃఫలము నందజేయునట్లు ఆమెను శ్రీరాముని కర్పించెదను, అని త
ఆత యాశ నిమిషముపాటాలోచించి శేది, సీతా రామ లక్ష్మణులారా! మీకు సాష్టా
ఘంశప్రణామములు రుద్రేంద్ర యమ వాయు చంద్రాగ్ని మరుత్తులారా! [illegible]
ప్రణామములు సుగ్రీవా! నేను నిన్ను మరువజాలను నన్నాశీర్వదింపుము
మహానుభావుల ఆశీర్వాదములతో నేను బాగుగ కాపాడిన ఈ యశోకవనము
ప్రవేశించుచుంటిని చాతంద్రి హాయి నేర్పడు మెల్లగ వీచుచుండెను శ్రీరాము
త్రపై రావణుకంట బడకుండుటకై నేటి హ్రస్వరూపము ధరించితిని. శ్రీరామ
నాడు సీతాదేవిని చక్కగ వర్ణించియుండెను నాయామెను గాంచినయెడల తెలి
సుకొనగలుగుదును ఆమె చంద్రమండలమునకున్ను కించిదున్నతవాసికల
పాండురదంతములును పద్మదళాయతాక్షములును. చిరునగవుచే నెంతయు శోభ
మానముగ ప్రకాశించుచుండును నాకామెను గాంచు భాగ్యమబ్బునా! శీఘ్ర
శూరుడునైన ఆ రాత్రించరుడామెను మాయవేషముతో మోసగించి బలాత్కా
ముగ గొనివచ్చి యిచ్చట దాచియుంచెను దేదీప్యమానముగ ప్రకాశించు నాదే
వా తిన్నుండ కటపటీక గాంచగలనా!

అటుపిమ్మట గూడిక యనుమానములు రూపరేఖలు చెల్పినట్లు అద్భుతను
వర్ణించబడిన సీతాక ప్రకరణము సుందరకాండమునందు కలుప్తింపను

హనుమంతుడు రక్కసులు తన్ను నాశము గావింపనెంచి తగిల్చిన యగ్
తోకచే వారినగరము సర్వనాశనముగావించి తనచేతను తానే ఆశ్చర్యచకితుడాయె
అతడంతట తన వాలాగ్నిని సాగరమునందు చల్లార్చ వేగెను

హనుమంతుడు లంకను భస్మము గావించినపిదప దాని సర్వవసామును
తప్పనిసరిగా నాలోచింపక పిదపదాయెను. ఆరంభమున ఆతని కది తోచినది కాదు

శ్లో॥ తత్ర దేవాః సగంధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః।
దృష్ట్వా లంకాం ప్రదగ్ధాం తాం విస్మయం పరమం గతాః॥

సుందర 54 వ స 60 శ్లో

లంకాదహనముగాంచి దేవతలు ఆశ్చర్యచకితులైరని వర్ణించెనేగాని పం
పించి ఏని వాల్మీకి వచింపడాయెను వారట్లు గావించియుండినయెడల వారి కది అ
ర్థమై యుండెడిది

శ్లో॥ తస్యాభూత్సుమహాంస్త్రాసః కుత్సా చాత్మన్యజాయత।
లంకాంప్రదహతా కర్మ కింస్వితగ్కృత మిదం మయా॥
సుందర ౫౫ వ స ౩ శ్లో

హనుమంతుడు వెనుదిరిగి తాను గావించిన సర్వనాశనమును గాంచినంతనే అతని హృదయము నొక భీతి యావేశించెను దానితో నతడు తన్నే గర్హించుకొనెను మానవుడు కామక్రోధ ద్వేషములకు లోనైనయెడల నతడు చాల వింతగ మాటాడి వింతయాలోచనలకు గడంగును మహాత్ములుగానుండువారు క్రోధముచే తమ యొక్క హృదయము కలుషితమై క్రుంగిపోవునెడల తమ యాత్మశక్తిని వినియోగించి వేదాంతజ్ఞానమును పురస్కరించుకొని దానిని జయింతురు వేనాని గావించియుండవలసినది క్రుద్ధుడగునవాడు చేయని యపరాధమే యుండదు అతడు క్రోధమునకు లోనైనచో తన తలిదండ్రులనైనను గురువునైనను హత్య గావించును పెద్దలను అవమానించును దూషించును అతనికి వాచ్యావాచ్య వివేకముండదు చేతలందును మంచిచెడ్డల విధినిషేధములుండవు అతడు చేయరాని పని దూషణయు నుండదు సర్పము తన కుబుసమును విడుచునట్లు మానవుడు క్రోధము ప్రజ్వలించునప్పుడు క్షమచే దాని విడిచిపెట్టవలెను అతడే మానవుడని చెప్పబడును ఆలోచనాపరుడనై యింతవరకు ముందు గుణ నేను తెలివిమాలినవాడను ఆలోచనారహితుడను మహాపాపిని స్వామి ద్రోహిని లంకయంతయు దగ్ధమైయుండినయెడల సీతాదేవియు దానిలో దగ్ధమైయుండును నా స్వామికార్యమును చెరచితిని సీతాదేవి క్షేమమే నా యుద్యమమున్నదియో అయ్యది వ్యర్థమైయుండెను అయినను లంకయంతయు దగ్ధమగుచుండ నేనామెను రక్షింపనైతిని అగ్నిని రగుల్చుట చాల సులభము కాని ఆగ్రహమే మూలక్షయము గావించితిని సీతాదేవి దగ్ధమైయుండుట నిశ్చయము అట్లయినచో వెలితిలేక లంక సంపూర్ణముగ భస్మమాయెను నా యజ్ఞానతవలన నీ ఘోరమహోపద్రవము సంభవించినందున వేసారి ప్రాణముల విడుట యుక్తము అగ్నిలో దూకుదునా? బడబానలము జొత్తునా? సాగర జంతువుల కప్పగింతునా? సుగ్రీవ వానరసోదరుల ముఖ మెట్లు చూడగలను? వారి కిష్టమైన యామెను భస్మముగావించి ఆ వీరయుగ్మమును ఎట్లు గాంచగలను? కామక్రోధములకులోనై నా చపలత్వముచే ముల్లోకములను వేదనింపు కలిగించితి నేనామెను సుకరముగ రక్షింపగలిగియు రజోగుణప్రభావమున వధ గావిం

నైతిని ఆమె మరణవార్త విని యా సోదరులు ప్రాణము విడగలరు సుగ్రీవ సబాంధవులై వారి ననుసరింతురు ఆ వార్త భ్రాతృవత్సలుడైన భరతుని విగతజీవిని చేయగలదు ధర్మాత్ముడైన శత్రుఘ్నుడెట్లు ప్రాణముతో నుండగలడు? ఇక్ష్వాకువంశమీవిధముగ నంతమొందుచు ప్రజానీకము నయము శోకసంతాపములను బొందుచుండ అదిహేతువగు అధర్మమున్ జేసిన పాపకర్ముడనై నేను లోకవినాశకంతయు మూలకారణమగుదును

ఈవిధమైన విచార మతని మనస్సును బాధించుచుండ బాహ్యజ్ఞానము లనుకూలముగా నుండెను అంతరాత్మ యది యథార్థముగ గోచరించుచుండెను కాని యతడు దానిని గమనించడాయెను ఇపుడు అతనికి క్రొత్తయాలోచన స్ఫురించెను

అంతటి ఘోర మెన్నటికిని సంభవింపదు మహాపతివ్రతయగు నామె ఆమె పాతివ్రత్యమే రక్షించును ఆమె అభ్యుదయమును బొందుచున్నది కావున నా మరణించియుండదు అగ్నిని వేరొక అగ్ని దహింపజాలదు మహాధర్మాత్ముడైన వాని భార్యయు తన పాతివ్రత్యమహిమచే రక్షింపబడునదియు నగు నామె నెట్లు దహింపగలడు? యథార్థముగ శ్రీరాముని ప్రభావమువలనను సీతాదేవి నిష్కళంకమైన పాతివ్రత్యమువలనను అగ్ని నా కాపద కలిగింపడాయెను భరత లక్ష్మణ శత్రుఘ్నుల పాలిటి దేవతయు శ్రీరాముని యర్ధాంగియు నగు నామెను కీడు సకిపి దహింపదు. సర్వమును దహింపగల అగ్నిదేవుడు నే నామెనేమియుం జేయున్నకారమున నా పుచ్ఛమును గాల్పలేకపోయెను ఆమె నెట్లు స్పృశింపగలడు? సత్యసంధుడై శ్రీరాముని కార్యార్థినై వెంటనే మైనాకుడు సాగరమధ్యమున నా కాతిథ్యమిచ్చె నట్టి శ్రీరాముని భార్యయగు నామె తన పాతివ్రత్యమహిమచే అగ్నినే దహింపగలదు అదిగో! వినుడు! ఎవరో చారణ మహర్షుల ఆకసమున మాట్లాడుచుండిరి రాక్షసనిలయమగు లంక గోపుర ప్రాకార తోరణయుతముగ నంతయు భస్మమైనది జానకీదేవిమాత్రమే క్షేమముగ నున్నది మాకెంతో సంతసముగను ఆశ్చర్యకరముగను నున్నది భగవంతునకు సహస్రప్రణామము లర్పించుచుంటి మని వారు పలుకుట విని హనుమంతుడు తన సంతోషము నాపజాలకపోయెను

శ్లో॥ తతః కపిః ప్రాప్త మనోరథార్థః।
తామక్షతాం రాజసుతాం విదిత్వా।

ప్రత్యక్ష తప్తాం షవరేవ దృష్ట్వా।
ప్రతి ప్రయాణాయ మతిం చ కార॥

కిష్కింధ ౬౬ వ వ ౩౧ శ్లో

హనుమంతుడు ప్రాప్తమనోరథుడై జానకీదేవి క్షేమముగ నున్నదని విని హృదయాహ్లాదమున ఆమెను మరల దర్శించి తిరుగుప్రయాణమునకు నిశ్చయించు కొనెను

సీతాదేవి మహాపూర్వకముగ నగ్నిదేవుని ప్రార్థించినకారణమున త కు కొంతవరకు క్షేమము కలిగినదని హనుమ తుడు క్రమముగనే తెలిసికొనగలిగెను అది సుందరకాండమున ఏబదియాఱవ సర్గయందు నాలుగు శ్లోకములలో చెప్పబడి యున్నది

22 వ ఉపన్యాసము

సోదర సోదరీమణులారా!

మన మిప్పుడు రామాయణమునందు రెండవ గొప్పనాయకుడగు రావణునిగూర్చి చర్చింతము. అతడు కథానాయకుడగు శ్రీరామునకు కేవలం భిన్నప్రవృత్తి వాడు. అతనికి సరియైన శుద్ధి ఘనతయు కౌశల్యమును విభిన్నలక్షణములు ఈ యెల్లప్పుడును కలిసియుండవు. కొందరియందవి యెక్కువపాళ్ళలో కలిసియుండును. అవి మానవున కెంతయు నవసరమైనవని దృష్టాంతమునకును, సాధనకును చారిత్రక ప్రమాణమునందును ఘనతయు కౌశల్యమును రెండును పెంపొందించినవారే లోకసంరక్షకులను ప్రవర్తకులునై యుండిరి. కాని అట్టివారు చాల కొద్దిమందియే కలరు. రావణుడు, ఘనతయు కౌశల్యమును కలిసియుండని తరగతికి చెందినవాడు. కాని మనకు ప్రత్యేకమైన ఆకర్షణ గలది. యథార్థముగ నది మానవ మనస్సులందు వ్యామోహమును గలిగించి దుర్మార్గములకు వానిని గావించును. అమెరికాదేశమందు భయంకరమయిన నవలలను అపరాధములను వివరించు కథలను విపరీతముగ పఠించువారికి జలదరింపు కలుగును. అపరాధమునైనను అతిక్రమణమును గావించినయెడల అవి మానవ మానస మాకర్షించి వానికి బానిసగావించును. యథార్థముగ చలనచిత్ర వ్యాప్తివలన కలిగిన ఘోరమైన దుష్ఫలితములలో ఎయ్యొకటి. కాల్పులు కన్నపు దొంగతనములు బలాత్కారముగ స్త్రీలను వ్యక్తుల నపహరించుట, వీనిని చాతుర్యముగను ముందు జాగ్రత్తగలిగియు నాదరించి, పోలీసు వారినిసైతము కలవరపరచి దిక్కులు తెల్లబోయినట్లు వర్ణించిన కథలు నవలలు ఘోరమైన దుష్ఫలితములను గలిగించి మానవ మానసమునందు వానిపై వ్యామోహము కలిగించును. మన అంతరాత్మ వాని నంగీకరింపకున్నను మన కన్నులాదృశ్యములు తిలకింపకుండ నుండజాలవు. నిర్మలహృదయులను వారిమనస్సు లాకర్షించదిగిన గ్రంథకర్తలను దూరుచునే యీ భయంకరమైన నేరములను చిత్రించు నవలలను కథలను పఠించుచునే యుందురు. రావణుడీ విపరీతమైన జాతికి చెంద అపరాధి. అపరాధియనగనే అతని మనకు తోచునట్టి అరుదైన లక్షణములను శ్రీ పిపేయకాలము అసాధారణమైన ధీ మనోబలములం గూడినగాని అపరాధి కానేరడు. కావున నైతికముగ నింద్యమైనను మనము రావణశీలమును చాల శ్రద్ధగ పరిశీలించి విదిత మత దెవ్విధమున ఘనతకెక్కెనో కనుగొందము. నేను దానికి

ముందుగ నింకొక మాటను గావించెదను. రావణ రాక్షసుని యందు నొక గొప్ప తారతమ్యమున్నది. శ్రీరాముడు అపూర్వమైన ఘనతా సౌశీల్యముల కలయిక. రావణుడు సౌశీల్యరహితమైన ఘనతాస్వరూపము. అంతియగాక శ్రీరాముడు జననమొందుటకు పూర్వమే అత డత్యద్భుతదశ నందుకొనియుండెను. యథార్థముగ నతని జీవితమున వేలసంవత్సరములు గడచినపిదపనే దేవతలు మునులు నతని దుష్కృత్యముల రాయిడి కోర్వజాలక అతని బారినుండి రక్షింపుమని శ్రీ మహావిష్ణువు శరణుజొచ్చిరి. అంతట చతుర్విధరూపములతో భగవంతుడు అవతరించెను. కావున వయస్సున రావణుతో పోల్చినయెడల శ్రీరాముడు కేవలం మొక శిశుప్రాయుడు. వాల్మీకి సూచించిన వివరముల ననుసరించి లంకయందు ఘోరయుద్ధము జరిగినపుడు శ్రీరాముడు ముప్పది తొమ్మిది లేక నలుబది సంవత్సరముల వయఃప్రాయమువాడై యుండవలెను. రావణు డాసమయమునకుపూర్వమే ఘోరతప మాచరించి బహువరాధికుడై సంహరింపబడలేనివా డాయెను. మనము రామాయణమునందు గమనింపవలసిన మరియొక చిత్రమైన పండ్రెండుమాసములలో రావణుడు తన జీవితమును సమాప్తి గావించెను. ఆ నియమితకాలమున అతని కార్యకలాపము చాల హెచ్చియుండెను. అపరాధముపై నింకొక అపరాధము చేసికొని తుదకు మరణము నందుకొనెను. రావణునితో పోల్చిన శ్రీరాముడే శిశుప్రాయుడైనయెడల సీతాదేవి చిన్నబాలికగ నుండవలెను. రావణునకు సీతాదేవియందుగల అనురాగమే యీకావ్యమునకు మూలమై దుఃఖాంతముగ పరిణమించెను. ఇరువదివేల సంవత్సరములకు పైబడినవాడు ఇరువది లేక ఇరువదియైదు సంవత్సరముల బాలికను ప్రేమించుటతో కథ యారంభమగును. ఎంత విపరీతమైన విషయమిది! దీని కొద్దిమందిమాత్రమే ఆ యపరాధముయొక్క వైపరీత్యమును గమనించిరి. కాని సీతారాములు రావణుతో సంభాషించునపుడు సమానమైనవయస్సు శక్తిసామర్థ్యములు గలవారివలె మెలగిరి. ఇది చాల విచిత్రమైనవిషయము. రావణుని దుండగములను క్రౌర్యమును శ్రీరాముడు జననమొందుటకు పూర్వమే పరాకాష్ఠ నందుకొనుట కథాప్రణాళిక కెంతయు అనివార్యమాయెను. కాని ప్రౌఢదశయందున్నవాడు ఒక చిన్నబాలికను ప్రేమించుటపై కథ యాధారపడుట గమనార్హము.

వాల్మీకి రావణుపాత్ర నెంత వైభవముగ చిత్రించెనో పరిశీలింతము. సామాన్యమానవులను మునిపుంగవులనేగాక దేవతలను సైతము భయభ్రాంతులనుగావించి ప్రకృతినే జయింపగలవరముల బొందుట కతడు గావించిన కఠోరతపస్సును మీకు

వివరించెదను. జటాయువు సీతాదేవిని రక్షించుటకు రావణునితో పోరాడిన సందర్భమున అతనితో రావణా! నేను వయోవృద్ధుడను నీవింకను యువకుడవు అని పలికెను. ఇది చాల విచిత్రముగ నున్నది. కాని జటాయువు తనకు అరువదివేల సంవత్సరముల వయస్సని పలుకుటకు మనము ఆశ్చర్యం పొందనక్కరలేదు. రావణుని వయస్సు అరువదివేల సంవత్సరములుమాత్రమే అయినప్పుడు జటాయు వతనిని యువకుడని పిలుచుట యుక్తమే।

శ్లో॥ షష్టివర్ష సహస్రాణి మమ జాతస్య రావణ ।
పితృపైతామహం రాజ్యం యథావ దనుతిష్ఠతః ॥
వృద్ధోఽహం త్వంయువా ధన్వీ సరథః కవచీశరీ ॥
తథాప్యాదాయ వైదేహీం కుశలీ న గమిష్యసి ॥
న శక్తస్త్వం బలాద్ధర్తుం వైదేహీం మమ పశ్యతః

అరణ్య 50 వ స 20 22 శ్లో

రావణా! నేను తండ్రితాతల రాజ్యమును అరువదివేలేండ్లనుండి పరిపాలించు చుంటిని. ఇది నాకు వంశపారంపర్యముగ సంక్రమించినది. నేను వృద్ధుడనైతిని. నీవు యువకుడవై బలిష్టుడుగ నుంటివి. నీవు ధనుర్విద్యాపారంగతుడవు రథికుడవునై యుంటివి. అయినను నీవు నిరుపద్రవముగ సీతాదేవిని గొంపోజాలవు. నేనూపిరితోనుండ నీ యపరాధమునకు తగిన శిక్ష విధింపక పోవను అని హెచ్చరించెను.

రావణుడు దశకంఠుడై జన్మించెను. అతడు తపమాచరించినపుడు వేయి సంవత్సరముల కొక శిరస్సును ఖండించి అగ్నియందు వేల్చెను. ఈవిధముగ శిరోనవకము నాహుతిగావించి పదియవశిరస్సును వేల్చునంత బ్రహ్మదేవుడు సంతసించి ప్రత్యక్షమై నీకేమి కావలెనని యడిగెను. రావణుడు అమరత్వ మడిగెను. బ్రహ్మ నేను దాని నీయజాలను. ప్రాణికోటికి అమరత్వ మెట్లబ్బును? కాని నీవు గాయపడజాలని శరీర మడుగవచ్చునని పలికెను. అంత రావణుడు దేవాసుర యక్షరాక్షస గంధర్వ కిన్నర పన్నగాదులచే మరణములేకుండ వర మడిగెను. అతడు మానవులను తృణప్రాయముగనెంచి తన్ను జంపగలరని యూహించుటకైనను వీలులేదని యెంచి వారిని ప్రస్తావింపడాయెను. ఈయంశము స్పష్టముగలేదు. బాలకాండము నందొకవిధముగను ఉత్తరకాండమునందు మరియొకవిధముగను చెప్పబడి

యున్నది. కాని వారి తారతమ్యము అసంతృప్తికరముగ నున్నది. రావణుడు మానవులను ప్రస్తావించి తనకు వారివలన భయములేదని వదలివేసెనో లేక మిగత వారినందరిని ప్రస్తావించి వారిని వదలివేసెనో స్పష్టముగ తెలియుటలేదు. ఉత్తరకాండమునందు రావణుడు

శ్లో॥ సుపర్ణ నాగయక్షాణాం దైత్య దానవ రక్షసామ్ ।
అవధ్యోఽహం ప్రజాధ్యక్ష దేవతానాం చ శాశ్వత ॥
న హి చింతా మమాన్యేషు ప్రాణిష్వమర పూజిత ।
తృణభూతా హి తే మన్యే ప్రాణినో మానుషాదయః ॥
ఉత్తర 10 వ స 19 20 శ్లో

వీరినుండి నేను రక్షణ కోరెదను. మానవులను తదితరులను నేను లెక్కింపను. వారు తుచ్ఛులు. వారివలన నాకాపద కలుగునని యూహింపను. అది సరి కాదు. బాలకాండమునందు కథాకథనము వేరొకవిధముగ నున్నది

శ్లో॥ స హి తేపే తపస్తీవ్రం దీర్ఘకాల మరిందమ ।
యేన తుష్టోఽభవ ద్బ్రహ్మా లోకకృల్లోక పూర్వజః ॥
సంతుష్టః ప్రదదౌ తస్మై రాక్షసాయ వరం ప్రభుః ।
నానావిధేభ్యో భూతేభ్యో భయం నాన్యత్ర మానుషాత్ ॥
అవజ్ఞాతాః పురా తేన వరదానే హి మానవాః ॥ బాల 16 వ 4 8 శ్లో

బ్రహ్మదేవుడు మానవులనుమాత్రమే వదలి ఇతరులనుండి అతని కభయ మొసంగెను. రావణుడు మానవులను తుచ్ఛులుగా నెంచినందున తాను కోరినవరమున వారిని చేర్పడాయెను. కావున దేవతలు విష్ణుదేవుని ప్రార్థించినపుడు అతడు మానవునివలననే సంహరింపబడగలడు మరెవ్వరివలన గాదని పలికెను. అంత ఇంకొకప్రశ్న ఉదయించుచున్నది. ఉత్తరకాండమునందు మానుషాదయః అను శబ్ద మువయోగింపబడియున్నది. రావణుడు నరులనే ప్రస్తావించినపుడు వానరులను గూర్చి యోచించుట సంభవమా? అతడు వారినింకను తుచ్ఛులుగనెంచి తాను కోరిన వరమునందు వారిని పూర్తిగ వదలివేసియుండును. దీనియందొక కీలకమున్నది. అది చాలమనోహరమై అనుసరింపదగియున్నది. యుద్ధము వచ్చుటకాని విరోధిసైన్యముల ముఖాముఖి పోరాడుచున్న తరుణమున హనుమంతుడు రావణు నెదుర్కొనెను. అతడు రావణునితో

శ్లో॥ దేవదానవ గంధర్వైర్యక్షైశ్చ సహరాక్షసైః ।
అవధ్యత్వం త్వయాప్రాప్తం వానరేభ్యస్తు తే భయమ్ ॥

యుద్ధ 60 వ స 56 శ్లో

దేవాదులంతే మానవులు లేకుండ వరములు బడసితివి కాని మా వానరులవల్ల నీకు ముప్పుతప్పదు కావున నిన్ను సంహరింపగలము అని పలికెను రావణుడు వానరులనుగూర్చి బ్రహ్మదేవునితో ప్రస్తావించెనా ? యను ప్రశ్న యుత్పన్నమగు చున్నది ఏలన బాలకాండమునందు యుద్ధమున శ్రీరామునకు సాయము గావించు టకే వానరజాతి సృష్టింపబడెనని చెప్పబడియున్నది వారు శ్రీరాముని జననమునకు పిదపనే సృష్టింపబడియుందురు అకారణమున రావణుడు వారివిషయమై బ్రహ్మతో ప్రస్తావించుటయందులో నాశ్చర్యమేమియునులేదు కాని పరిష్కరింప వలసినది ఒక రకమైన సమస్యలను సృష్టించుట వాల్మీకికి పరిపాటి వానరులలో మిగతవారికన్న వాలి వయోధికుడై యుండవలెను దేవతలవంటి అమృతముగ్రోలి సుగ్రీవుడు నలుడు నీలుడు మైందుడు ద్వివిదుడును అటులే వయసు మిగిలినవారై యుండ వలెను వానరులందరును రావణుని వెనుక జనించియుందురని యూహించుట అసా ధ్యము రామాయణమునందు మిగతవాని కాలపరిమితినరిలనే వీరి జననకాలమును వానరుల కలవరపరచుచున్నది సుందరకాండమునందు రావణుడే చెప్పియుండిన ప్రకారము అప్పటికే కొంతమంది వానరులు జన్మించియుండి చాల ప్రఖ్యాతిబడసి యుండిరనుట స్పష్టము హనుమంతుడు సీతాదేవిని గాంచినపిదప అశోకవనమును లంకానగరమును ధ్వంసము గావించిన వింతవార్తను రావణున కతని వార్తాహరు లెరిగించినపుడు అతడీ విషయమును బలికెను

శ్లో॥ దృష్టాహి హరయః పూర్వం మయా విపుల విక్రమాః ।
వాలీ చ సహ సుగ్రీవో జాంబవాంశ్చ మహాబలః ॥

నీలః సేనాపతిశ్చైవ యే చాన్యే ద్వివిదాదయః ।
నైవ తేషాం గతిర్భీమా న తేజో న పరాక్రమః ॥

న మతిర్న బలోత్సాహౌ న తథా రూప కల్పనమ్ ।
మహత్సత్త్వమిదం జ్ఞేయం కపిరూపం వ్యవస్థితమ్ ॥

సుందర 46 వ స 10 12 శ్లో

నేను వాలి పరాక్రమవంతుడైన వానరుడు బలశాలియని స్వయముగ నెరింగి యుంటిని. ఈ వానరులగూర్చి మీకు చదివిన సమయమంతయు వారి అపారమైన వారి శక్తిక్రమము చూచుచున్నది. నేను వీరినిగురించి వినియుండలేదు. ఈ హనుమంతుడు వానరజాతిలో నేను వినియుండిన అందరికన్న అధికపరాక్రమశాలిగ నున్నాడు కావున వానరజాతి ఆ సమయమునకు పూర్వమే నష్టమై యుండి రావణుడు వారిని గూర్చి వినియుండెననుట యథార్థము అని యెటులైనను రాముడు హనుమంతుని గూర్చి వినియుండలేదనుట నిజముగదా? హనుమంతుడు సీతాన్వేషణమై లంక కేతెంచినప్పుడు వాలి ఆ సమయాన యుండుట కదా మంచపలేదు. అతడు శిశువుగ నున్నప్పుడే సూర్యగ్రహణమునాడు అతడిని పట్టుకొని మింగబోయెను. సూర్యుని గ్రహణా గ్రహమగు రాహువును రక్షించుటకు ఇంద్రుడు తనవజ్రముచే హనుమంతుని వజ్రాయుధ మునే దక్షిణహనువుపై కొట్టెను. అతనిపుత్రుడు సంభవించిన యీ దెబ్బకు వాయు దేవుడు కుపితుడై తన శ్వాసమును బంధించెను. కావున ప్రపంచమంతయు ఊపిరి యాడక వివశమై యుండ చింతమాయెను. దేవతలు గుమిగూడి బ్రహ్మదేవుని ప్రార్థింపగ వారలు వాయుదేవుని శాంతింపజేసెను. హనుమంతుడు అనేకవరము పొందగలిగెను. రాముడీ దేవతలతో పోరాడినవాడు గావున ప్రకృతియందు చింత ప్రముఖమైన సంఘటన అయియుండ దానిని తప్పక వినియుండవలెను. రావణు నధిక పరాక్రమ సంపన్నుడైనందున అతడు బయలువెడలినంతనే దేవత లతని గాంచి భయభ్రాంతులగుదురని వాల్మీకి వచించుచున్నాడు. సూర్యుడు మిక్కిలిగ వేడి కాయుటకు, వాయుదేవుడు మెల్లగ వీచుటకు, సాగరము తనఘోషమును తగ్గించు కొనుటకు నదులు శాంతముగ ప్రవహించుటకు సర్వకాలము తమ కర్తవ్యమును విడుచు ప్రకృతియంతయు ప్రాణభయమున నిశ్శబ్దమగును. ఈవిధముగనున్న దేవతలందరును హనుమదాది పరాక్రమమునుగాంచి భయభ్రాంతులైయుండగ ఆనార్త తపస్వి రావణు డెటుల పోరాడవలెను. కావున అతడు సుగ్రీవ నం నీలాదులగూర్చి వినియుండి హనుమంతునిగూర్చి వినియుండలేదని అంగీకరింప యెడల ఈ కథలోని యితర అంశములనుగూడ మనము పరిష్కరించవలెను. కాని యిటువంటి అసంగతవిషయము లీకథలో నున్నవి. ఇంతకన్న రావణుని విషయ ములు నున్నవి.

శ్రీరాముడు తన జీవితాంతముననే మానవాతీతమైన లక్షణములు గలవాడని యాబావుగాయండి తన ప్రతిష్ఠను నెలకొల్పుకొనెను. అతని ఘనతయు ఈ తప్పుగా

అద్భుతావహమైన యతని కౌశలమును ప్రకృతి విశేషత్వమును యుద్ధమునందు శత్రువు నెదుర్కొనుట యందతని సామర్థ్యమును అవంచకత్వమును మానిన లోకమంతయు నెరిగి యుండెను అనుమయమునను దాలరుంది అత డవతారపురుషుడని యెంచి భావించుచున్నను రామాయణము నంతంతటను రావణు డతనిని మానవాతీతుడని గుర్తింపజాలక ఒకగణములోనికి కాని కేవలమానవమాత్రునిగనే గుర్తించెను అనేకములగు వి ర్య ... లాగడినను అతడు మానవాతీతుడని నమ్మజాలక పోయెను అరణ్యకాండమునందు సుదీర్ఘమగు మారీచ వృత్తాంత మున్నది ఆసర్గలు చాల మనోహరముగ నుండును మారీచునకు శ్రీరాముని విషయము సంపూర్ణముగ తెలియును శ్రీరాముని యమోఘమైన బల పరాక్రమము లతని అనుభవములో నుండెను శ్రీరాముడు మానవాతీతుడని అత డెరుంగును శ్రీరాముని సుగుణము లతని నాకర్షించెను అతడావిషయము నంతయు రావణునకు తెలియజెప్పెను అయినను రావణు డీవిధముగ మాటాడెను

శ్లో॥ అసక్త్వా ఏవం కించిత్ ధృత్వైర్వ్యాపారితం ... ।
చతుర్దశ సహస్రాణి రక్షసా ముగ్రతేజసామ్
నిహతాని ఖరైశ్చైవ మానుషేణ పదాతినా
ఖరశ్చ నిహతః సంఖ్యే దూషణశ్చ నిపాతితః
హత్వా ... దండకాః కృతాః ।
పిత్రా నిరస్తః క్రుద్ధేన సభార్యః క్షీణజీవితః
సహాయతస్య సైన్యస్య రామః క్షత్రియ పాంసనః ।
దుశ్శీలః కర్కశ స్తీక్ష్ణో మూర్ఖో లుబ్ధో ఽజితేంద్రియః ॥
త్యక్తధర్మా త్వధర్మాత్మా భూతానామహితేరతః
యేనవైర వినారణ్యే సత్త్వమాశ్రిత్య కేవలమ్ ॥
కర్ణనాసా ప్రహారేణ భగినీ మే విరూపితా ॥

అరణ్య 36 స 8-13 శ్లో [illegible]ప్రతి

అనగా కేవలము పెక్కు మానవుడే అనేకవిధముల గర్హణీయుడు రథహయ విరహితుడై పదాతియైన మానవమాత్రుడు నేనతనికి అతడు నాతో సమము కాడని భావించియుండెను వరుసముగ నొకమాటయైనను పర స్త్రీ నాదిననీతియుండ అతడు ఎప్పుమిత్తముగ పదునాల్గువేల రక్కసులను

న హరించి చాల గాసిగావించెను కావున వాడు నాకు శత్రువాయెను దండకారణ్యమున నన్నుగాంచి భయకంపితులగువారికి అతడు అభయమిచ్చెను అప్పటివరకు నాయాజ్ఞ చెల్లనేరదు నా సోదరియగు శూర్పణఖ వతడు విరూపిణిగను క్రూరముగను విరూప చేసెను అంత మారీచ తనతో శ్రీరామునిగూర్చి నీకెవరో అత్యద్భుతమైన వాక్యము లాడిరి అతడు చాల యోగ్యుడు

శ్లో॥ రామో విగ్రహవాన్ ధర్మః సాధుః సత్యపరాక్రమః ॥

అరణ్య 37 వ 18 శ్లో

అతడు ధర్మస్వరూపుడు అని వచించెను ఇవన్నియు నతని మతి శత్రువాయెను కూడ ఈ కొన్ని సందర్భములలో నెంత మౌఢ్యముగ ప్రవర్తించునో గమనింపుడు వాల్మీకి యతనిని ప్రాజ్ఞవృత్తిగలవానిగ వర్ణించెను అతడు శ్రీ రాముని ప్రశంసించి అతని సుగుణములు రావణుని దృష్టికి తెచ్చెను అతడు వానిని క్రోధపరచి యిటు మాటాడెను

శ్లో॥ త్వద్వాక్యైర్నన్తు మాం శక్యం భేత్తుం రామస్య సంయుగే।
పాపశీలస్య మూర్ఖస్య మానుషస్య విశేషతః॥
యస్త్యక్త్వా సుహృదో రాజ్యం మాతరం పితరం తథా।
స్త్రీవాక్యం ప్రాకృతం శ్రుత్వా వనమేకపదే గతః॥

అరణ్య 40 వ 4 5 శ్లో

ఒక స్త్రీమాట లాలకించి తన స్నేహితులను రాజ్యమును వృద్ధులయిన తల్లి దండ్రులను విడి యొక దౌర్భాగ్యుడగు అడవులకు వచ్చెను నీవు అతని దారి పేరునని ను నే నతని గౌరవింపవలయుననియు పలికెను అతడు శ్రీరాముని గూర్చి మాటాడినపుడంతయు తాను బ్రహ్మనుండి వర మడిగినపుడు తప్పించిన మానుష శబ్దము పలుమారు ఉపయోగించును అతడు దండకారణ్యమున సీతాదేవితో మాటాడునపుడు తన్ను భర్తగ వరింపుమని ప్రార్థించెను అతనికి వివాహమునుగూర్చి వింత యభిప్రాయము లుండియుండవలెను అతడతని పిడుగు తనకోర్కె నెరిగించె

శ్లో॥ అంగుల్యాన సమో రామో మమ యుద్ధే స మానుషః ॥

అరణ్య 48 వ 10 శ్లో

అతడు నా ప్రేలెంతలేడు నాతో యుద్ధమున సరిగాడు అని పలికెను

అతనికి మానవజాతియెడగల ప్రేయభావ మెంత గాఢముగనుండెనో గమనింపుడు. తరువాత గ్రంథమందు సీతాదేవితో పలికిన విషయములే మరల చెప్పను

శ్లో॥ శక్యాత్యాం మానసేనాపి మయా నాప్రీయతామ్ ।
రాజ్యాచ్యుత మసిద్ధార్థం రామం పరిమితాయుషమ్ ॥
కైర్గుణైరనురక్తాసి మూఢే పండిత మానిని
యా త్వమేవ వనాద్రాజ్యం విహాయ మనుష్యాణ్ణకమ్
అస్మిన్ వ్యాళానుచరితే వనే వసతి దుర్మతిః ॥

అరణ్య 49 వ 18 16 శ్లో

శ్రీరాముడు మరణింపనున్నాడు. కొన్ని దినములలోనే దేవతలు సంహరించెదను. రాజ్యభ్రష్టుడు నిన్ను రక్షింపజాలడు. మానవులందు ప్రీతికలిగి గల యందుల విశ్వాసమును పూర్తిగ వదలివేయుము. ఈలోకమున యశోదాయకమై చతురంగబల సమేతమై విస్తృతమగు రాజ్యమును ఐశ్వర్యమును పొందక వనమునందే తిరిగెదవు. ఆడవి మొకగు మధ్య వసించు తెలివిమాలినవానిని నీవు ప్రేమించుట అర్థరహితము. అంతఃపురమును తన ప్రాసాదమునందు గా ఉండి సర్వాలంకారశోభితమైన గదులన్నియు కలియదిరిగి వెంటాడి వస్తువాహనములను చూచి

శ్లో॥ వదేవేషు వయక్షేషు నగంధర్వేషు ఋషు ।
అహం పశ్యామి లోకేషు యోమే వీర్య సమోభవేత్ ॥
రాజ్యభ్రష్టేన దీనేన తాపసేన పదాతినా ।
కిం కరిష్యసి రామేణ మానుషేణాల్పతేజసా ॥
యస్య్రాప్తం యదు రాజర్షి వనవాసేన తద్గతమ్ ।
యుక్షరీ ను ఫలో ధర్మ స్త్రస్యేహ ఫల మాప్నుయాత్ ॥

అరణ్య 60 వ 20 21 27_28 శ్లో

ఇప్పుడు నేను అంతింది నాకైతే జాగ్రత్తము అవల శ్రీరాముని తలలో నైత తలంపవలదు. నీవు దాని పాపమొనర్చియుంటివి పదమూడు సంవత్సరము లరణ్యములందు ఎవర్తను గూర్చి యూప ఫల మనుభవించితివి ఇక నీవు గావించిన పుణ్యఫల మనుభవించి సగౌరవము మాన సైన్యమైరి అని పలికెను శ్రీరాముడు మానవ జాతిని, థానము నెల చెయుట నుడు వాలలో గమనింపుడు అతడు మరల

శ్లో॥ స్వధర్మో రక్షసాం భీరు సర్వథైవ న సంశయః ।
గమనం వా పరస్త్రీణాం హరణం సంప్రమథ్య వా ॥
కిం కరిష్యసి రామేణ మైథిలీ చీరవాసినా ।
నిక్షిప్త విజయో రామో గత శ్రీర్వన గోచరః ।
వ్రతీ స్థండిలశాయీ చ శంకే జీవతి వా న వా ॥
న హి వైదేహి రామస్త్వాం ద్రష్టుం వాప్యుపలప్స్యతే ।
న చాపి మమ హస్తాత్త్వాం ప్రాప్తుమర్హతి రాఘవః ॥
న రామస్తపసా దేవి న బలేన న విక్రమైః ।
న ధనేన మయా తుల్యస్తేజసా యశసాపి వా ॥

సుందర 20 స 5 26 28 34 శ్లో

పరస్త్రీల చేపట్టుటయు అపహరించుటయు మా జాతికి ప్రత్యేక హక్కు అధికారమునై యున్నవి. శ్రీరాముడింకను ప్రాణముతో నుండెనో గతించెనో యెవ డెరుంగును? అతడిప్పటి కరుదెంచి నిన్ను చూడనైన సమర్థుడుగాడు. నీవాతని కొత్తగ చూడగలవు? ఒకవేళ అతడిప్పటికేతెంచి నిన్ను గాంచినను నా బారినుండి విడిపించి నిన్ను గొంపోగలడని విశ్వసించితివా? అదెన్నటికిని జరుగదు.

అటుపిమ్మట శ్రీరాముడు సాగరమున వారధి నిర్మించి తరించుటవలన తన ఘనతను నిస్సంశయముగ స్థాపించి లంకను ముట్టడింపగ దగ రావణుడు మంత్రాలోచనసభ జరిపెను. అంత నతని మేనమామయగు మాల్యవంతుడు విధముగ నతనికి హిత ముపదేశించెను. శ్రీరాముడు నిస్సంశయముగ భగవదంశ సంభూతుడు. అతడు మానవజాతిని దేవతలను ప్రాణికోటిని రక్షింప భూమిపై నవతరించిన శ్రీమహావిష్ణువని నా యభిప్రాయము. కావున నతనితో సంధిగావించి సీతాదేవిని సమర్పించి సఖ్యము నెరపుటయే శ్రేష్ఠమయిన కర్తవ్యము. అది రావణున కింతమాత్రము అంగీకారము కాదాయెను. అతడు చాల కుపితుడై మాల్యవంతుని తన మేనమామయనియు నెంచక చాల తీవ్రముగ మందలించెను.

శ్లో॥ మానుషం కృపణం రామమేకం శాఖామృగాశ్రయమ్ ।
సమర్థం మన్యసే కేన త్యక్తం పిత్రా వనాలయమ్ ॥ యుద్ధ 36 స 4 శ్లో

శ్రీరాముడు మహానుభావుడని యేల పొగడెదవు? అతడు మనుష్యమాత్రుడు, వానరుల ఆశ్రితుడు, తండ్రియే అతనిని రాజ్యమునుండి వెడలనడిచెను. నాశరహితమయిన

క్షేమమున్నంతవరకు సీత నీయను అని పలికెను. అనంతరమ్మున అతడు త్రివిక్రమశక్తేయమ్ అను శబ్దము నుపయోగించెను. దమ్ము రెండుగ చీల్చినను నేనొకరికి తలవంచను. అది నాయందుగల వ్యసనమని యెంచవచ్చు. అగుగాక అది వ్యసనమే యైనను అది నాకు పుట్టుకతోడనే సంక్రమించినది. ప్రకృతిచేత సంక్రమించినదానిని ఎవరు దాటగలరు? ఈ పట్టుదలయే నాకు జన్మసిద్ధము. నేను దానిని విడిచిపెట్టజాలను అని పలికెను.

కాని యథార్థములు చాల కటువుగనుండును. యుద్ధమునందు శ్రీరాముని అమానుషమైన పరాక్రమములను గాంచినంతనే మానవమాత్రుడని తలంచిన వాని యందు కొంత విశేషమున్నదని గ్రహించుటకు పూర్వము రావణుడు చాల దుష్కరమైన ప్రయాసను సమర్పించవలసి వచ్చెను. నేనిదివరకు ప్రస్తావించియుండిన తీవ్రమైన తొలి యుద్ధానంతరము రావణుడు సంపూర్ణముగ ఓడిపోయి తన్ను తానై విల్లును బాణము చేజారవిడిచి నేలపై నిలిచియుండుట వానితో పొడచూపినది. శ్రీరాముడా సమయమును వినియోగించుకొని యుండినయెడల వాని నొక్కకోలనే అంత మొందించియుండును. కాని యతడు సాహసౌదార్య గుణగణాన్వితుడయినందున, నిరాయుధుడై దీనుడై యున్న యతనిగాంచి జాలిపొంది అతనికి హాని గావింపవలదని యభయమిచ్చి లంకకేగి నీ కిష్టమైనపుడు మరల యుద్ధమునకు రమ్మని సెలవిచ్చెను.

శ్లో॥ కృతం త్వయా కర్మ మహత్సుభీమమ్
హతప్రవీరశ్చ కృతస్త్వయాహమ్ ॥
తస్మాత్ పరిశ్రాంత ఇతి వ్యవస్య
న త్వాం శరైర్మృత్యువశం నయామి
గచ్ఛాను జానామి రణార్దితస్త్వం ।
ప్రవిశ్య రాత్రించర రాజ లంకామ్ ॥
ఆశ్వాస్య నిర్యాహి రథీ చ ధన్వీ
తదా బలం ద్రక్ష్యసి మే రథస్థః ॥

యుద్ధ 59 వ 142 143 శ్లో

అతని కాపట్యము విషముపూసిన శరము వంటిదై యుండెను. కాని శ్రీరాముడు వానిని సంపూర్ణౌదార్యముతోడనే పలికియుండెను. సీతాదేవి అద్భుత

ముగ బోరాడియుంటివి నావక్షమున యోధుం వేశుల మడిసిరి రావణ నీవలసి యుంటివి ఆ దుచే నీపై బాణప్రయోగము గావింపక యున్నవాడను సంపూర్ణముగ పేదదీర్చుకొని వేరొక రథ మారోహించి రమ్ము నేను నేలపై నిలిచియున్నాను నీ బలములయందు నా ప్రతాపమెట్టిదో దరి చూడగలవు అని పలికెను రావణుడు కొలిపోరిగ తన శివికయున గర్వమడిగి లంకకు మరలెను భ్రాంతుడయినా వదలిని భయ మావేశించెను

శ్లో॥ స ప్రవిశ్య పురీం లంకాం రామబాణ భయార్దితః ।
భగ్నదర్పస్తదా రాజా బభూవ వ్యథితేంద్రియః ॥
మాతంగ ఇవ సింహేన గరుడేనేవ పన్నగః ।
అభిభూతోఽభవద్రాజా రాఘవేణ మహాత్మనా ॥
బ్రహ్మదండ ప్రకాశానాం విద్యుత్సదృశ వర్చసామ్ ।
స్మరన్ రాఘవ బాణానాం వివ్యథే రాక్షసేశ్వరః ॥

యుద్ధ ౬౦ స ౧ ౩ శ్లో

ఈ శ్లోకములందు విశదపరచిన గతముగ దెలుప గరుత్మంతుచే కొట్టబడిన సర్పమువలె రావణుడు సంపూర్ణముగ అవమానింపబడెను వాల్మీకి ఋషి అతడు భయపడెను సూర్యాంగి ను శ్రీరాముని ప్రజ్వలింపు దుర్నిరీక్ష్య బ్రహ్మదండముల వలె దుస్సహములగు బాణములు అది సుదీర్ఘమైన ప్రకరణము ఆ యుద్ధము నలుగురు గెలిచినది ఏలన రావణుడు అన్నివిధముల తన మానసమైన విరోధి చేత ఓడింపబడిన కొలిపోరిగ బలము రాముని యశోజయముల కొలిపోరిగ ఎంగి ఉండె ఘట్టము

శ్లో॥ స కాంచనమయం దివ్యమాశ్రిత్య పరమాసనమ్ ।
విప్రేక్షమాణో రక్షాంసి రావణో వాక్యమబ్రవీత్ ॥
సర్వం తత్ఖలు మే మోఘం యత్తప్తం పరమం తపః ।
యత్సమానో మహేంద్రేణ మానుషేణాస్మి ధర్షితం ॥
ఇదం తద్బ్రహ్మణో ఘోరం వాక్యం మామభ్యుపస్థితమ్ ।
మానుషేభ్యో విజానీహి భయం త్వమితి తత్తథా ॥
దేవదానవ గంధర్వైర్యక్షరాక్షస పన్నగైః ।
అవధ్యత్వం మయా ప్రాప్తం మానుషేభ్యో న యాచితమ్ ॥

యుద్ధ ౬౦ స ౪ ౭ శ్లో

ఆతడు తన్ను పరివేష్టించియున్న రాక్షసుల నుద్దేశించి, ఓరా! వేలకొలది సంవత్సరములు గావించిన నాతప మేమాయెను? దేవేంద్రునితో సమునని పరిగణింపదగిన నేను ఒక మానవునిచే జయింపబడితిని అని వాపోయెను తనకు ఎదురు కావలసిన సమయమున బ్రహ్మదేవుడు చెప్పినమాటలను రావణుడు చింతనము చేసెను ఉత్సాహమై కలుగుచుండవలసిన సమయమున అతడు బ్రహ్మదేవుడు తనకు పలికినది యథార్థమగుచున్నది అని ఎంత భయంకరముగ మాటాడెను; అది యతనిపై నిందారోపణ గావించెను బ్రహ్మదేవుడు దేవాదులచే తనకు మరణము లేకుండగాక అని మాత్రమే పలికెను కాని రావణుడు మానవునివలన నీ కపాయము కలుగును అని చెప్పినది దానికి అపార్థము కల్పించెను మన మెప్పుడు స్వస్థత లేనికారణమున విషయములు విపరీతముగ కనుపించును రావణుడిప్పుడు శ్రీరాముని పరాక్రమమునుగూర్చి తెలిసికొనుచున్నాడు. ఆతనిచే తాను సంహరింపబడవనియూ తెలుసుకొనెను

శ్లో॥ విదితం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్

యుద్ధ 60 స 8 శ్లో

రావణుడు శ్రీరాముని మానవుడని అలక్ష్యముగ పేర్కొనిన మొదటిసందర్భమిదియే అతని కిపుడు శ్రీరామునియందు విశేషమేదోయున్నదని తోచెను

శ్లో॥ ఇక్ష్వాకుకుల నాథేన అనరణ్యేన యత్పురా ।
ఉత్పత్స్యతి హి మద్వంశే పురుషో రాక్షసాధమ ॥
యస్త్వాం సపుత్రం సామాత్యం సబలం సాశ్వసారథిమ్ ।
హ ష్యతి సంగ్రామే త్వాం కులాధమ దుర్మతే ॥

యుద్ధ 60 స 9 10 శ్లో

రావణుడు దిగ్విజయము గావించినపుడు అనరణ్యునితో పోరాడెను అతని నవమానపరచుచు మాటాడినందున అనరణ్యుడు మా ఇక్ష్వాకువంశమున శ్రీరాముడనువాడు జనించి నిన్ను యుద్ధమున సంహరింపగలడని శపించెను రావణుడా శాపమును తనజీవితమున సంప్రాప్తించిన యితర శాపములతోపాటు సంస్మరించెను

శ్లో॥ శప్తోఽహం వేదవత్యా చ యదా సా ధర్షితా పురా ।
సేయం సీతా మహాభాగా జాతా జనకనందినీ

యుద్ధ 60 స 10 11 శ్లో

వేదవతి యను యువతిని బలాత్కారముగ బట్టితివి ఆమె నే కారణమున నీకు మృత్యుకారణమగుదు నని శపించెను ఆమెయే సీతయని దను నేను నీ ప్రాణాపాయమును నా ప్రాపాదము లోకి న్యాయముగ దెచ్చు చి ఉచితక్కు ఉన్నియు దానిఫలితములే। అంత నతడు తాను పొందిన ఇతర శాపము జ్ఞప్తికి దెచ్చుకొనును

ఉమానందీశ్వరశ్చాపి రంభా వరుణ కన్యకా।
యథోక్తాస్తన్మయా ప్రాప్తం న మిథ్యా ఋషి భాషితమ్॥

యుద్ధ 60 స 11 12 శ్లో

ఉమాదేవియు నందీశ్వరుడును అనుమయమునందే అతనిని శపించియుం డిరి రావణుడు కైలాసమునకు పోయి ఆ పర్వతము నెత్త ప్రయత్నించి మహా దేవ గృహమునకు పోవుచుండగా అడ్డగించిన నందీశ్వరుడు వానిని లోన బడని నివారించెను రావణుడు వెనుదిరిగి యాతని వింతముఖమును గాంచి నవ్వెను నందీశ్వరుడు కుపితుడై మహాదేవుని నిలయమున యుద్ధమాడ ఆతని యపహాస్యము చేసిన రావణుని కిట్లు శపించెను

కేసరి పూర్ణచంద్రునిబోలు నెమ్మోముగల రాజకుమారుడు జితేంద్రియుడు అతడే నా
కాశ్రయము నీవు అలవికాని అడుగంటిన సగోరు నక్కవంటివాడవు సూర్య
రశ్మివలె నను తాకజాలవు చావు మూడినవానికి అగుపడునట్లు నీకును కాంచన
వృక్షములు అగుపడుచున్నవని తలచెదను అతనిగొన్న సింహముయొక్కయు క్రో
ధించిన సర్పముయొక్కయు కోరల పీకుటయు మందరపర్వతమును అరచేత నెత్తు

ఱయు, హాలాహలమును త్రాగదలచుటయు నను గోరుటయు నసుపుని తలంపుము సూదులతో కం౹౹ దురదుకొనుటయు కత్తివాదరను నాకుటయు పెనుబండకంఠమునఁ బేసి సముద్రము నీదుటయు సూర్యచంద్రుల చేఁబట్టుటయు నన్ను కామించుటయు నొకటియె యొందును జ్వలించుచున్న అగ్నిని వస్త్రమున దాచుటయు శూలాగ్రముపై నడచుటయు నన్ను దాకుటయు నొక్కటిగ తలంపుము సింహమునకు నక్కకును సముద్రమునకు పిల్లకాలువకును అమృతమునకు పులిసికిని బంగారమునకు సీసమునకును గల భేదమే శ్రీరామునకును నీకును కలదు గంధమునకును బురదకును, ఏనుగునకు పిల్లికిని గరుత్మంతునకు కాకమునకును నెమలికిని నీటికాకిని హంసకును గద్దకును గల తారతమ్యమే శ్రీరామునకును నీకును కలదు నీవు నన్ను వ్రుపు అపహరించుకొని పోవచ్చును కాని ఇంద్రసమానపరాక్రముడగు శ్రీరాముని చేత ధనువుండగ, నేతిలోపడిన ఈగ దానిని జీర్ణించుకొనజాలనట్లు నీవు నాపనన్నును దిపైశ త్రిప్పుకొనజాలవు అని దృఢముగ బలికెను

(అరణ్య 47 స 82 43 శ్లో)

రావణు డామెను పంపానదీతీరమునుండుగ తీసికొని పోవుచున్నపుడు ఆమె ఋశ్యమూకపర్వతముపై వానరుల నైదుగురఁజూచి శ్రీరాము డిటు వచ్చెనేయెడల, వారైనను తన దుస్థితి చెప్పగలరనియెంచి మనోనిబ్బరముతో పైటచెంగున తన భూషణములను మూటగట్టి వారిపైకి విడచెను ఆపదయందును మహాధైర్యము గలిగి ఏసమయమున ఏమి చేయనగునో ఆమెకు బాగుగ దెలియును అంతట రావణు డామెను అశోకవనమునందుంచి రాక్షసీమ ల కీవిధముగ బలికెను

శ్లో॥ తతస్త్వియం తర్జనై ర్ఘోరైః పునస్సాంత్వైశ్చ మైథిలీమ్
ఆనయధ్వం వశం సర్వా వన్యాంగజ వధూమివ ॥

అరణ్య 56 స 31 శ్లో

ఆమె కానగొన్ని నయమునవో భయమునవో, ఎవ్విధముననైన నా వశమునకు తెండు

అదిమొదలు హనుమంతుడు వచ్చులోపల పదిమాసములు గడచెను ఈలో రావణు డామెను పలుమారు వచ్చి అనేకవిధముల హింసించెను కాని వాల్మీకి రెండు మూడు దృశ్యములనుమాత్రమే వర్ణించి ఆమె పడిన బాధలన్నియు మన కన్నులకు గోచరింపజేసెను

శ్లో॥ సా తు శోకపరీతాంగీ మైథిలీ జనకాత్మజా
రాక్షసీ సమావృత్తా వ్యాఘ్రీణాం హరిణీయథా ॥
శోకేన మహతా గ్రస్తా మైథిలీ జనకాత్మజా
న శర్మ లభతే భీరుః పాశబద్ధా మృగీయథా ॥

అరణ్య 56 వ 34 35 శ్లో

ఈ రెండు శ్లోకములు లావణ్యరో ఉదహరింపబడినవి. అందు రెండు ఉపమానము లున్నవి. వాల్మీకి ఉపమాలంకారములను ప్రయోగించుటలో సిద్ధహస్తుడు. ఏ సన్నివేశమును వర్ణించినను పెక్కు తన్ని ఉపమానముల నుపయోగించును. రావణుడు పెట్టుబాధలు దుర్భరములై మిక్కిలిగ సుందరకాండమున 28 వ సర్గయందు ఆమె యొంటరియై దుఃఖించెను. దానికిని నేనిప్పుడు దాని వివరించుటకిని వర్ణనయందు శోకము కలదు. అది వర్ణ్యమునందు అతిశయించినదై కరుణరసాంగముగా శోకము విశేషముగ ఉపాలంభమును గలిగియున్నది. సీత ఆత్మహత్య గావింప బోవ నిర్ణయించుటయు అందే కలదు. ఆమె రావణుని కఠోరమైన పలుకులు వినగనే దుఃఖితురాలై సింహముచే వెంటాడబడిన ఆడలేడివలె భయము గడగడ వణకెను. రాక్షసస్త్రీలు చుట్టుకొని తన్ను బెదరించుచుండ అడవిలో తలిదండ్రులచే విడువబడిన దిక్కులేని బాలికవలె ఆమె దుఃఖించుచుండెను. ఆమె తనలో ఆలోచించుచు మరణము కలుగదని వెడలించె యొంటరియు సర్వం పూర్వజన్మ పాపఫలితముగ నే నిప్పుడు అనుభవించుచున్నాను. నా ప్రాణము లో యేమి భరింపరాని దుఃఖము లనేకములయ్యెను. ఇంత వజ్రాయుధముచే పర్వతశిఖరము విన్నమగునట్లు నా హృదయము వేయిముక్కలై శోకించుటకు ఎంత కఠినమైనదో. చండాలునకు బ్రాహ్మణుడు ద్విజమంత్రపూరితమగు హవిస్సును చెప్పగూడని విధమున నేను రావణునకు నా మనస్సీయజాలను. కావున ఈ దుర్మార్గుడగు రక్కసుడు నన్ను వధించుటకన్న నేను ఆత్మహత్య గావించుకొనుట మేల మగునా! లోకరక్షకుడగు శ్రీరాముడు నన్ను సకాలమున రక్షింపరాదేని శస్త్రచికిత్సకుడు, గర్భమందు మరణించిన శిశువును కోయునట్లు ఈ రక్కసుడు నన్ను తన ఖడ్గముచే ముక్కలుగ కోయగలడు. రాజాజ్ఞచే శిక్షింపబడు మహాపరాధికి ఆనాటి వేకువ ఉరితీయబడబోవునట్లు నా కీయబడిన రెండు నెలల గడువు, చాల త్వరగ గడచిపోవుచున్నది. రామలక్ష్మణులారా! కౌసల్యా సుమిత్రలారా! సముద్రమధ్యమున తుఫానునందు చిక్కుకొనిన నావవలె, నేను కష్టములలో చిక్కి బాధపడుచుంటిని

పిడుగుపాటున నిందు ఎంహాపు అంటవలె శూరులైన ఆ సోదరులను ఒంటరిగను మారీచుడో మృగరూపముదాల్చి సంహరించియుండునో లేదా యెవరైన వారు వ రక్షించియుందురు కాంచన మృగరూపముతో మోసగించి నేను తెలిసికొనలేక దానినై మొదట శ్రీరామ ని ఎవరో దుర్మార్గులకు చిక్కిపోవుదాని వెనకటిపెంపితిని హా! రామచంద్రా! సత్యవ్రతా! ఆర్య కాహా! రిపూర్తినునా దా జగద్రక్షకా! నేను దుర్మార్గుని చిక్కియుండుట నీకు తెలియంగదా! కృతఘ్నురాలైన కైకేయి మేలువలె నిన్నే దైవముగా నెంచియుంటి అరాది మరియు ఈ కష్టములెల్ల నెం ఓర్పుతో సహించి ఈ కటికనేలపై పరుండుట నా పాతివ్రత్యము కృతఘ్నురాలై పోయెను నేను నిన్ను మరల కనులార గాంచనేరక మొదల నే జేసిన దానధర్మములు, పరోపకారములు వ్యర్థమే కదా నేను ప్రాణములు దలచుచుండు మహాత్ములు పదునాల్గవ సంవత్సరము పూర్తియగుటకు జనకుని యాజ్ఞ నెరవేర్చి మనము కలుసుకొనుటకు నీ పరిచర్యలు మరల మరల ఎవ్వాని మాట పాతివ్రత్యముతో నీతో నేను సౌఖ్యము యించెదను నేను కల్యాణము కుంటియు పియందె మనము నిలిచి ఆపిలనోగము అనుభవింతుము ఇప్పుడు నేను గాంచవలెను కష్టము అనేకము అనుభవించియు ప్రయోజనము లేకపోయెను జగత్ రక్షకుడైనాడని రక్షింతువాడు శేరేయుని యేర్పడు మరణింపవలెనది నైతని ఈ నిర్భాగ్యజీవితము గడపుట ఎందుకు కాలయాపన చేయవలెను? కావున ప్రాణము తగ్గుముచే పోయిననేమి ప్రాణము విడిచెదను కాని ఇప్పుడు రాక్షస స్త్రీలు కావలియుంది వారు నన్ను చెవిత్తురు! అని యామె తన దురదృష్టమునకు శోకించుచు భయముచే వణకుచు పూచిన అశోకవృక్షమునకు తన జడను తీసి కంఠమునకు చుట్టుకొని ఉరిపోసికొనవలెనని అనుకొనుచు కొమ్మను పట్టుకొని రాముని లక్ష్మణుని తలచుకొనుచుండ ఆమెకు శోకనాశకరము శుభసూచకములు నైన శకునములు తోచెను

పతివ్రతయగు స్త్రీ తన్ను చెరపట్ట యత్నించినవానిని తన మహిమచే భస్మము చేయగలుగును నమ్మకము మన వాఙ్మయమునందు దీనికిది గలదు సీతాదేవి అట్టి మొదల తన పాతివ్రత్యమహిమచే రావణుని దగ్ధముగావించి తన కష్టము నుండి తప్పించుకొనగలదని రామునికి విశ్వాసము హనుమంతుని కిది తెలియదు ఆతనికి అందు నమ్మకము గలదు కాని అతడు అం నుండి తిరిగివచ్చి వా లతో నిది యిట్లని చెప్పెను

శ్లో॥ సర్వథాతి ప్రకృష్టో௨యం రావణో రాక్షసాధిపః
తస్యతాం స్పృశతో గాత్రం తపసా న వినాశితమ్ ॥

సుందర 59 స 3 4 శ్లో

ఈ రావణుడు మహాతపస్వి కావున సీతాదేవిని దురుద్దేశముతో తాకియు ఇంకను జీవించియున్నాడు

శ్లో॥ విదితా న్నయమర్యాదా భర్తృశుశ్రూషణోత్తమా
యన్నిహంతి దశగ్రీవం స మహాత్మా కృతాగసమ్
నిమిత్తమాత్రం రామస్తు వధే తస్య భవిష్యతి ॥

సుందర 59 స 34 35 శ్లో

ఆమె పాతివ్రత్యమహిమ అతనిని దగ్ధము గావింపలేదనిన అతడు నిజముగ మహాత్ముడే। అట్లయ్యును అతడు సీత ననేకవిధముల బాధించి పాపము నార్జించి యున్నందున అతని తపఃఫలము త్వరగ నశింపగలదు శ్రీరాముడు అతనిపై వాడి బాణము విడిచిన దానను అతడు మరణింపగలడు

సీతాదేవి ఈవిషయమై రావణునితో నిట్లు చెప్పెను

శ్లో॥ అసందేశాత్తు రామస్య తపసశ్చాను పాలనాత్
న త్వాం కుర్మి దశగ్రీవ భస్మభస్మార్హ తేజసా ॥

సుందర 22 స 20 శ్లో

నా పాతివ్రత్యమహిమచే నిన్నిపుడే భస్మము గావింపగలను కాని నా తపము వ్యర్థమై పోవునాల్లను అదియునుగాక శ్రీరాముడు ఆపదలందు నిన్ను నీవే రక్షించుకొమ్మని ఆజ్ఞ నీయదాయెను ఆ భార మతనిపైనున్నది ఆతడేవచ్చి నన్ను రక్షింపవలెను అంత్యమున శ్రీరాముడువచ్చి తన్ను రక్షించునను నమ్మకము ఆమెకు సంపూర్ణముగ నుండెను

ఆమె బాల మనసు మెత్తనిదై దయా, కనికరమునుకలిగి ఏ ప్రాణికైనను హానిగావింప నెరని అనేకకష్టము లనుభవించుచున్నను ఒకనాడు తనకోపము నిట్లు వెళ్లగక్కెను

శ్లో॥ నీకరూపా ఉల్కా గృధ్రమండల సంకులా
అచిరేణ తు లంకేయం శ్మశాన సదృశీ భవేత్

అచిరేణైవ కాలేన ప్రాప్స్యామ్యేవ మనోరథమ్
దుష్ప్రస్థానోఽయమాఖ్యాతి సర్వేషాం వో విపర్యయమ్ ॥
నూనం లంకాహతే పాపే రావణే రాక్షసాధమే
శోషం యాస్యతి దుర్ధర్షా ప్రమదా విధవా యథా ॥
పుణ్యోత్సవ సముత్థా చ నష్టభర్త్రీ సరాక్షసీ
భ విష్యతి పురీలంకా నష్టభర్త్రీ యథాంగనా ॥

సుందర 28 స 26 27 శ్లో

ఈలంక కొద్దికాలములోనే కాంతిహీనమై పోగలదు అలక్షణములు పెక్కు లగపడుచున్నవి రావణుడు మరణించినవెంటనే ఇది వైధవ్యమునొందిన స్త్రీవలె నగును త్వరితముగనే యుద్ధమున మరణించినవారికై ఇంటింటను యేడ్పుధ్వను లెగయును ”

హనుమంతుడామె పెల్లడిసికొనుచుండర్పణున అతని వారేయని నిజమని ఆమె ప్రార్థించిన ప్రశ్నము దశరథుడు శ్రీరాముని ఒకరేయైయునను విజయమని ప్రార్థించినప్రశ్నమునకు ప్రత్యుత్తరము చెప్పుచున్నది హనుమంతుడు శ్రీరాముని వలెనే అందులకు ప్రతింపదాయెను అతడు తోగనే రాక్షసస్త్రీల మేల్కొలిపి కొర నిద్రలో వారి సంభాషణ వినుచు వినియుండినందున ఆమెతో, నీవు మాటాడు చుండిన ఈ వానరు డెవడు? ఇతడు మహాబలవంతుడుగ నున్నాడు ఈ యశోకవన మును పాడుగావించె ననిరి సీతాదేవి దాని కిట్లు బదులిచ్చెను

శ్లో॥ అథాబ్రవీన్మహాసాధ్వీ సీతా సర్వాంగసుందరీ
రక్షసాం భీమరూపాణాం విజ్ఞానే మమ కాగతిః ॥
యూయమేవాభిజానీత యోఽయం యద్వా కరిష్యతి
అహిరేవ హ్యహేఃపాదా న్విజానాతి న సంశయః ॥
అహమప్యస్య భీతాస్మి నైనం జానామి కోఽన్వయమ్
వేద్మి రాక్షసమేవైనం కామరూపిణ మాగతమ్ ॥

సుందర 42 స 8 10 శ్లో

కామరూపులైన రాక్షసులమాయలు వారికే తెలియును, మీకే తెలియవలెను పాములకాళ్లు పాములకే తెలియును ఇతడెవరో నేనెరుగను నీతడు రాక్షసుడని యెంచెదను నేనుగూడ భయపడుచున్నాను ఇది స్పష్టముగ సత్యము దాయుచు,

ఇది దారి వివాదమునకు దారితీసెను. కాని, సీతాదేవి చర్యను సమర్థించుటకు ప్రాజ్ఞు లనేకవిధముల బలికెదరు.

ఒకపక్షమువారు ఈ శ్లోకమునందు అంతరార్థ మున్నదనియు సీత యతి ప్రాయ మదియేయనియు బలికెదరు. వారీశ్లోకమునకు విపరీతార్థము కల్పింతురు. అది అసంగతమును అవివేకమునై యున్నది. మరియొకపక్షమువారు అది అసత్య మనియు ఆమె రాక్షసస్త్రీలకు నిజముచెప్ప నవసరములేదనియు పలికెదరు. స్మృతి కనుసరించి అట్టి సందర్భములందు అసత్యమాడవచ్చునని చెప్పెదరు. ఆ యైదు సందర్భములలో సరి చినయెడల ప్రపంచమునకు పలికిన అసత్యము సత్యము అసత్యము ౹ ౨ వ

శ్లో॥ వివాహకాలే రతిసంప్రయోగే ప్రాణాత్యయే సర్వధనాపహారే
విప్రస్యచార్థే హ్యనృతం వదేయం పంచానృతాన్యాహు రపాతకాని॥

బ్రాహ్మణుని ప్రాణము రక్షించుటకును లేక వాని క్షేమముకొరకును వివాహములందును లేక వధువును కొన్నిసమయములందు నీవు బ్రాహ్మణులను రక్షింపవలయును. ఆ స్థితియందు ఆ శ్లోకము విప్రస్యచార్థే అని చెప్పవలెను. సీతను సమర్థించుటకు వ్యాఖ్యాతలుపాయమును గ్రహించెను. హనుమంతునకు ఉపనయనమై అతడు బ్రాహ్మణుడనుటకు ఆధారము చెప్పుటకు కనుపించదు. వాస్తవ మేమన సీతాదేవి కష్టములలో నున్న మానవివలె మెలగెను. మనము ప్రాణాపాయములో నున్నపుడు నీతిశాస్త్రమును లెక్కింపము. మన మేమైనను చేయుదుము. ధర్మ శాస్త్రములన్ని ఆత్మరక్షణ గావించుకొనవలెనని అంతస్స్ఫురణమే ఉచితమైనది. కావున ఈ సమస్యను పరిష్కరించుటకు అదియే సులభమైనమార్గము. ఎవరును దానిని కాదనజాలరు. వాల్మీకి తన కథానాయకులను నాయికలను మానవులనియే తలంచెను. అదియునుగాక ఈ కథయందు సీతాదేవి తానే ఆపదయందు చిక్కియుండి ఆత్మ రక్షణ గావించుకొనదలచెను. హనుమంతుడు దండకల్పాతకమే ఆమెను విడిచిపోయి యుండునను రాక్షసస్త్రీలు వారి సంవాదమును విని యుండిరందురు. రావణుని ఆగ్రహమున హనుమంతుని వధించునేమో యని ఆమె భయపడెను. కావున అతనిని రక్షించుటకు ఆమె సులభమైనమార్గ మాలోచించెను. ఆక్షణమున ఆమెకు హనుమంతునితో ఆత్మీయత కలిగెను. ప్రాణాపాయసమయమున ఆమె యెట్లు ఆత్మరక్షణ గావించు కొనునో అట్లే అతని ప్రాణములనుగూడ తెగించి తన్ను రక్షింపవచ్చినవానిని కాపు

రక్షించుట, ఆమె విద్యుక్తధర్మము. అదియెంతయు సమర్థనీయము ఎల్లరును అవసరమైనప్పుడే అవశ్యమాచరింతురు కాని అసందర్భముగ సీతాదేవి అనవసరముగా రాక్షసుల హింసింపక యుండవచ్చును ఏలన తాను రక్షింపదలచినవారు తన్ను దానే రక్షించుకొన దలచరాయెను ఆమె ఈవిధముగ మాటాడుచుండగనే హనుమంతుడు లంకానగర వీధులలో నేను హనుమంతుడనువాడను సుగ్రీవుని సేవకుడను శ్రీరాముని దూతను ఈనగరము నాశము కావించెదను వేయిమంది రావణులైనను నాయెదుట నిలువజాలరు వారిని నుగ్గునూరము గావించెదను అని యెలుగెత్తి యరచెను ఆమె పలికినది అవశ్యమే అది కేవలము అనవసరము కాని అది మానవసహజము ఇచ్చట వాల్మీకి మానవస్వభావమునందలి లోగుట్టును సంపూర్ణముగ వెల్లడించెను అతడు మానవప్రకృతిని చక్కగ వాకొనినవాడు మనలో నైతికశిఖరము నందుకొన్న మహానుభావులను ప్రలోభముచే నాక్రమణమున పతితులగుదురని అతడు సూచించెను గోవిందరాజా మిశ్రవర్యులే అను కర్మయుగం స్మృతియందలి శ్లోకము నుదాహరించుచు ఇతి స్మరణాదనశక్తిః అని వ్యాఖ్యానించెను. విశేషత్తు వైదేహ్య వదన మజ్ఞానప్రతిపాదకమ్ అనేకాత్మ్య ప్రాణారో మృషావాదోఽనదోషా ఏతి ధ్వనితమ్ అని వ్యాఖ్యానించెను ఇది హనుమంతుని శక్తిసామర్థ్యము లామెకు తెలియుటలేదని వెల్లడించుచున్నది ఈ వ్యాఖ్యానము చాల సరసముగ నున్నది అంతకుమించి మన మాలోచింప నవసరములేదు

రాక్షసులు హనుమంతుని వాలమునుగాల్చి పురవీథుల త్రిప్పుచుండిరని విన్నంతనే సీతాదేవి హనుమంతునకు తెలియకయే అగ్నిదేవు నీవిధముగ ప్రార్థించెను

శ్లో॥ యద్యస్తి పతిశుశ్రూషా యద్యస్తి చరితం తపః।
యది వాస్త్యేకపత్నీత్వం శీతో భవ హనూమతః॥
యది కించిదనుక్రోశస్తస్య మయ్యస్తి ధీమతః।
యది వా భాగ్యశేషో మే శీతో భవ హనూమతః॥
యది మాం వృత్తసంపన్నాం తత్సమాగమలాలసామ్
స విజానాతి ధర్మాత్మా శీతో భవ హనూమతః॥
యది మాం తారయేదార్యః సుగ్రీవః సత్యసంగరః।
అస్మాద్దుఃఖాంబుసంరోధాచ్ఛీతో భవ హనూమతః॥

సుందర 53 స 28 31 శ్లో

చిత్తశుద్ధితో పతిసేవ చేయుదాననేని జనకతనయుల్గొ(?)నిష్ఠతో జీవించుదాననేని నిజముగ పతివ్రతనేని అగ్నిదేవా! హనుమంతునకు చల్లగ నుండుము. నే జేసిన పుణ్యమింతకు మిగిలి, దాని సేవమహావిష్ణుభాగ్యము కలదేని నాకు రక్తము నాపై దయ గలదేని అగ్నిదేవా! హనుమంతునకు చల్లగ నుండుము. హనుమంతుని ప్రాణము రక్షింపుము అని నిర్మలచిత్తయై ప్రార్థించెను.

త్రిజటా స్వప్నవృత్తాంతము మీకు జ్ఞాపకముండుండును. రాక్షసస్త్రీలు నానా బాధల పెట్టుచుండ సీతాదేవి మిగుల నార్తి చెంది ఉదాత్తురాలై బ్రతుకుట లేకయుండ త్రిజట తన స్వప్నవృత్తాంతము నామెకు విపులముగ జెప్పెను. ప్రతి సమయము లోకమునకు హితమగు శుభకరముగను జరుగనున్నది రాక్షసులను ఆతని సేనలను సమూలముగ నశింపగలడు. ఇది సర్వనాశనము కానున్నది ధర్మము మరల స్థాపింపబడును రాక్షసవనితలారా! మీరెల్లరు చాల కష్టము అనుభవింతురు. సీతను మీరు పెట్టిన బాధలు శ్రీరామునిచే పోగనే అట్టి బాధలు మీచే వరించబడుచున్న అవకాశము లభించినది మీకు వేరే గత్యంతరము లేదు. నా మాటవిని సీతాదేవి దయమీపై నుంచి క్షమించ వేడుకొనుడు ఆమె మిమ్ము రక్షింపగలదు" వాల్మీకి ఆపద్ధర్మ ఈ క్రింది శ్లోకముచే పూర్తిగావించెను.

శ్లో॥ రక్షస్యా ప్రాణతిదాలా భర్తుర్విజయ హర్షితా
అవేదదృది తత్త్వం ఖచేయం కరుణం మహత్॥

సుందర 58 వ 90 శ్లో

త్రిజట వచనములచే సీతాదేవి ఊరటచెంది కనికరముతోను అనుగ్రహముతోను తనకు శుభము కలుగుగాకని యను తలచెను. ఆమె రాక్షసస్త్రీలతో మీరు నాపైన దయనుంచి ప్రార్థించనక్కరలేదు మిమ్ము క్షమించితిని. త్రిజట పలికినది వాస్తవముగ జరిగినయెడల నేను మిమ్ముల తప్పక రక్షింతును అని పలికెను. ఆమె వారిని రక్షింప సమయము రానేవచ్చెను. రావణుడు వధింపబడి ఎల్లప్పుడు సర్వాధి పత్యమై నిలచిన శ్రీరామాజ్ఞచే హనుమంతుడు సీతకు శుభవార్త తెలిపి చేసి, మిమ్ము వలుబాధల పెట్టిన ఈ రాక్షసస్త్రీలను కొరతగోరిక గోచకటి చంపు దరమిమ్మని వేడెను. అంత సీతాదేవి చాల ఉదారముగ మాటాడి హనుమంతుని శాంతపరచి అతనికి మంచి గుణపాఠము నేర్పెను. ఆమె యుక్తితో హనుమా! ఈ స్త్రీలు స్వతంత్రులుగారు రావణాజ్ఞచే ఎట్లు గావించిరి. కావున వారిపై కోపించుట యుక్తముగాదు. నా యార్తికి కారకులు వారుగారు. నా పూర్వజన్మదుష్కృతములే

కారణము కర్మసిద్ధాంతము కడు కఠినమైనది కావున నా దురదృష్టమునకు వారిని నిందింపకుము అది దైవనిధి కాన వీరిని క్షమించితిని వారు రావణు నాజ్ఞకు తల దాల్చిరి అతడు ఇప్పుడు మరణించినందున వారు నన్నిక బాధింపరు పూర్వమొక ఎలుగుబంటు బోధించిన నీతివాక్యమును నీకు తెలిపెద వినుము వేటకాడొకడు పులి తరుముకొనగ నొక వృక్షము నెక్కెను అంతకుపూర్వమే దానిపై నొక ఎలుగుబం టుండెను పులి ఆ చెట్టుమొదట నిలిచి దానిపైనున్నాడి తన మృగజాతికి శత్రువైన వేటగాని క్రింద ద్రోయుమని సంఘాని చెప్పెను ఆశ్రయించినవానిని అన్నివిధముల రక్షింపవలయుననియు కావా నియమము నతిక్రమింపరాదనియు చెప్పి ఎలుగు నిరాకరించెను అంతట నాపులి వేటకానితో ఎలుగుబంటును క్రింద ద్రోయుమని చెప్పగ, వాడట్లే చేసెను కాని ఎలుగుబంటు అభ్యాసవశమున క్రిందపడక వేరొక కొమ్మను పట్టుకొని తన ప్రాణము రక్షించుకొనెను ఆ తరువాత పులి దానిని జూచి ఓరీ మూర్ఖపు ఎలుగా వీడెంత కృతఘ్నుడో చూచితివా? వానిని వెంటనే క్రింద పడద్రోయు మనెను ఆ ఎలుగుబంటు పరమదయాళుత్వమున ఇట్లు పలికెను ఒకడు తనకు కీడు చేసినయెడల పగతీర్చుకొనువాడు వానికి ఎదురుకీడు చేయరాదు పరోపకారనియతి అతిక్రమింపరానిది సజ్జనులకు నిష్కళంకమైన శీలమే భూషణము ఎన్ని ఆపదలు సంభవించినను వారు దానిని రక్షించుకొనవలెను సజ్జనులైనను దుర్జనులైనను వధింపదగినవారిని ఆర్యుడగువాడు కనికరించి క్షమింపవలెను ఏలన లోకమున అపరాధము చేయనివాడెవ్వడు? కావున మనము ప్రతీకారము చేయు సిద్ధాంతము దరి, మానవజాతిని నిరంతరము పీడించు పరమదుర్మార్గులపైనను కీడు చేయరాదు అని పలికెను (యుద్ధ 116 స 37-45 శ్లో)

రామాయణమునందంతటను అరణ్యకాండములోనెల్ల చాల అద్భుతము గంభీరమైన దృశ్యము నిక పరిశీలింతము ఇందు శ్రీరాముడు సీతాదేవి శీలమును శంకించి ఆమెను పరిగ్రహింప నిరాకరించె ఆమె ప్రపంచమునందు దిక్కులేనిదని తోచునట్లు నటియు ఎవరి సంరక్షణయందైనను నుండవచ్చుననియు చెప్పెను అంతవరకు మౌనముగా నుండిన ఆమె నిరాకారగా ఆమె దాంపత్యమును నిందింపబడి ఏమి చేయుటకును తోచక తుదకు గుండె నిబ్బరముతో ప్రసంగమంతయు తనపైన చూచుచుండ నాథా! క్షుద్రుడు క్షుద్రవనితను మాటాడునట్లు పరుషభాషణము లాడి తివి నేను నీవనుమానించినట్టి దానను గాను నన్ను నమ్ముమా? నమ్ము క్షమింపుము నా పాతివ్రత్యముపై శపథము చేసెదను ఎవరో కొందరు స్త్రీలు

వెఱుగ ప్రవర్తించితివి, స్త్రీ జాతినింతయు సంశయింపదగునా? నాగుణము నీకు బాగుగ తెలియదుగదా! ఇక నన్ను అనుమానించకుము. నన్ను రావణుడు తాకినందునా? నేను వివశనై యుండగ ఆతడు దేహమును పట్టుకొనెనుగాని నాయిష్టముపైగాదు. నా హృదయము పరాధీనమైనది కాదు. అది నాయధీనమై యున్నది. అది నీయందే నిలిచి యున్నది. మా యిరువురకు చిరకాలముగ కూడియుండి పెరిగిన నా పరవశత నీకు బాగుగ తెలిసియు నీవు నన్ను వీడిపోయెదవు శాశ్వతముగ హతనైతిని. హనుమంతుని నన్ను చూడ పంపినపుడే నన్ను విడనాడిన వార్తను చెప్పి పంపియుండిన యెడల నేనప్పుడే నా ప్రాణములను వదలియుందును. నీకును నీ స్నేహితులకును ఈ కష్టమంతయు తప్పియుండునుగదా! కోపముచే మంచి చెడ్డ తెలుగక నీచమానవునివలె నేను సామాన్యస్త్రీనని తలంచినట్లు మాటలాడితివి. పేరునకుమాత్రమే జనకుని కూతురనైతి భూమినుండి అయోనిజనై జన్మించితిని. ఈ విషయమును మరచితివి. ఇంతకాలము నా ప్రవర్తనను గమనింపనైతివి. మన బాల్యమున వివాహమైనది మొదలు భర్తప్రేమ గలిగియుండునని గమనించిన ప్రమాణమును కూడ మరచితివి. నేనెంతటి భక్తితో నిన్ను సేవించితినో చెప్పవలసినదానికన్న నమ్మకము లేదు. నాకు నూతన మొక్కటియే దిక్కు. లక్ష్మణా చితి పేర్చుము. ఇట్టి శోకమున నన్ను విడనాడిన పతి సమక్షమున యుండజాలను అని పలికెను. ఆ మాటలు విని లక్ష్మణుడు రాముని ముఖము చూచెను. రామునితో దుఃఖితుడై నిలిచియున్న తన మనసునకు తెలిసి లక్ష్మణుడు చితి పేర్చెను. భర్త శంకించి విడనాడిన ఈ జీవితమును భరింపజాలను. అగ్నిప్రవేశమే యీ శోకమునకు తగిన దివ్యౌషధము అని పలికెను.

శ్లో॥ చితాం మే కురు సౌమిత్రే వ్యసనస్యాస్య భేషజమ్
మిథ్యోపఘాతోపహతా నాహం జీవితుముత్సహే॥

యుద్ధ 118 స 18 శ్లో

ఉత్తరకాండమున అయోధ్యయందు సీతారాములు లక్ష్మణుడు అశోకవనమున విహరించుచుండిరి. ఆ కాలమున ఎట్టి విచారములేక సంతోషముతో వినోదముగ ప్రొద్దుపుచ్చుచుండిరి. శ్రీరాముడు సీతతోగూడి అనేకవిధముల సుఖము అనుభవించుచుండెను.

శ్లో॥ అశోక వనికాం స్ఫీతాం ప్రవిశ్య రఘునందనః
ఆసనేచ శుభాకారే పుష్పప్రకర భూషితే।

తథా తత్రాసనే రామం సంవిష్ట సాదరా
సీతామాదాయ హస్తేన మధుమైరేయకం శుచి ॥
పాయయామాస కాకుత్స్థ శచీమివ పురందరః
మాంసాని చ సుమృష్టాని ఫలాని వివిధాని చ ॥
రామస్యాభ్యవహారార్థం కింకర్యస్తూర్ణమాహరన్
ఉపానృత్యంశ్చ రాజానం నృత్యగీతవిశారదాః ॥
బాలాశ్చ రూపవత్యశ్చ స్త్రియః పానవశంగతాః
ఉపానృత్యంత కాకుత్స్థం నృత్యగీతవిశారదాః ॥
మనోభిరామా రామాస్తా రామో రమయతాం వరః
రమయామాస ధర్మాత్మా నిత్యం పరమభూషితః ॥

ఉత్తర 42 స 17 2 శ్లో

అట రామెకు తేనెయు మైరేయకమును పానీయమును త్రాగనిచ్చెను చక్కగ వదనము చేయబడిన మాంసమును నామెచే భుజింపజేసెను పిదప వారసనికలు చక్కగ శృంగారించుకొని ఆడి పాడి యెల్లరను ముగ్ధులఁగావించిరి శ్రీరాముడు విపరీతముగ భోగము ననుభవించుచు మధుపానమత్తుడై యుండెనని తలంచుట యెంచి వాల్మీకి యిట్లు వర్ణించెను

శ్లో॥ సతయా సీతయా సార్థ మాసీనో విరరాజ హ
అరుంధత్యా సహాసీనో వసిష్ఠ ఇవ తేజసా ॥

ఉత్తర 42 స 28 శ్లో

సీతా రాములు ఆ వినోదమును జూచుచు అరుంధతీ వసిష్ఠులవలె వెలసిరి.

శ్లో॥ ఏవం రామో ముదా యుక్తః సీతాం సురసుతోపమామ్
రమయామాస వైదేహీ మహన్యహని దేవవత్ ॥

ఉత్తర 42 స 21 శ్లో

అంతట

శ్లో॥ అబ్రవీచ్చ వరారోహాం సీతాం సురసుతోపమామ్
అపత్యలాభో వైదేహి త్వయ్యయం సముపస్థితః
కిమిచ్ఛసి వరారోహే కామః కిం క్రియతాం తవ ॥

ఉత్తర 42 స 30 31 శ్లో

శ్రీరాముడామెతో దేవీ! నీవు గర్భము ధరించిన చిహ్నము లగపడు చున్నవి నీకేమైన కోర్కెలున్నయెడల నాకెరిగింపుము వానిని వెంటనే తీర్చెదను అని పలికెను ఆమె చిరునవ్వుతో

శ్లో॥ తపోవనాని పుణ్యాని ద్రష్టు మిచ్ఛామి రాఘవ
గంగాతీరోప విష్టాని ఋషీణా ముగ్రతేజసామ్ ॥
ఫలమూలాశినాం దేవ పాదమూలేషు వర్తితుమ్
ఏష మే పరమః కామో యన్మూల ఫలభోజినామ్ ॥
అప్యేకరాత్రం కాకుత్స్థ నివసేయం తపోవనే
తథేతి చ ప్రతిజ్ఞాతం రామేణా క్లిష్టకర్మణా ॥

ఉత్తర 4 స 32 35 శ్లో

నాథా! నేను అరణ్యమునందలి ఋషిపత్నులంగూడి ఒక్కరాత్రైన గడప ఫలమూలాదులు భుజించి హాయిగ నుండగోరెద నని ప్రార్థించెను శ్రీరాము డది యంగీకరించెను ఇతి దురాగ్రహింపం దెండు వెలయుండు పిదప శ్రీరాముడు మరల గ్రైకొని ప్రజలకు చేరుత్రోవ జాపెరను వార్త నగరమంతయు వ్యాపించి ప్రజలెల్లను పుక్కిటిపురాణముగ చెప్పుకొనజొచ్చిరి సీత అవిధముగ పరపుకొని యుండియు శ్రీరాము డామెను క్షమించినందున మనప్రభువు అవిధముగ పరపు కొనినయెడల మనమును సహింపవలసియుండును మనకు చెడుకాలము దాపురించి నది అని ప్రజలు ఒకరితో నొకరు మాటాడుకొన జొచ్చిరి ఈ వార్త శ్రీరాముని చెవి సోకగనే అతడు తన సోదరుల రావించి ఈ కళంకమును తొలగింపవలెను దీని నేను ఎట్లైనను మాపుకొనవలెను అని చెప్పి తన మనోనిశ్చయమును వారి కెరింగించెను లక్ష్మణు డామెను గంగాతీరమునకు తీసికొనిపోయి ఒంటరిగ విడిచి దగ్గరగ నేడ్వసాగెను సీతాదేవి యతనిని ఏల దుఃఖించెద వని యడుగ లక్ష్మణుడు యథార్థము నెరిగించెను ఆమె మనసునొవ్వుట ఇది తొలిసారి కాదు ఆమె కొంత విచారించి బాగుగ నాలోచించుకొని ధైర్యముతోను విరక్తితోను లక్ష్మణుని జూచి గంభీరముగ నిట్లు పలికెను లక్ష్మణా నా చివరిమాట వినుము నేను కష్టము లనుభవించుటకే పుట్టితిని బ్రహ్మదేవుడు నాకొరకు దుఃఖమును గలిపియే సృష్టించెను నాశీలము స్వచ్ఛమైనది భర్త విడనాడదగిన దానగాను కావున పూర్వ జన్మమున నేనెవరో మహా పాత్రపానము చేసియుంటిని ఏ మహాపతివ్రతనో పతి నుండి యెడబాపియుంటిని పూర్వము పట్టాభియందు శ్రీరామునిసేవ చేసికొను

ఉండినందున నాకేలోపములను కష్టములను కలుగలేదు ఈ మౌనుల శ్రీరాముడు ధర్మాత్ముడు నిన్నేల విడనాడె నరియదగ నేనేమి నేరము చేసితిని చెప్పవలెను? లక్ష్మణా! నేనిక జీవించుట నిరుపయోగము కావున గంగలో ప్రాణములు విడచెదను కాని నా గర్భమున ఉ ఈ వంశాంకురమున్నందున నే నాత్మహత్య గావించుకొనరాదు గర్భిణి నై యున్నది నా యుత్తరావసములకును నా భర్త పదములకును నాముదుగ ప్రణమ్యము నా మాటగా ధర్మమార్గము దలగక నడచుకొనుము నా పతివి విశ్వరంగమైనది నడువకుము శాశ్వతముగ నీయందే భక్తి విశ్వాసములు గలిగియుండవలె ప్రజల అపవాదము విని నన్ను విడనాడితివి ప్రజలను నీ కోడలవలె గౌరవించి ప్రేమింపుము ప్రజలయందు సద్భావము విడనాడకుము నన్ను విడనాడుట నాకె తలయు తృప్తి కలిగినది నీవు ప్రజాసేవ చేయుచున్న యెడల నేను నీకేసిన సేవకు ధర్మము భర్తయే మనుష్యుల గురువు దైవమునై యుండెను కావున అతని సేవచుండే ప్రాణము విడచుట సాధ్యము లక్ష్మణా నేనిప్పుడు గర్భవతి నై యుంటిని శ్రీరామునకు నీది యెరుకయే। కాని నీవు కనులారా సాక్షిగ నుండుట యుక్తము అని పలికెను

అంత రామాయణమునందలి చివరిఘట్టమును పరిశీలింతము ఆ ప్రక్రియ కలు లోపవీతమైనది దానికడచే పాటి అది మని అశ్వమేధమునకు ఉపాకము ఆంద నిచె శత్రుఘ్నాంతులచే కోటమాట వెలుగదయందలేమను శ్రీరాముని కుశలవుల గుర్తించి సీతాదేవిని పిలిపింపుమని యడుగ వాల్మీకి యామెను వ్యయముగ తోడి తెచ్చెను ఆమెను స్వీకరించుటకు పూర్వము అచ్చట జేరియున్న ప్రజలు సామంతులు మంత్రులు వీంయొదుట తన పాతివ్రత్యముపై శపథము చేయుమని శ్రీరాముడామె నడిగెను సీత కాటిదిరధరించి తల్లివాల్మీ దంపూర్ణమై రాగ్యమున నిట్లు పలికెను

శ్లో॥ యథాహం రాఘవాదన్యం మనసాపి న చింతయే
తథామే మాధవీదేవి వివరం దాతు మర్హతి ॥
మనసా కర్మణా వాచా యథారామం సమర్చయే
తథామే మాధవీదేవి వివరం దాతు మర్హతి ॥
యథాతా త్సత్య ముక్తంమే వేద్మి రామాత్ పరంనచ
తథామే మాధవీదేవి వివరం దాతు మర్హతి ॥

తథా శపన్త్యాం వైదేహ్యాం ప్రాదురాసీత్ తదద్భుతమ్
భూతలాదుత్థితం దివ్యం సింహాసనమనుత్తమమ్ ॥
ధ్రియమాణం శిరోభిస్తు నాగైరమితవిక్రమైః
దివ్యం దివ్యేన వపుషా దివ్యరత్నవిభూషితైః ॥
తస్మింస్తు ధరణీదేవీ బాహుభ్యాం గృహ్య మైథిలీమ్
స్వాగతేనాభినన్ద్యైనామాసనే చోపవేశయత్ ॥
తామాసనగతాం దృష్ట్వా ప్రవిశన్తీం రసాతలమ్
పుష్పవృష్టిరవిచ్ఛిన్నా దివ్యా సీతామవాకిరత్ ॥

ఉత్త. 97 స 16 21 శ్లో

శ్రీరామచంద్రుడు తప్ప పరపురుషుని మనమునందైనను తలచియుండనిచో తల్లీ! భూదేవీ! నాకు దారినిమ్ము ఎదుటనుండి వెడలిపోయి అదృశ్యురాలనై పోయెదను ఎట్టి నిదర్శనము చూపినను నమ్మజాలని ఈ లోకులతోడను భర్తతోడను ఇక నాకేమియు పనిలేదు ఆమె యట్లు ప్రార్థింపగ అయిదుపడగలుగల నాగేంద్రులు మోయుచుండ వజ్రవైడూర్యములచే పొదగబడిన బంగారు సింహాసనము భూమినుండి వచ్చెను. భూదేవి దానిపై కూర్చుండియుండెను ఆమె సీతాదేవిని కౌగిలించి స్వాగతమిచ్చి ఈ భూమిపై నీవనుభవించిన చిక్కులు చాలును అని పలికి ఆమెను రసాతలమునకు తీసుకొనిపోయెను ఆమె మహిమను మానవులు గ్రహింపక పోయినను దేవతలు గ్రహించి ఆమెపై పూలవాన కురిపించిరి

శ్రీరాముడు మహాపురుషుడు అతనియందు మానవ లక్షణములున్నను మనలో నెక్కువ మహిమ తలపైకియున్నను పరిపూర్ణుడై వెలసెను అట్లయ్యును సీత మహాపతివ్రతయగుట నీ కఠినశిక్ష యున్నది అతడేల అంత కఠినముగ ప్రవర్తించెను? దాని నిదివరకే వివరించియుంటిని మరల తెలియజెప్పెదను శ్రీరాముని శీలము దివ్యమై దివ్యత్వ మానవత్వములు మిళితమైన మనసు దానిని చక్కగ గ్రహించి మెప్పుకొనజాలము వాల్మీకి స్వయముగ చెప్పనిదిగాక అతడు చిత్రించిన శ్రీరాముని శీలముపై నాధారపడి నేనొక మాటను గమనించెదను అతని శీలమును సీతాదేవియు సుమిత్రయు తప్ప దశరథుడు లక్ష్మణుడు భరతుడు వీరిలో నెవ్వరును అర్థము చేసికొనజాలరైరి సీతయు సుమిత్రయు మాత్రమే అతడు తన తండ్రికి చేసినవాగ్దానమును పాలింపదలచెననియు దానికై యెంతటి త్యాగమునకైనను సిద్ధపడెననియు గ్రహించిరి అతనికాలమున మరెవ్వరును దానిని గ్రహింపజాలకపోయిరి అతనినాధి

అనేకులు [illegible], [illegible], [illegible] సోదరులు ప్రజలు [illegible] [illegible] ప్రయత్నము [illegible], అతడు [illegible] [illegible] [illegible] అతి [illegible] శ్రేష్ఠమయిన [illegible] ధర్మమును [illegible] [illegible] శ్రీరాముని గొప్ప [illegible] ధర్మము [illegible] చెల్లిం[illegible] [illegible] [illegible] [illegible] అతడు శ్రేష్ఠ[illegible] [illegible] [illegible] సోదరు[illegible] [illegible] అతనిని [illegible] [illegible] స్త్రీల [illegible] [illegible] [illegible] [illegible] దేవి దుర్దశ[illegible] [illegible] శ్రీరా[illegible] [illegible]

౨౮ వ ఉపన్యాసము

సోదర సోదరీ మణులారా!

కైకేయి పేరు వినబడినంతనే మనకొక చెడుభావము కలుగును. మనలో అనుచితములైన సాధనముల ద్వారా పలుకుబడిని సంపాదించి దానిని అనుచితమైన ప్రయోజనముల కొరకు ఉపయోగించు స్త్రీకి నామము రూఢ్యముడు ఈ కావ్యమునందు చెప్పబడిన విధముగనే ఆమె యంతపైన పాత్ర గాదనుట విస్పష్టము. ఆమె కొక విధమైన సామర్థ్యము బుద్ధి కుశలత కలదు కాని ఆమె దానిని స్వలాభమునకే ప్రయోగించుకొనెను. ఆమె ఇతరులపై అధికారము చేలాయించు ప్రవృత్తి కలది. ఆమెకు అధికారదాహ మెక్కువై ఆమె నాశ్రయించినవారికి ఆధారముగనుండెను అల్లయ్యును ఆమె గొప్ప పాత్ర యనుట స్పష్టముగ గోచరించుచున్నది. ఆమె ప్రాయరాలై అసూయగలిగి అసత్యములు పలుకును. ఆమె రుమపెరించిన మార్గమంతట తన భర్తకే మరణము కలుగునని సూచించినను ఆమె వెనుదీయదాయెను. ప్రారంభమునందు ఆమె శ్రీరామునియందు వాత్సల్యము చూపి అతడామెను మాతృభావముతో ప్రేమించునట్లు నడచుకొనెను అంతేకాక ఆమెకు అపకీర్తి గుండి విమోచనము కలిగించును. ఆమె శ్రీరాముని కల్యాణగుణములను గుర్తించి వానిని మనసార మెచ్చుకొనెనని మన మామెను శ్లాఘింపవలెను. శ్రీరాముడు తన తల్లియందును ఆమెయందును అభేదముగ నడచుకొనెనని వాల్మీకి మనకు చెప్పుచున్నాడు. అంతియేకాదు శ్రీరాముడే తన పుత్రుడగు భరతునికన్న తనయెడల నెక్కువ వాత్సల్యముచూపి తనసేవ చేయుచుండెనని ఆమెయే పలుమారు చెప్పియుండెను.

సుమంత్రుడామె పట్టణమునకు పోయి యామె నడవడినిగూర్చియు తెల్పు వృత్తాంతమును మీ కెరిగించెదను. ఆమె పెక్కుమాటల చాల క్రూరముగ ప్రవర్తించెనని సుమంత్రుడు గ్రహించెను. కుమారుడు తండ్రిని కుమార్తె తల్లిని పోలెదరను నానుడి ఉదాహరించి కైకతో నీ తల్లి చరిత్రము నేనెరుంగుదును. నీ తండ్రియగు అశ్వపతికి వృద్ధ దేవతలు మృగాదులభాషను అర్థము చేసికొను వరమిచ్చెను. ఒకనాడతడు పాన్పుపైనుండి రెండు చీమల మాటాడుకొనుచుండ విని గొల్లున నవ్వెను. నీ తల్లి అతనిని ఏల నవ్వితివని యడిగెను. అతడు దానిని చెప్పకూడదనియు చెప్పినచో తాను మరణించుననియు పలికెను. అతని తల్లి నవ్వితివి

యుండి ఆమె నీవు చావుము బ్రతుకుము నేను లెక్కగొనను నీవా రహస్యము చెప్పకపోతే ప్రాణములు విడుతు నని పట్టుబట్టెను ఆ రాజా ర్తను సిద్ధపడి తెలుపగ వలదు ఆమెను చావనిమ్ము కాని ఆరహస్యము తెల్పుట వలదు అదేశిం చెను కావున నీతండ్రి యామెను విడనాడి హాయిగ నుండెను అని చెప్పి నీవు నీతల్లియంతటి దానవు నీ వామె మార్గము ననుసరించి నీ భర్త ప్రాణము తీయు దువు అని హెచ్చరించెను కాని ఆమె తనపట్టువిడువక వాస్తవముగ నిట్లే చేసెను అతడింతదూరము చెప్పినను ఆమె మోహమున యుండుటచే ఆ మాత్సర్యరాశి ఘోర మగు ఆసదంకెల్లడు మూలపై గిలచెను

ఆమె తనభర్తను వశపరచుకొని తోడి కోడండ్రను ఎంత హీనముగ చూడ వలెనో మంథరయే యిట్లు పలికెను

శ్లో॥ దర్పాన్నిరాకృతా పూర్వం త్వయా సౌభాగ్యవత్తయా
రామమాతా సపత్నీ తే కథం వైరం న యాతయేత్ ॥

అయోధ్య 8 స 37 శ్లో

శ్రీరాముడు యువరాజైనయెడల కౌసల్య పట్టపుదేవి అధికమగును నీవు యౌవనమందు ఆమెను ధిక్కరించి అవమానించితివి ఆమె మరచియుండునా? దానికి రెండు రెట్లు అధికముగ నీవిప్పు డనుభవింపవలసియుండును కైకేయి తన కిచ్చియుండినవరముల నిపుడు చెల్లింపుమని యడుగ దశరథు డామెతో

శ్లో॥ యస్యాః ప్రసాదే జీవామి యా చ మాం పర్యపాలయత్
తస్యాః కృతం మయా మిథ్యా కైకేయ్యా ఇతి వక్ష్యతి ॥

అయోధ్య 12 స 41 శ్లో

శ్రీరాముని అరణ్యమునకు పంపినయెడల కౌసల్య నన్నేమి యనునో ఆమె కింతటిబాధను కలిగించి నేనేమని బ్రతుకగలను? ఆమె నాకు సమయోచితముగ దాసివలెను సఖివలెను భార్యవలెను సోదరివలెను తల్లివలెను సేవించినది. ఆమె నెంతగనో ప్రేమించి గౌరవింపవలసినదయ్యును నీ కారణమున నే నామెను ఆదరింపనైతిని. నే నామెయెడ చేసిన తప్పు నీయెడ చేసిన అతిగౌరవము ఈ రెండును నన్నిపుడు బాధించుచున్నవి

శ్లో॥ సుమిత్రా ప్రేక్ష్య వై భీతా కథం మే విశ్వసిష్యతి ॥

అయోధ్య 12 స 73 శ్లో

ఈ శ్లోకమున ప్రత్యేకమై శీలా అను శబ్దమును ప్రయోగించి వారలందినవి సుమిత్ర కౌసల్యకన్న యెక్కువ అణకువ వివేకము గలది మానసికవికాసముగల గృహిణి కావున దశరథుడు నేను సుమిత్ర కేమని చెప్పగలను? కొంత కాని తీయు పొదుష్యనైన ఆమె మోమెట్లు చూడగలను? అని చింతించెను

తన తండ్రియు సవతితల్లియు నిచ్చిన ఆజ్ఞలను శ్రీరాముడు తెలిపిన కౌసల్య అతనితో

శ్లో॥ యది పుత్ర న జాయేథా మమ శోకాయ రాఘవ
న స్మ దుఃఖ మతో భూయః పశ్యేయ మహ మప్రజా ॥

అయోధ్య 20 వ 36 శ్లో

నీవు నాగర్భమునం దేల జన్మించితివి? నీవు జన్మించకుండిన నాకు గొడ్రాలను దుఃఖమొకటియే యుండెడిది

శ్లో॥ ఏక ఏవహి వంధ్యాయా శ్శోకో భవతి మానవః।

గొడ్రాలికి బిడ్డలు లేరనుచింత ఒకటియే యుండును

శ్లో॥ అప్రజాస్మీతి సంతాపో నహ్యన్యః పుత్ర విద్యతే ॥

అయోధ్య 20 వ 37 శ్లో

ఆమెకు వేరొకచింత యుండదు నీవు నా పుత్రుడవై జన్మించియు నా కేదశ వచ్చెనో చూడుము।

శ్లో॥ న దృష్టపూర్వం కల్యాణం సుఖం వా పతిపౌరుషే।

నేను రాజాధి రాజును వివాహమాడియు నేమిప్రయోజనము? నే నతనితో నేమిసౌఖ్య మనుభవించితిని?

శ్లో॥ అపి పుత్రేవి పశ్యేయ మితి రామాస్థితం మయా ॥

అయోధ్య 20 వ 38 శ్లో

నీవు పెరిగి పెద్దవాడై నప్పుడైనను నాకష్టములు తొలగి సౌఖ్య మనుభవించుదునని యెంతయో ఆశతోనుంటిని

శ్లో॥ సా బహూన్య మనోజ్ఞాని వాక్యాని హృదయచ్ఛిదామ్
అహం శ్రోష్యే సపత్నీనా మవరాణాం వరా సతీ ॥

అయోధ్య 20 వ 39 శ్లో

నేను నా పతులలో సుఖ్యాతి దురదృష్టవంతురాలను నీవు అరణ్య
ములకేగిన నాగతి యేమగును? నా పతులు న ... దుర్భాగ్యులాడెవరు

శ్లో॥ అతోదుఃఖతరం కిన్ను ప్రమదానాం భవిష్యతి
మమశోకో విలాపశ్చ యాదృశోయ మనంతకః॥

అయోధ్య 20 స 40 శ్లో

నా భర్తదుఃఖములకు అంతమే యుండదు. స్త్రీ జనము ... లో
చాల అదృష్టవంతురాలని యెంతురు. అమ్మ ఆ జనము ... యొక్క
కలిగిన పతియున్నను తెంతో కష్టము అనుభవించును

శ్లో॥ త్వయి సన్నిహితే౽ప్యేవ మహ మాసం నిరాకృతా
కిం పునః ప్రోషితే తాతధ్రువం మరణమేవమే॥

అయోధ్య 20 స 41 శ్లో

నీవుదు ఇరువదియైదు వత్సరములు ఎదిగినబిడ్డవై తండ్రిచేతను లోకుల
చేతను గౌరవింపబడిన నీచెంతనున్నపుడే నాకలవాక యిల్లింత నీవును అరణ్య
మున కేగినయెడల ఇక చెప్పెడి దేమున్నది? మరణమే శరణ్యము

శ్లో॥ అత్యంతం నిగృహీతాస్మి భర్తుర్నిత్య మతంత్రితా
పరివారేణ కైకేయ్యాః సమా వాప్యథ వావరా॥

అయోధ్య 20 స 42 శ్లో

నాభర్తకు నాపై యభిమాన మెప్పుడును లేదు ఇకమీద కైకేయి దాసీ
జనములకన్న అధమాధమముగ జూడబడుదును

శ్లో॥ విద్యతే ... కైకేయ్యాః ... ॥

... 4 శ్లో

పుత్రకా! నీవు వెడలిపోయినపిమ్మట నేనామె మొగమెట్లు చూడగలను?
ఆమెవలన తెల్లవరును చాల కఠినముగనే యుండును

శ్లో॥ దశ సప్త చ వర్షాణి తవ జాతస్య రాఘవ।

నీవు తప యున నైపై దాటిగ పదునేడు ... ... చెప్పుడు
తొంగునా? యని వేచియుంటిని

శ్లో॥ అపి రాజ్ఞి ... శాంతం ... మర్యాదాం పరిక్షయమ్ ॥

అయోధ్య 0 వ 46 శ్లో

అంతట ఆ రాణి వెళ్లి భరించితిని ఇక భరింపజాలను దురదృష్టవంతు రాలను నేను దుష్ప్రతీవితము గడుపవలసిన దానవైతిని

శ్లో॥ అపశ్యంతి తవ ముఖం పరిపూర్ణ శశిప్రభమ్
కృపణా వర్తయిష్యామి కథం కృపణ జీవికామ్ ॥

అయోధ్య 20 వ 47 శ్లో

నిన్ను పెంచుటకు నే నెన్నియో ఉపవాసములు వ్రతములు చేసి ఇదియంతా జరిగిన దంతయు వ్యర్థమాయెను అని పలికెను

శ్లో॥ ఉపవాసైశ్చ యోగైశ్చ బహుభిశ్చ పరిశ్రమైః
దుఃఖం సంవర్ధితో మోఘం త్వం హి దుర్గత యా మయా ॥

అయోధ్య 20 వ 48 శ్లో

భరతుడు తన మేనమామగారింటినుండి వచ్చి తండ్రి మరణమును విని తన తల్లినిగూర్చి యిట్లు పలికెను

శ్లో॥ ఆత్మకామా సదాచండీ క్రోధనా ప్రాజ్ఞమానినీ ॥

అయోధ్య 70 వ 10 శ్లో

ఓయమ్మ నా తల్లి శ్రీరాముని నెంతమాత్రము అరణ్యమునకు పంపితివి యుగాంతములు నా పెద్దతల్లియగు కౌసల్య దీర్ఘదర్శిని గావున నీ వామె నెట్లు చూచితివో నిన్ను తన తోడి చెల్లెలిగా చెప్పి చెల్లెలి దయాపరురాలుగ నడుచుకొనుచున్నది

శ్లో॥ తథా జ్యేష్ఠా హి మే మాతా కౌసల్యా దీర్ఘదర్శినీ
త్వయి ధర్మం సమాస్థాయ భగిన్యామివ వర్తతే ॥

అయోధ్య 73 వ 11 శ్లో

ఆ మహానీయురాలి కుమారుని నారచీరలు గట్టించి అరణ్యమునకు పంపియు ఇంతటితో నను గూర్చి సంతోషము పొందగలవా అని పలికెను

కైకేయి తండ్రి పెండ్లి పలుకుచుండగా దినము సుందర పట్టణమునందున పిల్లలకు చూపిన ఆపె కైకేయితో

శ్లో॥ దయితా త్వం సదా భర్తు రత్ర మే నాస్తి సంశయః
త్వత్కృతే స మహారాజో విశేదపి హుతాశనమ్ ॥

అయోధ్య 9 స 24 శ్లో

నీ వాతని ముద్దుభార్యవు. అందు సందేహములేదు నీ వాజ్ఞాపించినయెడల అతడగ్నిలోనైన దూకును నీ వతని వశస్థితిలో నుంచితివి

శ్లో॥ న త్వాం క్రోధయితుం శక్తో న క్రుద్ధాం ప్రత్యుదీక్షితుమ్
తవ ప్రియార్థం రాజా హి ప్రాణా నపి పరిత్యజేత్ ॥

అయోధ్య 9 స 25 శ్లో

అతడు నీకు కోపము తెప్పింప సాహసింపడు నీ కోపమును చూడలేడు నీకొఱకై తన ప్రాణములనైన విడువగలడు

శ్లో॥ న హ్యతిక్రమితుం శక్త స్తవ వాక్యం మహీపతిః
మన్దస్వభావే బుధ్యస్వ సౌభాగ్య బలమాత్మనః ॥

అయోధ్య 9 స 26 శ్లో

నీవు అదృష్టవంతురాలవు నీమాట జవదాటడు దానిని నీ స్వప్రయోజనము నకు ఉపయోగించుకొనుము అని ఎక్కెను

దశరథుడు కైకేయీ కోపగృహము ప్రవేశించి ఆమె తన భూషణము లన్నియు పెరికి నేలబడియుండుట గాంచి సుందరీ! ఏల ఇట్లుంటివి? నీపై నా ప్రేమ నెఱుంగవా! నీకేమి కావలయునో కోరుకొమ్ము నే నెట్టిదైనను నీయాజ్ఞ జేయ యుండనా? దంతయు నెంచెను

శ్లో॥ కః ప్రియం లభతా మద్య కో వా సుమహ దప్రియమ్

నీకై ఎవనికి కీడు గూర్చవలెనో చెప్పుము ఏ యోగ్యుని తెరువను చెదవు? ఏ దుర్మార్గునకు మేలు చేయుమనెదవు? తెలుపుము చేయుదు

శ్లో॥ దరిద్రో వా ధనాఢ్యస్త్వం కో వా ఽకించనమ్ ॥

అయోధ్య 10 స 33 శ్లో

దానికై వ్యథనొందకుము ఇట్లేల దుఃఖించెదవు?

శ్లో॥ అవధ్యో వధ్యతాం కో వా కో వా వధ్యో విముచ్యతామ్ ।

నీ సంతోషమునకై దండింపదగినవానిని వదలివేసెదను దండింపదగనివానిని దండింతును

శ్లో॥ దరిద్రః కో భవత్వాఢ్యో ద్రవ్యవాన్ వాప్యకించనః॥

అయోధ్య 10 వ 33 శ్లో

ధనికుని పేద చేసెదను బీదవానిని ధనాఢ్యుని గావించెదను

శ్లో॥ అహం చైవ మదీయాశ్చ సర్వే తవ వశానుగాః।

నేనును నా వారును నీ వశులమే

శ్లో॥ న తే కించిదభిప్రాయం వ్యాహంతు మహముత్సహే॥

అయోధ్య 10 వ 34 శ్లో

నీ మాటను నా కొల్లదే। నేను దానిని జవదాట సాహసింపను

శ్లో॥ ఆత్మనో జీవితేనాపి బ్రూహి యన్మనసేప్సితం

బలమాత్మని జానంతీ న మాం శంకితు మర్హసి॥

అయోధ్య 10 వ 36 శ్లో

నాపై నలవు దెలిసియు నీయాజ్ఞ నెరవేర్తునా లేదాయని ఏల సందేహించెదవు? నా ప్రాణమును అర్పించియైనను నీ కోరికల మన్నింతును

శ్లో॥ అవలిప్తే న జానాసి త్వత్తః ప్రియతరా మమ

మనుజో మనుజవ్యాఘ్రా ద్రామా దన్యో న విద్యతే॥

అయోధ్య 11 వ 6 శ్లో

నీవు నా ప్రాణప్రియవు పురుషులలో శ్రీరామునికన్న నాకు ప్రియతరు డెవడును లేడు

శ్లో॥ తే నాజయ్యేన ముఖ్యేన రాఘవేణ మహాత్మనా

శపే తే జీవనార్హేణ బ్రూహి యన్మనసేప్సితం।

అయోధ్య 11 వ 8 శ్లో

నీ మనస్సులో పెట్టుకొన్నదో చెప్పుము నీకన్నను ఇతరు లందరికన్నను నాకు ప్రియతముడైన శ్రీరాముని పై ఒట్టు వేసెద నని పలికెను అతడు తానేమి మాటాడుచుండెనో యెరుగడు ఆ శ్రీరామునికే యతడు హానిగావింప నుండెనని యెరుగడు అతడింకను నిట్లు పలుకదొడగెను

శ్లో॥ యం ముహూర్త మపశ్యంస్తు నజీవేయ మహం ధ్రువమ్
తేన రామేణ కైకేయి కథం తే వదవ్రియామ్ ॥

అయోధ్య 11 స 7 శ్లో

శ్రీరాముని ఒక్క నిముషమైనను చూడకుండ జాలను

శ్లో॥ ఆత్మనా వాత్మజై శ్చాన్యై ర్వృణీయం మనుజర్షభమ్
తేన రామేణ కైకేయి కథం తే వదవ్రియామ్ ॥

అయోధ్య 11 స 8 శ్లో

అట్టి శ్రీరామునిపైనను అతని కొడుకులపైనను ప్రమాణము చేసెదను

శ్లో॥ స్పృశే హృదయ మప్యేత దనుమృశ్య ద్దరస్వమే
పశ్యస్త్వమేవ కైకేయి బ్రూహి యత్తే మనస్గతే ॥
బలమాత్మని జానంతీ నమాం శంకితు మర్హసి
కరిష్యామి తవప్రీతిం సుకృతే నాపితే శపే ॥

అయోధ్య 11 స 9 10 శ్లో

నా సుకృతము సాక్షిగ ప్రమాణముచేసి చెప్పుచుంటిని నీమనము నీకోర్కెం తప్పక నెరవేర్తును అజ్ఞాపింపుము అని ఎన్నుకొంచెను కాని కైకేయికి తన కోరిక లెంత విధములైనవో తెలియును కావున ఈ ప్రమాణముల్నియు చాలవని తలంచి ఆమె అతని చింతను తీర్చ ప్రమాణములచే బద్ధునిచేయ సమకట్టెను

శ్లో॥ యథా క్రమేణ శపసి వరం మమ దదాసి చ
తచ్ఛృణ్వంతు త్రయస్త్రింశ ద్దేవా సాగ్ని పురోగమా ॥

అయోధ్య 11 స 13 శ్లో

రాజా నీవిప్పుడు చేసిన ప్రమాణముల్నియు ముప్పదిమూడుకోట్ల దేవతలు ఆలకింతురు గాక।

శ్లో॥ చంద్రాదిత్యౌ నభశ్చైవ గ్రహా రాత్ర్యహనీ దిశః
జగచ్చ పృథివీచేయం సగంధర్వా సరాక్షసా ॥

అయోధ్య 11 స 14 శ్లో

వారెల్లను దీనికి సాక్షులై యుందురుగాక

శ్లో॥ విహారాణి భూతాని గృహేషు గృహదేవతాః
యానిచాన్యాని భూతాని జానీయు ర్భాషితం తవ ॥

అయోధ్య 11 స 15 శ్లో

వారెల్లను ఆలకించినమట ఇష్టపుయుం యుడుకొనుము నీవు నాతోరనే చెప్పి తివని నన్నే తప్పిపడుగ చెయని తలపకుము ఈ విశ్వమంతయు దీని నాలకించేను

శ్లో॥ సత్యసంధో మహాతేజా ధర్మజ్ఞ స్సుసమాహితః
వరం మమ దదాత్యేష తన్మే శృణ్వంతు దేవతాః ॥

అయోధ్య 11 స 16 శ్లో

ఆమె మగవానిగాని చాలధైర్యముగ పూర్వచరిత్రనుండి గొప్పవారు ఎట్లు దుష్కరమగు వాగ్దానము లగావించియు గాని నెరవేర్చి స్వర్గ మలంకరించిన సందర్భములను ఉదాహరించెను అంతటనామె నీవు నీవాగ్దానమును చెల్లింపనియెడల యుడు గనుక నేను నీకు ధర్మమార్గమునుగూడ చూపెదను పూర్వము శిబిచక్రవర్తి అడిగినవానికి తిప్పవారికి దేహము లోని మాంసమును గోసి ఇచ్చెను

శ్లో॥ శైబ్యశ్శ్యేనకపోతీయే స్వమాంసం పక్షిణే దదౌ
అలర్కశ్చక్షుషీ దత్వా జగామ గతిముత్తమామ్ ॥

అయోధ్య 12 స 48 శ్లో

పూర్వము అలర్కుడను రాజుండెను ఎవరేది యడిగినను అది యిచ్చెడివాడు. అంధుడైన వేదవిదుడగు బ్రాహ్మణుడు సమీపించ తనకు నీ కేమి కావలెనని యడిగెను. అతడు నా కన్నులు నీకిచ్చెదను నీకన్నులు నాకిమ్ము అని కోరెను. అలర్కుడు అందులకు సమ్మతించి తన కన్నులు పెరికి అతని కిచ్చెను

శ్లో॥ సరిత్పతిస్స్వల్పాం మర్యాదాం సత్యమన్వితః
సత్యానురోధా త్సమయే స్వాంవేలాం నాతివర్తతే ॥

అయోధ్య 14 స 8 శ్లో

సముద్రుడు కూడ సత్యమును వలననే చెలియలి కట్టదాటరాడాయెను.

శ్లో॥ సత్యం సమనువర్తస్వ యదిధర్మే ధృతా మతిః
సఫల స్స వరో మేஉస్తు వరదో హ్యసి సత్తమ ॥

అయోధ్య 14 స 8 శ్లో

ఈవిధముగ నామె కఠినమగు దృష్టాంతములచే నతనిని బద్ధుని గావింపగ దశరథుడు ఆమెను నిరసించియు వేడుకొనియు బెదిరించియు దూషించియు, ప్రమాణముల గావించియు నిరుపయోగమాయెను. అంత నతడు నా కుమారుడు అమాయకుడు. అతడు అరణ్యమునకేగుమని నేనెంతమాత్రమును చెప్పకుండినను తనయా! అరణ్యమునకేగెదవా? యనినమాత్రముననే అతడు సరే యనును.

శ్లో॥ నాలం ద్వితీయం వచనం పుత్రో మాం ప్రతిభాషితుమ్ ।
సవనం ప్రవ్రజేత్యుక్తో బాఢమిత్యేవ వక్ష్యతి
యది మే రాఘవః కుర్యాద్వనం గచ్ఛేతి చోదితః ।
ప్రతికూలం ప్రియం మే స్యాన్న తు వత్సః కరిష్యతి ॥

అయోధ్య 12 స 86 88 శ్లో

అటుగాక అతడు నా యాజ్ఞ జవదాటడయెడల నేనెంతయో సంతసింతును కాని అతడట్లు చేయడు

శ్లో॥ శుద్ధభావో హి భావం మే న తు జ్ఞాస్యతి రాఘవః
సవనం ప్రవ్రజేత్యుక్తో బాఢమిత్యేవ వక్ష్యతి ॥

అయోధ్య 1 స 87 శ్లో

అంత దశరథుడు నేను మరణించినయెడల భరతుడు నాకు అంత్యక్రియలు చేయకుండుగాక అని పలికెను అనగా

శ్లో॥ ప్రియం చేద్భరతస్యైతద్రామ ప్రవ్రాజనం భవేత్
మా స్మ మే భరతః కార్షీత్ ప్రేతకృత్యం గతాయుషః ॥

అయోధ్య 12 స 92 93 శ్లో

నేను మరణించినవెనుక కైకేయినందనుడగు భరతుడు రాజ్యము చేపట్టినను అతడు నాకు అంత్యక్రియలు గావింపకయుండుగాక యని దశరథుడు మరల పలికెను

నేనిపుడు వివాదగ్రస్తమైన అంశము నొకదానిని చర్చించెదను. విషయము తేటతెల్లముగనే యున్నది కాని వాల్మీకి కొన్నియెడల ఒకవిధముగను కొన్నియెడల వేరొకవిధముగను చెప్పియున్నందున నేను దానిని పరిష్కరింప ప్రయత్నించెదను. దశరథుడు అనాలోచితముగ ఆమెకు వరములిచ్చి శ్రీరాముని రాజ్యమునుండి ఎందుకు వెడలగొట్టెను? ప్రజలు సాధారణముగ దశరథుడు తన చిన్నభార్య ప్రేమ

పాశములకిక్కి ఆమెకు లొంగిపోయెనని నమ్మరదు. రెండవవివాహము చేసికొనిన కారణము కామిగాని వృద్ధుడైనను; అది అందరకును తెలిసినదే; కైకేయి దుష్టురాలై చాల తెలివి గలిగి అతనిని సంపూర్ణముగ వశపరచుకొని తన యిష్టమొచ్చినట్లెల్ల ఆడించెను. అంతియేగాని ఆమె అసమయమున వయసున చాల చిన్నదైనందున గాదు. కొన్నివందల సంవత్సరములకు పూర్వము దేవతలు అసురులు పోరాడినపుడు దేవతల మానవప్రాణసాయము గోరినసందర్భమున అవసరము రీతి గడిసినది. మరియు రామాయణమును చక్కగ శోధించినయెడల అతడు ఆమె మోహపాశమునకు లొంగలేదని తెలియబడును. ఏలన ఆమె చాల దుర్మార్గురాలని గ్రహించినవెంటనే అతడా మోహపాశముల త్రెంచివేసెను. ఆమె ప్రభావమునకు లొంగినవాడును ఆమెకు లోనై భయపడినవాడును కాడు. కాని తాను చేసిన వాగ్దానమునకు కట్టుబడెను. ఆడినమాట తప్పని ఇక్ష్వాకువంశమున జన్మించిన సత్యవ్రతుడైనందున అతడు బద్ధుడాయెను. అతడు దానినుండి తప్పించుకొన ప్రయత్నించెను గాని వీలు కాదాయెను. అతడే యీవిధ గ చెప్పెను.

శ్లో॥ యువ తు బహవో వృద్ధా గుణవంతో బహుశ్రుతాః ।
పరిప్రక్ష్యంతి కాకుత్స్థం వక్ష్యామి కిమహం తదా ॥

అయోధ్య 12 స 66 88 శ్లో

లోకులు తన్ను గూర్చి ఏమనెదరో దశరథునకు తెలియును. అతడు కైకేయికి ఎరుకపరచియుండెను. లోకమంతయు తెలియును గావున ఈసందర్భమునను అతులే నిందింతురని అతడెరుగును. కావున శ్రీరాము దేశము ప్రవాసించినపుడు నేనేమని చెప్పగలనని యతడు దుఃఖించెను.

శ్లో॥ కైకేయ్యా క్లిశ్యమానేన రామః ప్రవ్రాజితో మయా ॥

అయోధ్య 12 స 66 శ్లో

నేను కైకేయి కోరు వరమిచ్చుటకొరకు దానిని కాదనలేక శ్రీరాముని అరణ్యమునకు పంపితిని అని చెప్పిన అది సత్యమే యగును.

శ్లో॥ యది సత్యం బ్రవీమ్యేతత్ తదసత్యం భవిష్యతి ॥

అయోధ్య 2 స 67 శ్లో

కాని నేనిట్లు చెప్పిన నన్నెవ్వరును నమ్మరు. ప్రతివారును ఈ మనసువారు అసత్యము మాటలాడితినని ప్రతివారును నన్ను నిందింతురు. అది యిప్పటి

నా యిక్కట్టు ని చెప్పి అతడింకొకమార్గ మాలోచించెను అతడు కైకేయితో నేను వృద్ధుడను నీవు చిన్నదానవు అయినను నీపదములపైబడి మ్రొక్కెదను నా ప్రార్థన నంగీకరింపుము అని బ్రతిమాలెను

శ్లో॥ న జీవితం మేఽస్తి పునః కుతః సుఖం
వినాత్మజే నాత్మ వతః కుతో రతిః ।
మమాహితం దేవి న కర్తు మర్హసి
స్పృశామి పాదా వపితే ప్రసీదమే ॥ అయోధ్య 12 స 112 శ్లో

నేను నీ పదములపైబడి మ్రొక్కెదను శ్రీరాముని వదలివేయుము అని ప్రార్థించెను

శ్లో॥ స భూమిపాలో విలప న్ననాథవ
త్స్త్రియా గృహీతో హృదయేతి మాత్రయా ।
పపాత దేవ్యా శ్చరణౌ ప్రసారితా
వుభా వసంస్పృశ్య యథాతుర స్తథా ॥ అయోధ్య 12 స 113 శ్లో

దశరథుడు నీ పాదములకు నమస్కరించెద నని చెప్పగనే మహాత్ముడగు రాజును తొలగద్రోసిన కైక తన పాదములను యెందుకు లాగెను కానీ గోప్య ప్రాప్తించినచో లోకమును దశరథుడు దీయుండెననియు నామె భావము దశరథుడు ఘోరముగ దుఃఖించుచుండినందున కనులు చరిగ గానక ఆమె పాదములపై బడి దీనముగ స్పర్శం చేయలేకపోయెను ఆమె దుర్మార్గమెంత అతిశయించెనో అది వెల్లడించును

శ్లో॥ ఏవం ప్రచోదితా రాజా కైకేయ్యా నిర్విశంకయా
నాశక త్పాశ మున్మోక్తుం బలి రింద్ర కృతం యథా ॥
అయోధ్య 14 స 11 శ్లో

అతడు వాగ్దానమను పాశముచే బంధింపబడి దానినుండి విడివడ లేకపోయెను

శ్లో॥ ధర్మబంధేన బద్ధోస్మి నష్టాచ మమ చేతనా
అయోధ్య 11 స 24 శ్లో

అతడు నాకు స్మృతిచెడి ఆలోచింపలేకుంటి ని యుద్యుక్త ధర్మమను పాశముతో బద్ధుడనైతి నని వాపోయెను

శ్రీరాముని యువరాజుగా చేయక తన కుమారుడగు భరతునే యువరాజు జేయుమని కైకేయి దశరథుని వరము నడిగినది. సుమంత్రుడు కైక గృహమున కేగెను. దశరథుడు విచారముతో నుండెను. వారితో మాటాడకుండెను. సుమంత్రుడు కైకేయిని మహారాజు శ్లోకము నందేమని యడిగెను. సుమంత్రుడు దాని విషయము ... గలవాడు. అంత కైకేయి అతనితో

శ్లో॥ సుమంత్ర రాజా రజనీం రామహర్ష సముత్సుకః
ప్రజాగర పరిశ్రాంతో నిద్రావశ ముపేయివాన్

అయోధ్య. 14 స 62 63 శ్లో

ఆత డీవిధమే కనమూసెను తన కుమారుడగు శ్రీరాముని యభిషేక విషయము లన్నియు మచ్చటించుచు రాత్రియంతయు మేల్కొనియుండెను. వానినే ధ్యానించుచు ఇప్పుడే యుండి ... రించెను

శ్లో॥ తద్గచ్ఛ త్వరితం సూత రాజపుత్రం యశస్వినమ్
రామమానయ భద్రం తే నాత్ర కార్యా విచారణా ॥

అయోధ్య 14 స 63 64 శ్లో

ఆమాటలను విని ... మని చెప్పగా నంత సుమంత్రుడు శ్రీరాము నతనికి పిలుచుకొనిరాగా శ్రీరాముడు ... తన మాట వినిపించిన ధనిర్ణయము ... మిక్కిలి విచారముగ నుండెను. అతడు కైకేయి ... తల్లీ! నాతండ్రి ఇట్లుండుటకు కారణ మేమి? నేనతని కేమి యపరాధము గావించితిని? ఏదేమైనను అతనికి నావల్ల వాడియుండెనా? అని యడుగ ఆమె యిట్లు బదులిచ్చెను

శ్లో॥ న రాజా కుపితో రామ వ్యసనం నాస్య కించన
కించిన్మనోగతం త్వస్య త్వద్భయాన్నానుభాషతే ॥

అయోధ్య 18 స 0 శ్లో

అతనికి ఏపైకీ వచ్చే లేదు అతని మనసులో నిన్ను గూర్చిన యొక సందేహమేదియో పెదవులు దాటకున్నది. అది నీకు తెల్పుటకు నీవేమనుకొందువో యని భయపడుచున్నారు

శ్లో॥ ప్రియం త్వామప్రియం వక్తుం వాణీ నాస్యోపవర్తతే
తదవశ్యం త్వయా కార్యం యదనేనాశ్రుతం మమ ॥

అయోధ్య 18 స 21 శ్లో

అతడు నాకు చేసినవాగ్దానమును నీ కెఱిగింతును నీవు దానిని తప్పక నెర వేర్పవలెను

శ్లో॥ స మహ్యం వరం దత్త్వా పురా మా మభిపూజ్య చ

అనయుయమున అతడు నన్ను చాల ఆదరించి గౌరవించెను

శ్లో॥ స పశ్చాత్తప్యతే రాజా యథాన్యః ప్రాకృత స్తథా ॥

అయోధ్య 18 స 22 శ్లో

నాకిచ్చిన వాగ్దానమున కతడు సామాన్యమానవునివలె వంతపడుచుండెను

శ్లో॥ అతిసృజ్య దదానీతి వరం మమ విశాంపతిః ।
స నిరర్థం గతజలే సేతుం బంధితు మిచ్ఛతి ॥

అయోధ్య 18 స 23 శ్లో

కుమారా! అనినమాటను తప్పనగునా! అది గతజలసేతుబంధనము గదా! అనిచెప్పి తనభర్తను ప్రతిజ్ఞాబద్ధుని గావించినట్లు శ్రీరామునిగూడ ముందుగనే తన మాట జవదాటకుండ నీవిధముగ బద్ధుని గావించెను

శ్లో॥ ధర్మమూల మిదంరామ విదితంచ సతామపి
తత్సత్యం న త్యజే ద్రాజా కుపిత స్త్వత్కృతే యథా ॥

అయోధ్య 18 స 24 శ్లో

అది మేలుగాని కీడుగాని నీ కిష్టమున్నను లేకపోయినను నీవది చేయవలెను

శ్లో॥ యది తద్వక్ష్యతే రాజా శుభంవా యదివా శుభమ్
కరిష్యసి తత స్సర్వ మాఖ్యాస్యామి పున స్త్వహమ్

అయోధ్య 18 స 26 శ్లో

నేనా విషయమంతయు జెప్పెదను

శ్లో॥ యది త్వభిహితం రాజ్ఞా త్వయి తన్న విపత్స్యతే
తతో౽హ మభిధాస్యామి న హ్యేష త్వయి వక్ష్యతి ॥

అయోధ్య 18 స 26 శ్లో

నీ తండ్రి నీకది చెప్ప జాలకపోవచ్చును కాన నేనే చెప్పెదను కాని నీవల్ల జరుగకపోనేరదని ముందుగ చెప్పవలెను అనిపలికెను శ్రీరాముడు మూర్తీభవించిన ఔదార్యము గావున తల్లి! అట్లే చేతును నీకేల సందేహము కలిగెను?

శ్లో॥ తద్బ్రూహి వచనం దేవి రాజ్ఞో యదభికాంక్షితమ్
 కరిష్యే ప్రతిజానే చ రామో ద్విర్నాభిభాషతే ॥

అయోధ్య 18 వ 30 శ్లో

నేను ఇరుమాటలాడువాడను కాను. తండ్రి చెప్పినను చెప్పకాలేకపోయినను తప్పక చేతును. నీవు చెప్పినను చాలును అని పలికెను. అంత కైక

శ్లో॥ యది సత్యప్రతిజ్ఞం త్వం పితరం కర్తుమిచ్ఛసి
 ఆత్మానం చ నరశ్రేష్ఠ మమ వాక్యమిదం శృణు ॥

అయోధ్య 18 వ 24 శ్లో

నీ తండ్రియేగాక నీవును ఇపుడు మాటనిచ్చి బద్ధుడవైతివి. వినుము చెప్పెదను. నీవు పదునాలుగేండ్లు అరణ్యమున నుండవలెను. భరతుడు నీకుబదులు యువరాజగును అని బింకముగొంతుకతో మాటాడెను.

శ్లో॥ ఏతేన త్వాం నరేన్ద్రోఽయం కారుణ్యేన సమాప్లుతః
 శోకసంక్లిష్టవదనో న శక్నోతి నిరీక్షితుమ్ ।

అయోధ్య 18 వ 39 శ్లో

నీతండ్రి నీపైని చూడజాలకనిక ఎట్లు మాటాడగలడు ?

శ్లో॥ ఏతత్కురు నరేన్ద్రస్య వచనం రఘునందన
 సత్యేన మహతా రామ తారయస్వ నరేశ్వరమ్ ॥

అయోధ్య 18 వ 40 శ్లో

నీతండ్రి గౌరవమును కాపాడి అతనికి స్వర్గప్రాప్తి కలుగునట్లు నడచు కొనుము అని పలికెను. శ్రీరాముడు తన తండ్రి వాగ్దానమును తప్పక చెల్లించునని కైకేయికి నమ్మకముండుటచే అతని ఘనతకు నిదర్శనము. దశరథుడు కైకేయి వలపుచిక్కి ఆమెకు లొంగెదనియు తన వాగ్దానమునకు బద్ధుడై అట్లు పెనగె నదియు రాణువటో ఇవన్నియు జరిగినవి. ఈ ప్రబంధమునం దెవ్వరును దీనిని తప్పుకాలేకపోయిరి. లక్ష్మణుడును దీని విశ్వసింపడాయెను.

శ్లో॥ యావత్త్వం న వనం యాతః పురాదస్మాదభిత్వరన్
 పితా తావన్న తే రామ స్నాస్యతే భోక్ష్యతేఽపి వా ॥

అయోధ్య 18 వ 16 శ్లో

తా॥ [illegible] శ్రీరాముఁడతో [illegible] వెంటనే అరణ్యమునకు బోవ [illegible] [illegible] అని వలికి [illegible] మాటాడ [illegible] నా [illegible]

శ్లో॥ [illegible] రాజా [illegible]
మూర్ఛితో [illegible] హేమభూ[illegible]

అయోధ్య 18 7 శ్లో

తా॥ [illegible] తమ్ముగూర్చి [illegible] మాడెను అని పలికి మూర్ఛపోయెను

శ్రీరాముఁడు జరిగిన వృత్తాంతమంతయు కౌసల్యతో చెప్పగ ఆమె [illegible] దుఃఖించెను లక్ష్మణుఁడామె [illegible] శ్రీరాముని [illegible] గావించెను అతడు కౌసల్యతో

శ్లో॥ న రోచతే మమాప్యేతదార్యే యద్ రాఘవో వనమ్
త్యక్త్వా రాజ్యశ్రియం గచ్ఛేత్ స్త్రియా వాక్యవశం గతః ॥

అయోధ్య 21 స 2 శ్లో

తల్లీ! శ్రీరాముని [illegible] రుచింపకున్నది

శ్లో॥ విపరీతశ్చ వృద్ధశ్చ విషయైశ్చ ప్రధర్షితః
నృపః కిమివ న బ్రూయాచ్చోద్యమానః సమన్మథః ॥

అయోధ్య 21 స 8 శ్లో

తా॥ వలపులక్కి [illegible] [illegible] చేయు [illegible] వివేకము లేని [illegible] అని [illegible] పించెను లక్ష్మణుడే [illegible] [illegible] పని [illegible]

సోదర [illegible] లక్ష్మణుడే కాదు శ్రీరా[illegible] తలచి లక్ష్మణునితో [illegible] చెప్పెను [illegible] [illegible] ప్రథమదా [illegible] శ్రీరా[illegible] [illegible] నిర్ణయించుకొని అతనితో

శ్లో॥ ధ్రువమద్య మహారాజో దుఃఖం స్వపితి లక్ష్మణ
కృతకామా తు కైకేయీ తుష్టా భవితుమర్హతి ॥

అయోధ్య 53 వ 6 శ్లో

ఆమె కోరిక ఫలించెను ఆమె కిప్పుడు సంతోషము కలిగియుండును

శ్లో॥ సా హి దేవీ మహారాజం కైకేయీ రాజ్యకారణాత్
అపి న చ్యావయేత్ ప్రాణాన్ దృష్ట్వా భరతమాగతమ్ ॥

అయోధ్య 53 వ 7 శ్లో

భరతుడయోధ్యకు తిరిగివచ్చినంతనే ఆమె యౌవరాజ్యముతో సంతృప్తి నొందక ఈ వృద్ధుని ప్రాణముదీసి తనకుమారుని రాజుగనే చేయును

శ్లో॥ అనాథశ్చైవ వృద్ధశ్చ మయా చైవ వినాకృతః
కిం కరిష్యతి కామాత్మా కైకేయ్యా వశమాగతః ॥

అయోధ్య 53 వ 8 శ్లో

ఆతడు దశరథుని కామాత్మా అని పేర్కొనును నేనతని కొక వట్టికాముకుని కూడ లేక దూరముగ నుంటిని

శ్లో॥ ఇదం వ్యసనమాలోక్య రాజ్ఞశ్చ మతివిభ్రమమ్
కామ ఏవార్థధర్మాభ్యాం గరీయానితి మే మతిః ॥

అయోధ్య 53 వ 9 శ్లో

దశరథుడు శ్రీరాముని వ్యసనము తాత్కాలిక దశయందు ఈవిధముగ సంతోష పరచుటకు అతనిని రాజ్యమునుండి వెడలగొట్టెను మానవులు ధర్మార్థములను కామముకన్న ప్రధానముగ నెంతురు కాని దశరథుడు కామమును తన ధర్మార్థముల కన్నను ప్రధానముగ నెంచెనని శ్రీరాముని అభిప్రాయము

శ్లో॥ కో హ్యవిద్వానపి పుమాన్ ప్రమదాయాః కృతే త్యజేత్
ఛందానువర్తినం పుత్రం తాతో మామివ లక్ష్మణ ॥

అయోధ్య 53 వ 14 శ్లో

నేను స్వేచ్ఛగ విహరించుటకు అంగీకరించినను ఒక స్త్రీకొరకు అతడు తన్ను సేవించు నన్ను వెడలగొట్టెను సాధారణ వివేకము పాండిత్యము లేనివాడు అటులచేయుటకు ఇష్టపడడు స్త్రీ కొరకు తనయుని తాను విడిచిపెట్టడు ఈ దినము కొడుకును కోల్పోయిన వానికి దృష్టాంతము మా తండ్రియే

శ్లో॥ అర్థ ధర్మౌ పరిత్యజ్య యః కామ మనువర్తతే
ఏవ మాపద్యతే క్షిప్రం రాజా దశరథో యథా ॥
మన్యే దశరథాంతాయ మమ ప్రవ్రాజనాయ చ
కైకేయీ సౌమ్యసంప్రాప్తా రాజ్యాయ భరతస్య చ ॥

అయోధ్య 5 స 13 14 శ్లో

కైకేయి దశరథుని వధించి నన్ను రాజ్యమునుండి వెడలనడచి భరతుని రాజుచేయుటకు మన యింటికోడలై రాజైయి దాపురించినది అని పలికెను నైతికశిఖరముల నందుకొనిన శ్రీరాముని మనసుననే యిట్టి స్వల్పాలోచనలు తాత్కాలికముగ ఆశ్రయించిన కామమును ఉండెను అతడు ఎల్లప్పుడును ఇట్లు పలుకడు అతడు త్వరితముగనే యిట్టి ఆలోచనల నణచివేయగలడు కని ఇట్టి ఆలోచనలు లోపలనుండి సందర్భానుసారముగ పైకుబుకును

ఇంతయు జరిగినప్పుడు దశరథుడు కైకేయితో నన్నంటకుమా నీతో నాకిక పనిలేదు అని పలికెను దశరథుడు వాగ్దానబద్ధుడనుటకును కామదాసుడు కాదనుటకును ఇది మరియొక దృష్టాంతము

శ్లో॥ నపశ్యతి రాజోపస్యస్య యావద్రామస్య ధూళిను
తదార్తశ్చ విషణ్ణశ్చ పపాత ధరణీతలే ॥

అయోధ్య 42 స 3 శ్లో

సీతా రామ లక్ష్మణుల రథము వేగముగబోవుచుండ దశరథుడు వారల జాడనచ్చెను కాని ధూళియే కనబడెను అదియు మణగినప్పుడు వతడు మూర్ఛిల్లి నేలకొరగెను

శ్లో॥ తస్య దక్షిణమన్వాగాత్ కౌసల్యా బాహుమంగనా
వామం చాస్యాన్వగాత్ పార్శ్వం కైకేయీ భరతప్రియా ॥

అయోధ్య 42 స 4 శ్లో

అంత కౌసల్య కుడిచేతిని కైకేయి ఎడమచేతిని పట్టుకొని అతనిని లేవనెత్తిరి అతడు కైకేయితో 'ఇక నన్నంటకుము నిన్ను త్యజించితిని నీవు నా భార్యవు గావు చుట్టమును గావు '

శ్లో॥ యే చ త్వా మనుజీవంతి నాహం తేషాం న తే మమ ।

మన సంబంధము తెగిపోయెను నీకు సంబంధించిన వారితోడను నాకు పని లేదు. '

శ్లో॥ కేవలార్థపరాం హిత్వాం త్యక్తధర్మాం త్యజామ్యహమ్ ॥

అయోధ్య 42 స 7 శ్లో

నీవు ధర్మమును త్యజించితివి. నేను నిన్ను త్యజించితిని

శ్లో॥ అగృహ్ణాం యచ్చ తే పాణి మగ్నిం పర్యణయం చ యత్ ।
అనుజానామి తత్సర్వ మస్మిన్లోకే పరత్ర చ ॥

అయోధ్య 42 స 8 శ్లో

అగ్నిసాక్షిగ గ్రహించిన నీకరమును, ప్రదక్షిణపూర్వకముగ విడిచితిని ఇహపరములందును నీవిక నా భార్యవు కావు

శ్లో॥ భరతశ్చే త్ప్రతీతస్స్యా ద్రాజ్యం ప్రాప్యైత దవ్యయమ్
యన్మే స దద్యా త్పిత్రర్థం మా మాం తద్దత్త మాగమత్ ॥

అయోధ్య 42 స 9 శ్లో

నీవు తన కిచ్చిన రాజ్యమును భరతుడు పరిగ్రహించెనేని నా యనంతరము అతడు వదలు తిలోదకములు నాకు చెందకుండుగాక అని పలికెను

అంత దశరథుడు కౌసల్య గృహమునకు పోయెను కైక అచ్చటికి పోయెను అతడును ఆమెను పిలువనంపడాయెను. కావున ఆమెను మరల చూడకనే దశరథుడు మరణించెను కావున ఆమె దుర్మార్గురాలగుటయు శ్రీరామునకు ద్రోహము చేసినదియు నగుటవలనను అతడామెను త్యజించెననుట స్పష్టము కావున కైకేయి సంతోషపరచుటకును, ఆమెయెడగల ప్రేమకలనను దశరథుడు శ్రీరాముని అరణ్యమున కంపెననుట వాల్మీకియు సమర్థింపదాయెను

దశరథుడు మరణించినపిమ్మట అతని మూడువందల ఏబదిభార్యలును అచ్చట కేతెంచి దుఃఖింపసాగిరి వారితోకలసి కైకయు వచ్చెను

శ్లో॥ కౌసల్యా బాష్పపూర్ణాక్షీ వివిధం శోకకర్శితా
ఉపగృహ్య శిరో రాజ్ఞః కైకేయీం ప్రత్యభాషత ॥

అయోధ్య 66 స. 2 శ్లో

కౌసల్య దశరథుని శిరమును తన ఒడిలో నిడుకొనెను

శ్లో॥ సకామా భవ కైకేయి భుంక్ష్వ రాజ్య మకంటకమ్
త్యక్త్వా రాజాన మేకాగ్రా నృశంసే దుష్టచారిణి ॥

అయోధ్య 66 స 3 శ్లో

ఆమె పాపాత్మురాలు గనుక, స్త్రీ సహజమైన దౌర్బల్యమున, కైకను గూర్చి, "వృద్ధుడగు భర్త జీవించియుండగనే నీ తనయుని యువరాజుగా చేయుమని కోరి అతడు స్వర్గము చేరెను నా సుతుడు అరణ్యము చేరెను కావున, నేనొంటరి నున్నాను రాజ్యము నీదే ఏలుకొను".

శ్లో॥ విహాయ మాం గతో రామో భర్తా చ స్వర్గతో మమ
విపథే సార్థహీనేవ నాహం జీవితు ముత్సహే॥

అయోధ్య 66 స 4 శ్లో

నే నెంతమాత్రమును ఇక జీవింపజాలను

శ్లో॥ భర్తారం తం పరిత్యజ్య కా స్త్రీ దైవత మాత్మనః
ఇచ్ఛే జ్జీవితు మన్యత్ర కైకేయ్యా స్త్యక్తధర్మణః॥

అయోధ్య 66 స 5 శ్లో

తనపాలిటి దైవముగు మగని విడిచి, ఇంకను బ్రదుక గోరునట్టి స్త్రీ, ఏన
వక్క నుండదు

శ్లో॥ న లుబ్ధో బుధ్యతే దోషాన్ కింపాక మివ భక్షయన్
కుబ్జానిమిత్తం కైకేయ్యా రాఘవాణాం కులం హతమ్॥

అయోధ్య 66 స 6 శ్లో

"కైక కుబ్జమాటవిని రాజును చంపినది, రఘువంశమంతయు హతమాయెను
అని ఆమె పలికెను

శ్లో॥ కైకేయ్యా దన్డధారాయాం రాఘవేణ వియోజితా
కథం పతివ్రతా స్త్రీ దుఃఖితా విరహాపదమ్॥

అయోధ్య 66 స 18 శ్లో

భర్తను గోల్పోయిన మేము భర్తను జంపిన ఈమెయొద్ద నెట్లు నివసింప
గలము అని మిగత రాణులును పలికిరి. యథార్థముగ భ్రమతొల్లిన అనేకవిధముగ
పలికిరి

శ్లో॥ పరాత్పరా తార తస్య పమేత్య సంఘశో విగర్హమాణా భరతస్య మాతరమ్
తదా నగర్యాం నరదేవసంక్షయే బభూవురార్తా నర కర్మకారిణః॥

అయోధ్య 66 స 20 శ్లో

వారెల్లరును కైకేయిని దూషించిరి

అరణ్యమునకు పోవునపుడు శ్రీరాముడు కైకతో భరతుని గౌరవమ్ముతో త్వరితముగ దూతల నంపు మని చెప్పెను కైక అందులకు సమ్మతించెను సుమంత్రుడు అరణ్యమునుండి తిరిగి వచ్చునపుడు శ్రీరాము తనతో నాతండ్రితోడను పినతల్లితోడను భరతుని తక్షణమే గౌరవించి యౌవరాజ్యాభిషేకము గావింపు మని విన్నవింపుమని పలికెను కాని కైకేయి అట్లు గావింపదాయెను భరతుని ఎదుర సంపినది వసిష్ఠుడు ఆమె అట్టిది చేయుటకే అగోచరముగ నున్నది

భరతుడయోధ్యకు వచ్చినవెంటనే తన తల్లిని కలిసికొనెను తన తండ్రి గూడ అచ్చటనే యుండునని అతని యూహ కాని అతడు తండ్రిని గాంచక తల్లిని మాత్రమే చూచెను వారియొక్క రిమర్ధ్య జగిన సంతోషము సహజముగ లేదు. కుశల ప్రశ్నము జరిగినపిమ్మట అత డామెకు సాష్టాంగముగ నమస్కరించెను ఆమె యతని శిరమును మూర్కొని తనయా! తాతగారియింట నందరు క్షేమమా? నీ ప్రయాణము సుఖముగ సాగెనా యని యడిగెను భరతు డప్పుడు క్షేమవార్తల దెలిపి నేను బయలుదేరి నేటికి ఏడు రోజులు అని జవాబిచ్చెను అతనికి అయోధ్య యందు జనాదికము దుఃఖకరముగ కనబడెను అతనికి సందేహ మొదవెను కాని అత డామెను మాటిగ ప్రశ్నించదాయెను అంత్యమున అతడు, నేను బయలు దేరి ఇది ఏడ రోజు పరివారము వెనుక వచ్చుచుండ నేనింతకు ముందు వచ్చితిని నా తండ్రి యెక్కడ? కానక్క ఇంటికి రాలేదా? అతడు సహజముగ నీవద్ద అని యడిగెను అంత కైకేయి మీతండ్రి మాయవుచెల్లను అంత్యమునపొందు మగటి పోయెనని పలికెను అతడు క్రిందపడి మూర్ఛిల్లెను అతడీందుక తెలిసిగొని నా తండ్రికి అంత్యక్రియలు గావించిన రాము లక్ష్మణుల తమ్ముడా శేషము పెక్కువనూ నుడు. కావున నేనతని దర్శించెదను తల్లీ! నాతండ్రి స్వర్గమున కేగుచు నాకేమని చెప్పమనెను? ఆ చివరిమాట విన నాసక్తి యగుచున్నది అని యడిగెను

అంత కైకేయి —

శ్లో॥ రామేతిరామ భీమసే హా సీతే లక్ష్మణేతిచ
స మహాత్మా పరంలోకం గతో గతిమతాం వరః ॥
ఇమాంతు పశ్చిమాం వాచం వ్యాజహార పితాతవ
కాలధర్మ పరిక్షిప్తః పాశైరివ మహాగజః ॥

పల్గారా ప్రే కరారాను మాగతం సీతయా సహ
లక్ష్మణంచ మహాబాహుం ప్రత్యక్షంతి పునరాగతమ్ ॥

అయోధ్య 72 స 36 38 శ్లో

సీతేమియా చెప్పడాయెను అతని చిరచిరలాడ విని రామా! సీతా! లక్ష్మణా యని దుఃఖించుచు సీతా లక్ష్మణులంగూడి శ్రీరాముడు తిరిగి వచ్చినపుడు చూడగల వారే ధన్యులు అని పలికెనని చెప్పెను కైకేయి యుత్సాహమున దానిని పర్యవసానము చేయదలంచెను కాని భరతుడు తిరిగి అడిగెను నాచెవ్వటికి పోయిరని యడుగ, వారు నారచీరలుగట్టి దండకారణ్యమున కేగిరని యామె చెప్పగనే, భరతుడు శ్రీరాముడు బ్రాహ్మణోత్తముల ధనము నపహరించెనా? దోషహీనుని చంపెనా? బాధించెనా? పరభార్యను కామించెనా? ఏల దేశ రాజ్యమునుండి వెడలగొట్టించెను? అని ప్రశ్నించెను అంత కైకేయి ఆతడు బ్రాహ్మణోత్తములకు బాధలను ఏమియు నాడి గావించడు

శ్లో॥ న రామః పరదారాంశ్చ చక్షుర్భ్యామపి పశ్యతి ॥

అయోధ్య 72 స 49 శ్లో

అతడు పరస్త్రీని కన్నెత్తియైన చూడడు అని పలికె

శ్లో॥ తమపశ్యన్ ప్రియం పుత్రం మహీపాలో మహాయశాః ।
పుత్రశోకపరిద్యూనః పంచత్వముపపేదివాన్ ॥

అయోధ్య 72 స 51 శ్లో

యథార్థముగ జరిగినంతయు చెప్పి యిట్లు సమాప్తి గావించెను

శ్లో॥ త్వయా త్విదానీం ధర్మజ్ఞ రాజత్వమవలంబ్యతామ్ ।
త్వత్కృతే హి మయా సర్వమిదమేవం విధం కృతమ్ ॥

అయోధ్య 72 స 62 63 శ్లో

నిన్ను రాజుగ చేయుటకు శ్రీరాముని అరణ్యమునకు బంపుమని పితృని చేత ఒప్పించితిని శ్రీరాముడిపుడు సీతా లక్ష్మణుల తోడ తన ప్రియకుమారుని వీడి దుఃఖమువలన పితృండ్రి మరణించెను ఇదంతయు నీకొరకే చేసితిని

శ్లో॥ మా శోకం మా చ సంతాపం ధైర్యమాశ్రయ పుత్రక ॥

కుమారా! శోకింపకుము చింతింపకుము దుఃఖింపకుము ధైర్యము వహింపుము

శ్లో॥ త్వదధీనా హి నగరీ రాజ్యం చైతదనామయమ్ ॥

అయోధ్య 72 వ 53 54 శ్లో

అకంటకమైన ఈ నగరము ఈ సామ్రాజ్యము నీ స్వాధీనమాయెను

శ్లో॥ తత్పుత్ర శీఘ్రం విధినా విధిజ్ఞై ర్వసిష్ఠముఖ్యైః సహితో ద్విజేంద్రైః ।
సంకాల్య రాజాన మదీనసత్త్వ మాత్మాన ముర్వ్యా మభిషేచయస్వ ॥

అయోధ్య 72 వ 54 శ్లో

నీవు రాజ్యాభిషేకము గావించుకొనుము అని పలికెను

భరతుడు నేను నిన్ను సంహరించెదన నా వంశమునంతయు విధ్వంసము గావించితి వని పలుమారు పలికి తీవ్రముగ దూషించినందున ఆమె దిగ్భ్రమించెను ఏమిచేయుటకును ఆమెకు తోచదాయెను అంతయు వింత త్వరితముగ దుఃఖాంతమగు నని ఆమె యెన్నడును ఊహింపదాయెను శ్రీరాముడు యౌవరాజ్యాభిషేకము పొందు నని మంథర చెడ్డగ చెప్పినను కైకేయి దానిని ఎంచి గ్రహించి ఆమెకు తన మౌక్తిక హారమును బహూకరించెను మంథర ఆమెపై తన బుద్ధికౌశలమంతయుజూపి నీవు కౌసల్యకు దాసివి యయ్యెదవు భరతుడు శ్రీరాముని అనుసరించి బ్రతుకవలసిన వాడగును శ్రీరాము భరతుని రాజ్యమునుండి వెడలగొట్టవగలడు లేదా వధింప గలడు అని పలికినప్పుడే కైకేయి మార్పుచెందెను ఆమె కౌసల్యనుగూర్చి భరతునితో

శ్లో॥ సత్యం ధర్మం పరిత్యజ్య రామం రాజ్యేభిషేక్ష్యతి
యథా కౌసల్యయా నిత్యం కలత సుత్యం దుర్మతే ॥

అయోధ్య 12 వ 46 శ్లో

నీవు ధర్మమువిడచి శ్రీరాముని యువరాజుగనుంచ ప్రస్తుతముగ కౌసల్యయొద్ద వినయించి దాస్యముగ కాలము గడుపవలెనేమి

శ్లో॥ ఏషా హ్యపి నరేశ్వరం వృద్ధాహం రామ మాతరమ్
అంజలిం ప్రతిగృహ్ణంతీం శ్రేయోమరణం మే ధ్రువమ్ ॥

అయోధ్య 12 వ 48 శ్లో

ఎవరైనను కౌసల్యకు సాష్టాంగనమస్కారము గావించినను చేతులు జోడించినను ఒకదినమైనను చూచి బ్రదుకుటకన్న మరణించుటయే మేలు అని చెప్పెను ఆమె కౌసల్యయందు అంత అసూయ కలిగియుండెను

భరతుడు కైకేయిని దూషించినపిదప ఆమె మార్పుచెందెనా లేదా! అను ప్రశ్న ఉదయించుచున్నది. మన మీకావ్యమును పరిశీలించినయెడల, ఎంత కఠిన హృదయురాలైనను, ఆమె శ్రీరాముని పై తీవ్రవాదములవలన పశ్చాత్తప్తయై తన నడవడిని దిద్దుకొనినదని స్పష్టముగ గోచరించుచున్నది. శ్రీరాముని సద్భావమును గ్రహించి, అతనితో కలిసి చివంది, అతని ప్రేమను గౌరవమును కొంతకాలము దూరగాని అధర్మమార్గమున జీవితము గడపెను, కైకేయి నైజము పిలగాదు. దీని కెందు మూలు నిదర్శనము అన్నది వాల్మీకి వానిని ప్రత్యేకముగ చెప్పకపోయినను, మన మూహించవచ్చును. భరతుడు శ్రీరాముని అయోధ్యకు తిరిగి పిలుచుకొని రావలయునని చతురంగబలములను మంత్రులను వెంటనిడుకొని అరణ్యమునకు పోయినపుడు రాణులు అతనిని వెంబడించిరి. శ్రీరాముని తిరిగి పిలుచుకొనిపోవుట కైకేయి ఇష్టము లేనియెడల ఆమె యింటియందే నిలిచియుండును కాని, ఆమె అట్లు గావించక వారిని కలిసికొనెను.

శ్లో॥ కైకేయాచ సుమిత్రాచ కౌసల్యాచ యశస్విని
రామానయన సంహృష్టా యయుర్యానేన భాస్వతా ॥

అయోధ్య. 83 వ 6 శ్లో

శ్రీరాముని పిలుచుకొనిపోవుట ఆమెకు సంతోషకరముగ నుండెను. సంహృష్టా అను పదమునందు ఆమెయు చాల సంతోషించెను. వారు రాణులైనందున ఒక్కొక్కరికి ప్రత్యేకరథముండెను. కాని వారు దారిలో ఒకరితో నొకరు కలిసి మాటాడుకొనుటకు, ఓదార్చుకొనుటకు ఒక్క రథమునందే ప్రయాణించిరి. కైకేయి వారిని కలిసికొని శ్రీరామునియందు ప్రేమగాని మాటాడినను అతనిని పిలుచుకొని రావలెనను ఉద్దేశముతో నుండెను. ఆమెయందు మార్పు అప్పుడే ప్రారంభించెను.

నేను శ్రీరామునిగూర్చి ఈ క్రింది శ్లోకమును ఇదివరకే చదివి వినిపించి యుంటిని

శ్లో॥ అనేన ధర్మశీలేన వనాత్ప్రత్యాగతః పునః
భ్రాత్రా సహ భవిష్యామి పృథివ్యాః పతిరుత్తమః॥

అయోధ్య. 112 వ 31 శ్లో

చిత్రకూటమునందు కౌసల్యా సుమిత్ర కైకేయిలు ముగ్గురును శ్రీరాముని వీడినప్పుడు దుఃఖించుచు చెప్పలేకపోవుచుండిరి. శ్రీరాముడును వారి

చెంతకు తీసికొనుటకు పోరాడక, వారి పదములంటైనను నమస్కరించి, ఆశ్రమమునకు ఏగెను ఇందు కైకేయి గూడనుండుట మనము గమనింపవలెను

యుద్ధకాండమున ఏకత్రింశదుత్తరశతతమసర్గమున భరతుడు ప్రణామంజలియై శ్రీరాముని సమీపించి, 'సోదరా! నీవు నా కిచ్చిన రాజ్యమును మరల గైకొనుము' అని ప్రార్థించెను

శ్లో॥ శిరస్యంజలి మాధాయ కైకేయ్యానందవర్ధనః।
బభాషే భరతో జ్యేష్ఠం రామం సత్యపరాక్రమమ్॥

యుద్ధ 131 స 1 శ్లో

వాల్మీకి భరతుని 'కైకేయ్యానందవర్ధనః' అని వర్ణించెను. అతడు భరతుని సాధారణముగ నిట్లు వర్ణించెదరా? కాదు. భరతుని 'కైకేయ్యానందవర్ధనః' అని రెండుసార్లయినను వర్ణించెను. శ్రీరాముని 'కౌసల్యానందవర్ధనః' అనియు లక్ష్మణుని 'సుమిత్రానందవర్ధనః' అనియు వర్ణించిరి వారు. ఇచ్చట భరతుని ఆ విశేషణముతో చెప్పుట భరతుడు శ్రీరామునకు మరల రాజ్యము నిచ్చుటను కైకేయి మెచ్చి సంతసించెనని వారి అభిప్రాయము. భరతుడు శ్రీరామునితో పదునాల్గు సంవత్సరములకు పూర్వము నీవు నా తల్లిని గౌరవించి ఆమె యాజ్ఞను శిరసావహించి నాకు రాజ్యమిచ్చి నీవు వనములకు పోతివి

శ్లో॥ పూజితా మామికా మాతా దత్తం రాజ్యమిదం మమ।
తద్దదామి పునస్తుభ్యం యథా త్వమదదా మమ॥ యుద్ధ 131 స 2 శ్లో

'నేను రాజ్యమును ఇల్లడగామాత్రమే గ్రహించితిని. దానిని నీ పాదుకలపైనుంచి పాలించి ప్రకటనము కానిచ్చి సర్వము నివేదించి మనవి చేయుచుంటిని. కావున ఈ రాజ్యమును ఎట్లు ఇచ్చితివో అట్లే మరల గ్రహింపుము' అని ప్రార్థించెను

అయోధ్యాకాండమున శ్రీరాముడు తన్ను వెంబడించు పౌరులతో 'మీరు నన్నెంతయు వెంబడించెదరు? అదేమనగా భరతుడు మీకు ప్రభువు. మీరు వానియందు ప్రీతియు, గౌరవమును కలిగియుండ వలెను. అతడు నావలెనే మీకు హితము చేయగలడు. అతడు మాయింట్రి వలెనే యోగ్యుడు

శ్లో॥ స హి కల్యాణచారిత్రః కైకేయ్యానందవర్ధనః।
కరిష్యతి యథావద్వః ప్రియాణి చ హితాని చ॥

అయోధ్య 45 స 7 శ్లో

అని పలికి, భరతుని కల్యాణగుణములను అని చెప్పెను. తన తల్లి కోరిక పాయసముచే తనకు లభించనున్న రాజ్యమును భరతుడు గ్రహించునని శ్రీరాముని అభిప్రాయము.

సుమంత్రుడు కైకను దూషించిన సందర్భమున వాల్మీకి యిట్లు వ్రాసెను

శ్లో॥ నైవ సా క్షుభ్యతే దేవీ న చ స్మ పరిదూయతే
న చాస్యా ముఖవర్ణస్య విక్రియా లక్ష్యతే తదా॥ అయోధ్య 35 - 35 శ్లో

కైక తన పట్టు విడువకుండెను. అంత సుమంత్రుడామెతో, కుమార్తెలు తమ తల్లులను, కుమారులు తమ తండ్రులను పోలియుందురు అను సామెత గలదు. కావున నీ తల్లినే పోలియుంటివి, అని చెప్పెను. అరణ్యకాండమునందు లక్ష్మణుడు శ్రీరామునితో భరతునిగూర్చి మాటాడుచు

శ్లో॥ న పిత్ర్యమనువర్తంతే మాతృకం ద్విపదా ఇతి
ఖ్యాతో లోకప్రవాదోఽయం భరతే నాన్యథాకృతః॥

అరణ్య 16 వ 34 శ్లో

అనగా సామెతను తల్లక్రిందుచేసి పలికెను. మానవులందరు బిడ్డలు వారి తల్లిగుణములు అలవరుచుకొందురు గాని, తండ్రి పోలికలు కాదు అను సామెత గలదు గాని ఎవరి కొడుకగు భరతుడు దానికి వ్యతిరేకమైనవాడు. అతడు తన ప్రత్యేక గుణమున తన తల్లిని పోలక తండ్రినే పోలెను అని పలికెను.

నేను, మరు ఉపన్యాసమున కౌసల్య సుమిత్రలనుగూర్చి మాటాడెదను. సుమిత్రయందుగల సుగుణములు కౌసల్యయందు లేవా యేమి? అట్లు కాదు. చెందిన భేదమున్నది. కాని కౌసల్య చాల మంచిగుణములు గలది. ఆమెయందు సామాన్యముగ స్త్రీలయందు చూడదగు గుణములు, మంచిలక్షణములు నుండెను. ఆమె శ్రీరాముని తల్లి యగుటయే ఆమె అదృష్టము. సుమిత్ర అట్లుగాక అసాధారణముగ వెలుగొందు ప్రత్యేకమైన వ్యక్తిత్వము గలది. ఆమె ఔదార్యము గొప్పది. ఆమె ఆధ్యాత్మికముగ కౌసల్యకన్న ఎక్కువగ అభివృద్ధి గాంచినది. శ్రీరాముని పరతత్త్వము, ఆతని లీలలను చక్కగ గ్రహించి మెప్పుకొనినది. ఆమె యొక్క బిడ్డలు ఇతరుల అంతేగాక తప్పుచేయుటయు, ప్రవాదనమును అతని యోగ్యతను కాదనిన దగ్గ వెలుగొందునని తలంచిరి. ఈ కారణముచేతనే చాల మహోన్నతము. ఉదాత్తము నగు భావములు ఆమె నోటినుండి వెడలెను.

29 వ ఉపన్యాసము

ప్రియ సోదరీమణులారా!

శ్రీరాముడు తన తండ్రియాజ్ఞానుసారము అరణ్యమునకు పోవలెనని యుండెనని తన తల్లి కెరిగించగనే, ఆమె చాల శోకించెను. కైకేయి కొడుకునకు పట్టమునిచ్చి వదలు తనకు పదునాల్గేండ్లు పూర్తిగ వసించవలెననియు రాజనగరమునందు తాను సవతులచే గౌరవముగను మర్యాదగను చూడబడుటలేదనియు వారిచేయను తను తన్నుగని పిదప అరణ్యమునకు పోయినయెడల తాను జీవింపజాలననియు తన అడవి వెంట తీసుకొని పొమ్మనియు ఆమె శ్రీరాముని అర్థించెను. అప్పుడే ఇదివరకే యున్న లక్ష్మణుడు ఆమె పక్షమున బూని తానుగూడ కొంత కోపగించి చూపు ధైర్యమువహించి తన తండ్రియెడలను సవతితల్లియెడలను తృణీకరించి, శ్రీరామునితో, సోదరా! నేనొక్కడనే వీరినెల్లను చంపి వేయుదును ఈ వృద్ధుడగు గుణహీనుడు నేర్పరను పిదప యౌవరాజ్యమున నిన్ను అభిషేకింపనేని నాకీ శస్త్రాస్త్రములెందుకు అని చాలక్రోధముగ పలికెను. తండ్రి కుమారులమధ్య పోరాటము జరుగునేమోయని కౌసల్య భీతిజెందియు, తనని ఆశయ మీరి శాంతస్వరమున శ్రీరాముని జూచి

శ్లో॥ భ్రాతుస్తే వదతః పుత్ర లక్ష్మణస్య శ్రుతం త్వయా
యదత్రానంతరం కార్యం కురుష్వ యది రోచతే ॥

అయోధ్య 21 వ 21 శ్లో

తనయా! నీ సోదరుని వాక్యముల వింటివిగ! నీ యిష్టము వచ్చినట్లు చేయు ముము అని పలికెను

శ్లో॥ యదిత్వం యాస్యసి వనం త్యక్త్వా మాం శోకలాలసామ్
అహం ప్రాయమిహాసిష్యే నహిశక్ష్యామి జీవితుమ్ ॥

అయోధ్య 21 వ 27 శ్లో

నన్ను నీ వెంట గొనిపోవ నిరాకరింపనియెడల నీవిట నిల్చి నన్ను రక్షింపుము నాకిక్కడ యోగక్షేమములు లేవు. యిచట నీకు రాజ్యము దక్కకయున్న నేను చింతింపజాలను కిన్ను నెత్తి వినిపోయినను నిలింపజాలను

నీవెంట నన్ను గొనిపోవుటయును, ఇంట నుండుటయును సమ్మతింపవేని, ప్రాయోప వేశమే నాకు శరణ్యము. ఇక నేను జీవింపజాలను. మన శాస్త్రములననుసరించి తల్లి తండ్రితో సమానమేగాక, ఇంతకు ఎక్కువ అగును. నీవు తండ్రి యాజ్ఞ బద్ధుడవైనటులే తల్లి యాజ్ఞకును బద్ధుడవు. నీ వరణ్యమునకు పోవ నే సమ్మతింపను. నీవు నా యాజ్ఞ నతిక్రమింపరాదు అని పలికెను. సంకటమునందిన ఏమి చేయుటకును తోచక శ్రీరాము డిట్లు పలికెను.

శ్లో॥ అను మన్యస్వ మాం దేవి గమిష్యంత మితో వనమ్
శాపితాసి మమ ప్రాణైః కురుష్వ స్వస్త్యయనాని మే ॥
అయోధ్య. 21 స 46 శ్లో

తల్లీ! నా ప్రాణములపై ఒట్టుగొందును. నన్ను దీవించి మంగళాశాసనముల తో యశోమానుని గావింపుము. నాకు సెలవిమ్ము అని ప్రార్థించెను. కాని కౌసల్య ఇందుకొప్పక తలించక అతని కోర్కెను నిరాకరించెను.

శ్లో॥ యథైవ తే పుత్ర పితా తథాహమ్ గురుస్స్వధర్మేణ సుహృత్తయా చ ।
న త్వానుజానామి న మాం విహాయ సుదుఃఖితా మర్హసి గంతుమేవమ్ ॥
అయోధ్య 21 స 52 శ్లో

నేటి బాధసమయమందు నన్నువదలి నీవు పోగూడదు. నేనందుకు సమ్మతింప జాలను. ఇది నా యాజ్ఞ సుమా! నీవు దానిని అతిక్రమింపరాదు అని ఖండితముగ పలికెను. దీనికంతయు జూచి శ్రీరాముడు లక్ష్మణునితో ఇది విధికృతము. దాని నెవ రెదుర్కొనగలరు? రాజ్యభ్రష్టతగుటయు దేశభ్రష్టతగుటయు దైవప్రేరితములు. దాని నెవరు తప్పింపగలరు? అది జరిగితీరును అని పలికెను.

అంత లక్ష్మణుడు, సోదరా! నీవు తరచు విధి బలీయమందువు. అది యువతి తత్వమందును. కాదనకుగాదు మన పౌరుషమును విధినిజూచి వదువవలసినవసరము లేదు. పరితపించకుము, బలహీనులు దాని నాశ్రయింతురు. మన విధికి మనమే కర్తలము అని గంభీరముగ పలికెను. అంతట కౌసల్య శ్రీరామునితో

శ్లో॥ కథం హి ధేను స్స్వం వత్సం గచ్ఛంతం నానుగచ్ఛతి
అహం త్వాను గమిష్యామి యత్ర పుత్ర గమిష్యసి ॥
అయోధ్య. 24 స 9 శ్లో

"కుమారా! దూరము వెళ్లకుము అప్పటికి నే నిన్ను వెంబడింతును అని పలికెను

ప్రతోభయములవలన కష్టములనుభవించిన తనవారెల్లను ధర్మము దొంగలుగా శ్రీరాముడు ధర్మమునందుగల సంపూర్ణవిశ్వాసమువలన బాల్యమునందే తన తల్లికిట్లాడి, ఆమెకు స్వధర్మము నిట్లు బోధించెను

శ్లో॥ కైకేయ్యా వంచితో రాజా మయి చారణ్య మాశ్రితే
భవత్యా చ పరిత్యక్తో న నూనం వర్తయిష్యతి ॥
భర్తుః కిల పరిత్యాగో నృశంసః కేవలం స్త్రియాః
స భవత్యా న కర్తవ్యో మనసాపి విగర్హితః ॥
యావజ్జీవతి కాకుత్స్థః పితా మే జగతీపతిః
శుశ్రూషా క్రియతాం తావత్ స హి ధర్మః సనాతనః ॥
అయోధ్య 24 స 11 13 శ్లో

తల్లీ! కైకేయి యిచ్చట మహారాజు యోగక్షేమములు విచారింపక మానెను నేనడవికేగుచుంటిని నీవును నన్ను వెంబడించినయెడల ఆతనికి కష్టములందు నరాదు వారెవరు? అతనిక జీవింపడు నీవు స్వప్నమందైనను పతిని విడనాడ వలదు నాతికిని మైన నీకది ధర్మమగునా? అది ప్రాచీనకాలమునుండి అనుసరింపబడు చున్న ధర్మము అని పలికెను అంత కౌసల్య

శ్లో॥ ఏవముక్తాతు రామేణ కౌసల్యా శుభదర్శనా
తథేత్యువాచ సుప్రీతా రామ మక్లిష్టకారిణమ్ ॥
అయోధ్య. 24 స 14 శ్లో

తనయా! నీ మాటనెంతయు న్యాయముగ నున్నది నే నింటనుండి ఆటులే చేసెదనని పలికెను శ్రీరాము డంతటితో తృప్తినొందక ఆమెయందా భావము గనక, నింకను బోధించెను కాని ఆమె మరల శ్రీరామునితో

శ్లో॥ అహం రామ నివర్తిన్యాం వక్తుం ముద్యే సతతమ్
నయమానాపి కాకుత్స్థ నహం వర్త్యం న గేయతా ॥
యదితే గమనే బుద్ధిః కృతాపితు రపేక్షయా ॥
అయోధ్య. 24 స 19 20 శ్లో

నేటి నవనాగరికస్త్రీలింగ లాలను వారు విన్నచో తిరస్కరించి మాటాడ గలరని తోచెదను. అంతట శ్రీరాము డామెను ధర్మముయొక్క శ్రేష్ఠతను గూర్చి తల్లి కోరెదను అతడు ధర్మమును పాలించుటకే ధీవనముండి తుది కేలించెను అతడు భర్తృైనను తండ్రియైనను తన విధ్యుక్తధర్మమేదియో తెలియజెప్పెను

శ్లో॥ వ్రతోపవాస నిరతా యానారీ పరమోత్తమా
భర్తారం నానువర్తేత సా చ పాపగతిర్భవేత్ ॥
భర్తు శ్శుశ్రూషయా నారీ లభతే స్వర్గముత్తమమ్
అపియా నిర్నమస్కారా నివృత్తా దేవపూజనాత్
శుశ్రూషామేవ కుర్వీత భర్తుః ప్రియహితే రతా ॥
ఏష ధర్మః పురా దృష్టో లోకే వేదే శ్రుతః స్మృతః
అగ్నికార్యేషు చ సదా సుమనోభిశ్చ దేవతాః
పూజ్యాస్తే మత్కృతే దేవి బ్రాహ్మణాశ్చైవ సువ్రతాః
ఏవం కాలం ప్రతీక్షస్వ మమాగమన కాంక్షిణీ
నియతా నియతాహారా భర్తృశుశ్రూషణే రతా ॥
ప్రాప్స్యసే పరమం కామం మయి ప్రత్యాగతే సతి ॥

అయోధ్య 24 స 26 30 శ్లో

అనగా: స్త్రీ ఎందరో మిగుల భక్తిగలిగి ఉపవాసములు వ్రతములు చేయుచు దేవతల పూజించుచున్నందురు శాస్త్రములందు చెప్పబడినట్టియు ఆచరణీయంబున్నట్టియు భర్తృశుశ్రూషను పాటించుచున్నందురు అంతమాత్రమే కాదు తన భర్త ననుసరించి అతని యెక్కడనుండిన్ను పాదసేవ చేయుచున్న స్త్రీయే సద్గతినొందును ఆమె పతివ్రతయై తనధర్మము నాచరించుచున్నంతకాలము దేవాలయములకు పోనక్కరలేదు ఉపవాసముల పాటించనక్కరలేదు శరీరశిక్షను [illegible] పాటించనక్కరలేదు దోషము లేదు. శాస్త్రమునందు చెప్పబడిన ధర్మముల పాటించుచునే నీ వింటియందు నిలిచి, తల్లి సేవించుచుండుము. నేను పదునాలుగు సంవత్సరముల యనంతరము తిరిగి వచ్చి నిన్ను కలసి సుఖింతును [illegible] చెప్పెను అది విన్నవించెను శ్రీరాము డావిధముగ కౌసల్యకు తన విధ్యుక్తధర్మము నెరిగింపగ ఆమె యతనితో

శ్లో॥ గమనే సుకృతాం బుద్ధిం న తే శక్నోమి పుత్రక
వినివర్తయితుం వీర నూనం కాలో దురత్యయః

గచ్ఛ పుత్ర త్వమేకాగ్రో భద్రం తేऽస్తు సదా విభో ॥

అయోధ్య 24 వ 32 33 శ్లో

తనయా! విధి చేసిన తప్పింపఁగలమా! నీవు సన్నిధము విడచి వనమునకు పోవలెననియే విధి నిర్ణయము. కావున నేను దానికి తల యొగ్గెదను. నీ దృఢ సంకల్పము నుండి నే నిన్ను మరల్పజాలను. కావున పోయిరమ్ము. నీకు మంగళమగు గాక.

శ్లో॥ న శక్యసే వారయితుం గచ్ఛేదానీం రఘూత్తమ
శీఘ్రం చ వినివర్తస్వ వర్తస్వ చ సతాం క్రమే ॥

అయోధ్య 25 వ 2 శ్లో

వివేకముగల పెద్దలమార్గ మనుసరింపుము. అన్నిసమయములందును నీ విధ్యుక్తధర్మము నాచరింపుము. త్వరగా తిరిగిరమ్ము అని పలికెను.

శ్లో॥ యం పాలయసి ధర్మం త్వం ధృత్యా చ నియమేన చ
స వై రాఘవశార్దూల ధర్మస్త్వామభిరక్షతు ॥

అయోధ్య 25 వ 3 శ్లో

ఇది రామాయణమునందు చాల ప్రసిద్ధమైన శ్లోకము. నీవు సంతోషము తోడను ఎంతో నిష్ఠతోను అనుసరించుచుంటివో ఆ ధర్మమే వనవాసమున నీ వెను వెంట కల్గు అపాయము లన్నిటియందును నిన్ను తప్పక రక్షింపగలదు. నీవు పరమ ధార్మికుడవు. నీయం దనేక కల్యాణగుణములు గలవు అని నిన్ను అన్ని యెడల అందరు రక్షింతురు. నీవు ఏ ఋషీశ్వరుల యాజ్ఞను శిరసావహించితివో ఆ సర్వ ప్రకృతులు నిన్ను రక్షించెదరు గాక అని పలికెను.

అంత ఆమె స్వయముగ హోమమును గావించి బ్రాహ్మణులకు దక్షిణల నొసఁగి శ్రీరాముని మంగళాశాసనపూర్వకముగ నిట్లాశీర్వదించెను —

ఇంద్రునకు వృత్రాసురుని సంహరించుటచే గలిగిన మంగళము నీకును గలుగు గాక. తన తల్లియగు వినతకొరకు అమృతము దెచ్చుటకు పోవనెంచిన గరుడునకు ఆమె కోరిన మంగళమే నీకును గలుగుగాక. దేవాసురులు అమృతమునకై కలహించినపుడు అదితి ప్రార్థనపై దేవత లామె పుత్రుడగు ఇంద్రుని జయమునకు గోరిన మంగళమే నీకును గలుగుగాక. శ్రీమహావిష్ణువు వామనుడై మూడడుగులచే విశ్వమంతయు వ్యాపించిన తరి ఆతనికి గలిగిన మంగళమే నీకును గలుగుగాక. అది,

ఆమె యాశీర్వదించి యుండుట సంతసించినను ఆమె హృదయమునకు సంతృ
ప్తి కలుగదాయెను అంతట ఆమె కుమారుని గౌగలించి నీ వర్ధిష్ణువంతుడవై
మొదట ఈ పదునాల్గుసంవత్సరములు తీరింది నీవు మరల ఆయోధ్యకేతెంచి రాజ్య
శ్రీ చేకొనుము మీ పూర్వులమార్గ మనుసరించుట గాంచగలుగుదును. నీవు మనవా
డిక పూర్తిగా తండ్రియాజ్ఞను నెరవేర్చి శాశ్వతమగు కీర్తిని దిక్కులలో
నంతోషింతుముగాక నే నర్చించిన సురలు మునులు పంచభూతములు తృప్తినొంది
నిన్ను అనవరతము రక్షింతురుగాక నీవు అరణ్యమునందో యా శౌర్యముగ నివ
సించి శీఘ్రముగ తిరిగిరావలెనని నాకోర్కె. దాని సఫలము చేయుదురుగాక
యని ప్రార్థించెను మన పూర్వచరిత్రలందు కథలందును అవసరమైన
సందర్భములలో తనయుల క్షేమముకొరకు వ్యాకులపడిన తల్లి వారిని రక్షింపుమని
దేవతల ప్రార్థించుట దీనికి సామ్యమగును

శ్రీరాముడు తన తల్లియొద్ద సెలవుతీసికొని తన తండ్రియొద్దకేగి ఆతనితో

శ్లో॥ ఇయం ధార్మిక కౌసల్యా మమ మాతా యశస్వినీ
వృద్ధా చాక్షుద్రశీలా చ నచత్వాం దేవగర్హతే ॥
మయా విహీనాం వరద ప్రపన్నాం శోకసాగరమ్
అదృష్ట పూర్వవ్యసనాం భూయః సంమంతు మర్హసి ॥
పుత్రశోకం యథానర్చ్ఛే త్త్వయా పూజ్యేన పూజితా
మాంహి సం చింతయంతీ సా త్వయి జీవేత్తపస్వినీ
ఇమాం మహేంద్రోపమజాత గర్ధినీమ్
తథా విధాతుం జననీం మమార్హసి
యథా వనస్థే మయి శోక కర్శితా
న జీవితం న్యస్య యమక్షయం వ్రజేత్ ॥

అయోధ్య 38 స 16 18 శ్లో

తండ్రీ! నా తల్లి సన్మార్గచారిణి అమిత క్లేశముననున్నది నన్ను మరివ్నాసైన
నిందించదు కావున నే లేనిసమయమున తన్ను దలచుకొనుచు కృశించకుండ
నామెను రక్షింపుము అని వేడుకొనెను

పిమ్మట కౌసల్యయొద్దకేగి ఆమె సెలవు తీసికొనుసందర్భమున, కౌసల్య

సీతా నీవు నీ నాథునితో వనమునకేగ నిశ్చయించిన పాతివ్రత్యము నీవలె భర్తను
ందగించి అతని సుఖదుఃఖములను పంచుకొనిన స్త్రీ చాల యరుదుగనుండును

శ్లో॥ అసత్యస్సర్వలోకేఽస్మిన్ సతతం సత్కృతాః ప్రియైః
భర్తారం నానుమన్యంతే వినిపాత గతం స్త్రియః ॥
ఏష స్వభావో నారీణా మనుభూయ పురాసుఖమ్
అల్పామప్యాపదం ప్రాప్య దుష్యంతి ప్రజహత్యపి ॥
అసత్యశీలా వికృతా దుర్గ్రాహ్య హృదయాస్సదా
యువత్యః పాపసంకల్పాః క్షణమాత్రా ద్విరాగిణః ॥
నకులం నకృతం విద్యా నదత్తం నాపి సంగ్రహమ్
స్త్రీణాం గృహ్ణాతి హృదయ మనిత్య హృదయా హితాః ॥
సాధ్వీనాం హి స్థితానాం తు శీలే సత్యే శ్రుతే స్థితే
స్త్రీణాం పవిత్రం పరమం పతిరేకో విశిష్యతే ॥
సత్వయా నావమంతవ్యః పుత్రః ప్రవ్రాజితో మమ
తవ దైవతమస్త్వేష నిర్ధన స్సధనోఽపివా ॥

అయోధ్య 39 స 20 28 శ్లో

సాధారణముగ స్త్రీలే స్త్రీలను తీవ్రముగ విమర్శింతురు పురుషులు స్త్రీలనంత తరుచుగ విమర్శింపజాలరు కౌసల్య ఆమెతో సంపదగలిగి సౌఖ్యము గూర్చు పతిని, భార్య భర్త ననుసరించియుండుట సర్వసామాన్యమే। కాని ఆపదయందు కష్టసుఖములందియు పిదప భర్త పేదైన అనవసరమప్పు సౌఖ్యము తగ్గినను పిరి లగినను భార్య యతనిని నిందించి విడనాడును అది పరిపాటి కాని నేనిట్టి తీవ్ర గు నిందారోపణ నాపాదింపజాలను కాని మన వాఙ్మయమున ఇట్టి దృష్టాంత ఙ్ఞ చెప్పుచున్నవి సాధ్వీ భర్తవాఙ్మయమునందును అవి లేకపోలేదు స్త్రీ స్వాతంత్ర్యగ మృదగనిదని నిందించి తిరస్కరింగరాదుదురు కాని వారి హృదయములను నిజముగ గ్రహించిన వారరుదు కౌసల్య యింతను నాకుమాతుడు నిగుల యోగ్యుడు గదే నిర్ధనుడైనను పతి తొలగినను నీవతని దైవముగ నారాధింపవలెను అని ఉపదేశించెను సీతాదేవికీ యుపదేశము అనవసరము అట్లయ్యును దీనిని స్వీకరించుచు ఆమె కౌసల్యకు నమస్కరించెను సీతా రామ లక్ష్మణులు ఆగమ్యదని

ఆశ్రమమునకు పోయినపుడు అగస్త్యుడు అతనితో స్త్రీలనుగూర్చి యిట్లు పలికెను

శ్లో॥ ఏషాహి ప్రకృతిః స్త్రీణా మాసృష్టే రఘునందన
సమస్థ మనురజ్యంతి విషమస్థం త్యజంతి చ॥ అరణ్య 13 స 5 శ్లో

రాఘవా! సృష్టి ఆరంభము నుండియు స్త్రీలు తమ భర్తలు మంచిదశయందుండి సౌఖ్యము ననుభవించునపుడు వారిని ప్రేమతో ఆదరింతురు వారు దురదృష్టవంతులైనపుడు వారిని విడనాడెదరు అని పలికెను కావున ఈనాటి స్త్రీలేకాక ప్రాచీనకాలపు స్త్రీలకును దాని వృత్తమును యెంచెదను మేమెంత పతివ్రతలమైనను ఈరీతి ఉండగ నీ విధముగ అత్త గృహస్థాశ్రమము చెప్పుచున్నది. వాస్తవమునకు ప్రాచీనకాలపు స్త్రీకి అధికస్వాతంత్ర్య ముండెడిది ఆమె పెండ్లి చేసుకొని ఆనాటి పెద్దలగ జీవయాత్ర గడపెడిది ఈనాడామెకు నైతికముగ దాడులు చెల్లుచున్నవి ఆమె తన స్వాతంత్ర్యమును కోల్పోయెను అగస్త్యుని స్త్రీలను గురించి చెప్పి పరించెను

శ్లో॥ శతహ్రదానాం లోలత్వం శస్త్రాణాం తీక్ష్ణతాం తథా
గరుడానిలయోః శైఘ్ర్య మనుగచ్ఛంతి యోషితః॥
అరణ్య 13 స 6 శ్లో

స్త్రీజాతిని మెరుపులవలె చంచలమైనది వారి మనస్సు వ్యక్తమవదు ఎవరును నమ్మ గదు వారిమాటలు ఆయుధముల వలె మొనల కరుకైనవిగా నుండును వారి నడవడి గరుడ వాయువేగముతో పోలినదై యుండును వారు ఏ నియమమునకును ప్రతిగ కట్టుబడియుండరు సుమిత్ర శ్రీరాముని యడల కార్యదక్షుడగు లక్ష్మణుడు తామెద్ద సెలవు తీసుకొను సందర్భమున ఆమె యతనితో

శ్లో॥ సృష్టస్త్వం వనవాసాయ స్వనురక్తః సుహృజ్జనే
రామే ప్రమాదం మా కార్షీః పుత్ర భ్రాతరి గచ్ఛతి॥
వ్యసనీ వా సమృద్ధో వా గతిరేష తవానఘ
ఏష లోకే సతాం ధర్మో యజ్జ్యేష్ఠవశగో భవేత్॥
ఇదం హి వృత్త ముచితం కులస్యాస్య సనాతనమ్
దానం దీక్షా చ యజ్ఞేషు తనుత్యాగో మృధేషు చ॥
అయోధ్య 40 స. 5 7 శ్లో

తనయా! నీవు శ్రీరామునితోడ నరణ్యములకుఁ బోవుటకే జన్మించితివి నీ తనిని ఒక తండ్రివైనను ఏమరియుండదగదు అతని సేంతము గౌరవముగ సేవించుము అరదే నీకు శరణ్యము దానము యజ్ఞదీక్ష యుద్ధమున మరణము ఇవి సనంతము జన్మించిన వారికందరకును సహజలక్షణము

శ్లో॥ లక్ష్మణం త్వేవ ముక్త్వాహి వంసిద్ధం ప్రియ రాఘవమ్
సుమిత్రా గచ్ఛగచ్ఛేతి పునః పున రువాచతమ్
రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్
అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛతాత యథాసుఖమ్ ॥

అయోధ్య 40 స 8 9 శ్లో

లక్ష్మణా! నీ జీవితమునందొక గొప్పమార్పు రావలసియున్నది కాని నీకు భయపడి మార్పుగాదు నీతండ్రిగాదు తల్లిగాదు ప్రియమైన అయోధ్యయుగాదు నీవు వదలుటలేదు. ఏలన శ్రీరాముడే నీ జనకుడు సీతయే నీ జననీ అడవియే అయోధ్య నీవు వారితోడనే యున్నటవే యుంటివి కావున పోయిరమ్ము నీకు శుభమగుగాక అని ఆమె పలికెను

కొన్ని సర్గలు గడచినపిమ్మట సీతా రామ లక్ష్మణులు అరణ్యమునకు పోయిన పిమ్మట దశరథుడు వారి వియోగదుఃఖము భరింపజాలక దుఃఖించుచు పాన్పుపై బడియుండగ కౌసల్య అతని ప్రక్కన గూర్చుండి తన అశ్రోపము విల్లు వెదఁజల్లుచు శ్రీరాముని తలచుచు కైకేయి, తన గాఢమైన క్రోధము నెరవేర్చుకొనెను అను ఆ క్రోధమను విషమును శ్రీరామునిపై వదలి తనుమనము విడదీసి ఆడసర్పము రీతి ఇంటియందు మెసలుచు నాకు భీతిగొలుపుచున్నది శ్రీరాముడు బిచ్చమెత్తి తిని తినను వాకిటకెదుట దింపలేనుంచి కైకేయికి దాసురైయుండినను నేను తృప్తి నొందియుందును విద్యాగ్ని హోత్రియగు బ్రాహ్మణుడు అమావాస్య పూర్ణిమలందు నివరం చేయవలసిన హవిస్సును రాక్షసుల కిచ్చినట్లు నీవు రాజ్యమును కైకకిచ్చితివి శ్రీరాముని రాజ్యమునుండి వెడలగొడితివి చేత కోదండమునుబట్టి శస్త్రాస్త్రములు ధరించిన పురుషపుంగవుడు అయిన పోవరుడగు వెంబడింప గజరాజవలె నిద్దురలేక తిరుగవలసి వచ్చెనుగదా జనకమహీగ సింహనంతోషముతో వెలుగొందుచు పాయసమున ఉత్తమస్థితి నొందవలయు నపుడయునుక కైక ఆజ్ఞకై వారిని కానలు బ్రోచినవి. అట్టివారలు పేద వెల్లంటులు వలె వారెట్లు జీవింపగలరు! వదువాంగేదురు

గడచినట్లయి తనకెఱుకనవే శ్రీరాముడు సీతా లక్ష్మణులంగూర్చి ఇంటి కెదురెం డాదుఃఖము చెప్పుచు నాపగలేమ? వారిరాకకై ఎల్లరను తోరణధ్వజములతో నలంకింపబడిన అయోధ్య పూర్ణిమనాటి సముద్రమువలె సంతసమున మిన్నంగినదయిన ఎవ్వరు వత్తురు? నాకుమారుడు కౌసల్యను సీతను గూర్చి, అప్పుడు వెనుకాడు కొ నరె నీవు చెప్పుడు ప్రవేశింతురు? రాజమార్గమున పేరోలగములు వారి నాహ రించుచు లాజలెప్పుడు చల్లగలరు? కుండలములు చెవుల ప్రేం కా ఉదరముల చేరబట్టి పర్వతశిఖరములవదగు నాడోవరుల పుర ప్రవేశమును జూడ పుణ్య మెవ్వ రిప్పుడు బ్రాహ్మణులాదరు ఫలములను కన్యల పుష్పములను చేతగొని అందరకు పంచిపెట్టు పురజనులు తాముదయించుగుండు ఎన్నడు సంతసింతురు? ధర్మాత్ముడగు నా కొడుకు దేవతల వలె వర్ధిల్లుదు వర్షాకాలమువాదే యింకను మహాత్ముడు అతడు నన్ను సం పింపి ఎప్పుడు నాకరాకకు ప్రమలవలె వేనెంకయు సంతసింతును పూర్వజన్మమున న తల్లుల దూడలు బ్రాప్తి నిర్దం చెందరకో వారి తల్లులనుండి ఎడబాపియుండును ఆ పాపము నన్నిప్పుడు గోడు గుడుచుచున్నది. సింహముచే హింసింపబడిన గోవ దూడ లేగ నెడబాసినట్లు నేను కైకేయి క్రూరకార్యముచే పాపనయి నెడబాసితి వర్ష దుఃఖములు పెనలొత్తు పారంగతుడగు నా దిక్కైనట్టి శత్రువు నెడబా సియుంచెను ఈ నా పుత్రశోక తాపమువలన గలిగిన అగ్ని నాశరీరమును దహించు చున్నది

అయోధ్య 43 స

ఆమె యీ విధముగ ఆలాపించుచుండ సుమిత్ర తాను వివేకముతోడ నామె కవ క్షత్రధర్మమును బోధించి యూరడించెను శోకరూపమున కలంకపడి వారియందుగల శోకమిప్పుడు స్పష్టముగ గోచరించుచున్నది సుమిత్ర ఆయా విషయములను సూక్ష్మరూపమున గ్రహింపగలదు కావున చాలవిస్తరముతో ను ఆమెయు కౌసల్యవలె తన కుమారుడు నెడబాసెను, సీతా రాముల కైంకర్యమును దక్క గ్రహించినందున అంతగ దుఃఖపడదు కాదు వారు ధర్మమునకు కట్టుబడి అనఘ కట్టము పోయినదియు అది అతిక్రమింపరానిదనియు నామె గ్రహించెను

సుమిత్ర కౌసల్యతో నీవెందుకు దుఃఖించెదవు? నీ కుమారునందు జాలి కెం దుఃఖించ నవసరము లేదామెకు లోకమునకెల్ల తల్లివందు నీవె కదా ధన్యవు ! కుమారునందు సుగుణములన్నియు నొప్పియున్నవి మీకు శాశ్వతమైన కీర్తి గలించునట్లు యతడు దరలక్షణముల బోయెను. అతడు తన తండ్రి వాగ్దానమును నెరవేర్చి అతనిని సత్యవాదిని చేయుటకే నిశ్చయించెను అతడు ధర్మమునందునిలిచి, పెద్ద

నడచిన పవిత్రమగు మార్గము ద్రొక్కి మోక్షము పొందజాలెను దానికై శోకింప
చెందుండు; నా కుమారుఁడగు లక్ష్మణుడు చాల అదృష్టవంతుఁడు కళంకములేని శీలము
గలిగి అభిరామమునందును తడంగలిగి శ్రీరామునకు పాదసేవచేయు తలంపున
అతఁడు శ్రేష్ఠమగు బ్రహ్మమార్గము ననుసరించెను వనవాసమునందలి కష్టములను
పూర్తిగ నెరిఁగియు సీత తన విద్యుక్తధర్మమును నెరవేర్చుటకు తన భర్తను వెంబ
డించెను తన కీర్తిధ్వజము అల్లలనాడునట్లు ఇహపరములందును శ్రీరాముఁడు
పొందజాలని సౌఖ్యము సీతయు నందెను అతఁడు ధర్మస్వరూపుఁడు అతని స్వరూప
మగు శీలమును సాటిలేని పవిత్రము విశ్వవ్యాప్తమైనది సూర్యుఁ డతని తాపము
గూర్పఁడు వాయువు చల్లనిపిల్లగాడ్పుల నతనిపై వీచగలఁడు తయవించుచున్న
శ్రీరామునిపై శీతకిరణుడు తండ్రియట్లు తన చల్లని కరములతో సౌఖ్యమొసర్ప
గలఁడు శ్రీరాముఁడు దండకారణ్యమునందు రాక్షసులను వధించినపుడు బ్రహ్మ
దేవుఁడు స్వయముగ వచ్చి అనేకదివ్యాస్త్రముల నొసంగెనట మరుసటిదినము కాన
నతఁడు రావణునందు భీకరత [illegible] సంచరింపగలఁడు అతనికరములు తాకినంతనే
శత్రువులు పూర్తిగ నశింపగలరు ఈ ప్రపంచమంతయు నతని కైవసమగును
కీర్తియు [illegible] వ్యాపించుచుండు అతఁడు [illegible] పూర్తిచేసి
విజయోత్సాహము [illegible] సూర్యునకు సూర్యుఁడును అగ్నికి అగ్నియు
పరబ్రహ్మము [illegible] లక్ష్మికి లక్ష్మియు కీర్తికి కీర్తియు [illegible]
[illegible] పుత్రునకు [illegible] మంచుచు నన
[illegible] సోదరులారా [illegible] లక్ష్మణునిగూర్చి అతి
[illegible] దుఃఖించుచుండెను
[illegible] పానీయములు
[illegible] దుర్లభ మేదియుండదు [illegible]
ములు [illegible] లక్ష్మణుడు సుందరుఁడగు అతనికి దుర్లభ మేదిగలదు; కావున కౌసల్య
అతనిగూర్చి దుఃఖించకుము నామాట నమ్ముము [illegible] ముందుగనే చెప్పుచుంటిని
[illegible] వనమునుండి తిరిగివచ్చి [illegible] అయోధ్యకు [illegible]
[illegible] ఇప్పుడు కంట తడిపెట్టుచున్న నీవు,
అతఁడు రాజ్యాభిషిక్తుడై వచ్చిన ఆనందాశ్రువులు విడువగలవు మాదిరి నీవు మంచి
[illegible] శ్రీరాముని [illegible] ఈ ముట్టుచుండువారు [illegible]
[illegible] తరిగి [illegible] కాలము గడువవలసియున్నది. శ్రీరాముని
[illegible] శ్రీరామునితప్ప మన్మార్గము [illegible]

నిశ్చయముగ తెలి. రావణాంతపు హేతువు వర్షించుగొల్లు నీవు నీ నవయౌవనాది ఆనంద
శ్రువు గురియుచుండియు వర్షముచే తడుపగ నైగమువలె నీ యానందాశ్రువులచే తడిసి
రామ లక్ష్మణులు రంగుండియు నేను శ్వరగనే జూడగల వని ఆమె కౌసల్య మాతాశ్వాసను

అయోధ్య 44 స 1 28 శ్లో

సుమిత్ర వివేకమునందు అత్యున్నతస్థాయి నందుకొనెను. శ్రీరాముని దుష్టత్వము తెలియుండినవారిలో లక్ష్మణుని విడదీసియొసగి శ్రీరాముని స్వభావమును అతి రెండున వనమునకు పోయినదియు దాని ఔచిత్యము ఆవశ్యకమును యథార్థముగ గుర్తెరిగినది సుమిత్ర యొకతియే।

దశరథుడు శయనించియుండ, కౌసల్య సుమిత్ర వీరవనితా రత్నములు నారి కొందరు అచట చేరియుండిరి. సుమంత్రుడు సీతా రామ లక్ష్మణుల పెంపు దీసికొని తిరిగివచ్చి లోన ప్రవేశించి వారెట్టుల అరణ్యమున మెలగుచున్నదియు రామ లక్ష్మణుల సీతా సందేశమును వెల్లించెను. కౌసల్య తన దుఃఖమునంగియు మరల మాతృముగ నై కోప అదుపుదప్పి వృద్ధభావతిని తీవ్రగ విమర్శించెను

శ్లో॥ న తూష్ణీమేవ తచ్ఛ్రుత్వా రాజా విభ్రాంతచేతనః
మూర్ఛితో న్యపతద్భూమౌ రామశోకాభిపీడితః॥

అయోధ్య 67 స 26 శ్లో

సుమంత్రుడు చెప్పినదంతయు విని దశరథుడు క్రిందపడి మూర్ఛిల్లెను. రాణులెల్ల దశరథుని పైకి లేవనెత్తి పాన్పుపై పరుండబెట్టిరి. అంత కౌసల్య

శ్లో॥ ఇమం తస్య మహాభాగ దూతం దుష్కరకారిణః
వనవాసాదనుప్రాప్తం కస్మాన్న ప్రతిభాషసే॥
అద్యేమమనయం కృత్వా వ్యపత్రపసి రాఘవ
ఉత్తిష్ఠ సుకృతం తేఽస్తు శోకే న స్యాత్సహాయతా॥
దేవ యస్యా భయాద్రామం నానుపృచ్ఛసి సారథిమ్
నేహ తిష్ఠతి కైకేయీ విశ్రబ్ధం ప్రతిభాష్యతామ్॥

అయోధ్య 67 స 28 31 శ్లో

రాజా! తెల్పక నష్టము దుఃఖించుచు దీనుడవై ఇదంతయు నీవే చేసితివి ఎవరికి జడిసి నీవు సుమంత్రుని శ్రీరాముని కుశలవార్తలైనను అడుగవో ఆ

[illegible] యున్న [illegible] పవిత్రమైన [illegible] అని [illegible],
[illegible] వేంకటేశ [illegible]

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ [illegible] 34 శ్లో

[illegible]

[illegible]

గోయజ్ఞ యాగము లందొకనిని ఉపయోగించిన వేదా దర్భలు హవిస్సు పురో
డాశము యూపాదికములను ఎరిగియుండి యాగమునందు ఉపయోగించరా సారము
లేని మద్యము లేక సోమపానము లేని యాగ పశువు విన్నవారిగ భవించిన రాజ్య
మును నా సుతుడేల పరిగ్రహించును ఇంతకు అవమానమును ఆర దెబ్బలు భరించ
గలడా కోడి దొక్కిన వ్యాఘ్రము వాడి దెబ్బ సహించును ప్రాణము లయిన నొక
కైపరు యుద్ధమున వారమారు నెదిరింపజాలరు అరణ్యమార్గమును దొక్కుటకు
ఇష్టము లేకయే ఆ సింహబల యుండి గుణము తన తనంగిని సంగీ రాష్ట్రము
అన్నియు తనకు గాక యుండెను తెలిపెను ప్రస్తావించిన తమయొక్క పుత్ర
ముని వచనమును అతనిని రక్షించి ... గట్టిగా గ్రహించియుండెను
వారు కటువంటి వింధ్య సింహము చేత గురు ల్లను ప్రమోగులు తన కండ్ర
చేసే వివాహమొందెను పుణ్యడైన తనయుని కారణము తేయ అనిష్టుండ్రోది
శాస్త్రము లందు చెప్పబడి తగని పరిస్థితులు తనకు అనుసరించిన వివాహసంబం
ము ను నీ పతి కయింటికి వచ్చి భాగ్యముగ దక్షిణ జనకుడును రెండవది
మరుడు మూడవ పుత్రుడు అప్పైన వెనకను లేదు నా పవరుల చేతిర వన్ను
దూరముగ గొట్టినచో తెల్లిన నీ కొండిను లే నావే నాయకుడగు నా శాసం
ద్రోదిరికి వారు ఒక ముసుగు తెలియని లేదై క్రూరా ఏమెంట వశము కేగెద
ననుచో భర్తయైన నీవు తేవించుచుండ ఇటు పోగూడదా యెను నీవు గన్న అన్ని
విధములను నాకును గాపించితివి పలుకుడు రాజ్యమును రాముడును మంత్రిగాను
నాశనమైరి నేను నా కుమారుడును నాశనమైతిమి నీ ప్రియురాలైన కైకేయిను నాము
కుమారుడు మహాత్రము క్షేమముగ నుండిరి. అని దారుణముగ దూషించెను

అయోధ్య 61 వ 1 20 శ్లో

తీవ్రమగు దుఃఖముచే మనస్సు కలతజెంది రామ భర్తను క్రూరముగ బలికిన
ఆ యువతిని పతియు శరీకరింపకలెను ఎట్టకేనైనను ఒక గృహముచే రాకయు
అగోచర వేదనము వొంది ఎల్లర దుఃఖము నిలిచి బుద్ధి మరి ఒకని వోకరు చెందిం
కొనుచుండి తరచు వంతవించుచుండెను మానవస్వభావము అటువంటిది

ఆ దూషణ వినగనే దుఃఖమును పశ్చాత్తాపమును దశరథుని పైకొనెను
అతడు గతము వాలోచింపసాగెను పూర్వమెప్పుడో గావించిన పాపము పలితి
కోర బైతు శరీరమంతయు గడగడ వడకుచుండ ఒకరు చేతులు జోడించి అతి
వినయముగ కౌసల్యాదేవి దేవీ నామవలి అంజలింపుము నీవు శత్రుపులైన నను

గనికరించుదానవు కరుణతో నన్ను క్షమింపుము ప్రియుడు యోగ్యుడైనను అయోగ్యుడైనను భర్తయే దైవము నీవు కడు ధర్మాత్ముడవు ధర్మము నతిక్రమింపవు లోకములందలి మంచి చెడ్డలను నీవు తెలియుదువు. పుత్రశోకముచే బాధపడుచు నేను మాటలాడితిని. దుఃఖము చేతనున్న నన్ను నీవు క్షమించవలయును. నీవు సత్యవాదివని నేనెరుంగుదును నా యపరాధమును క్షమింపు మని దీనముగ ప్రార్థించెను

అయోధ్య 62 స 10 శ్లో

దశరథుడు కౌసల్య మాటలను విని వేదన కొంచెము తగ్గినవాడై నందున నాను ధర్మము తప్పి విసిగించెను. కుమారుని వియోగము చేత నామె చిత్తము శోకముచే కలతజెందినదని యెఱిగినవాడై ఆమె నూరార్చెను.

శ్లో॥ ప్రసీద శిరసా యాచే భూమౌ నిపతితాస్మి తే
యాచితాస్మి హతా దేవ హన్తవ్యాహం న హి త్వయా ॥
నైషా హి సా స్త్రీ భవతి శ్లాఘనీయేన ధీమతా
ఉభయోర్లోకయోర్వీర పత్యా యా సంప్రసాద్యతే ॥
జానామి ధర్మం ధర్మజ్ఞ త్వాం జానే సత్యవాదినమ్
పుత్రశోకార్తయా తత్తు మయా కిమపి భాషితమ్ ॥
శోకో నాశయతే ధైర్యం శోకో నాశయతే శ్రుతమ్
శోకో నాశయతే సర్వం నాస్తి శోకసమో రిపుః ॥
శక్య ఆపతితః సోఢుం ప్రహారో రిపుహస్తతః
సోఢుమాపతితః శోకః సుసూక్ష్మోఽపి న శక్యతే ॥
వనవాసాయ రామస్య పఞ్చరాత్రోఽద్య గణ్యతే
యః శోకహతహర్షాయాః పఞ్చవర్షోపమో మమ ॥
తం హి చిన్తయమానాయాః శోకోఽయం హృది వర్ధతే
అదీనామివ వేగేన సముద్రసలిలం మహత్ ॥

అయోధ్య 62 స 12-18 శ్లో

"నాథా! నీవు నన్ను వేడుకొనుటవలనచేసి నిగ్రహం ధర్మారమగ నడచుకొంటిని. నీకిక క్షమాపణ లేదు. భర్త తనకు నమస్కరించుటవలన బాధించునట్టి ఇహపరములు

రెండవ చేవు కాధర్మము నాకేదకయే! నీ వార్తానము వెల్లించుటకే నీవట్లు గావించితివనియు నెఱుగుదు కాని నా పుత్రుని దుఃఖకారిణంతనే నారదుని వగ్గర మందున ఆ పుత్రశోకమున నీవట్లు బలికితివి నన్ను క్షమింపుము. శోకమునే, శాస్త్ర పురాణములవలన గ్రహించితిం కయు వృథయగును శత్రువు చేతిదెబ్బలు సహింపవచ్చును కాని శోకావేశము సైపలేము నాకనయుదు వనములకరిగి అయుదు! ఆలు గనవెను నాకవి నయవేదులకరెె మన్నవి అని దుఃఖగనే వెల్లి డును కొంత తిరిగటకే దిగి యంత దశరథుడు, రాము పూర్వవ కర్తృహ వారద్దీ దా మును ప్రయోగించి ఆహాయకుడైన వనిగాలిగ నొకని వధించిన వృత్తాంత మును రెండు వర్గలలో దెలిపెను అత కొసల్య సుమిత్రులు వినిరించిరి వారు గాఢ నిద్రలో నుండగ దశరథుడు మరణించెను భరతుడు వచ్చినవార్తవిని కౌసల్య సుమిత్రనుగూడి అతనిని గలసికొనగ దోఁకొంత అటదే అట్లు శోకించెను అంత కౌసల్య భరతుని మూఢకొనవాకిక, యిట్లు పలికెను

శ్లో॥ ఇదంతే రాజ్యకామస్య రాజ్యం ప్రాప్తమకంటకమ్
సంప్రాప్తం బత కైకేయ్యా శీఘ్రం క్రూరేణ కర్మణా ॥
ప్రస్థాప్య చీరవసనం పుత్రం మే వనవాసినమ్
కైకేయీ కం గుణం తత్ర పశ్యతి క్రూరదర్శినీ ॥
క్షిప్రం మామపి కైకేయీ ప్రస్థాపయితుమర్హతి
హిరణ్యనాభో యత్రాస్తే సుతో మే సుమహాయశాః ॥
అథవా స్వయమేవాహం సుమిత్రానుచరా సుఖమ్
అగ్నిహోత్రం పురస్కృత్య ప్రస్థాస్యే యత్ర రాఘవః ॥
కామంవా స్వయమేవాద్య తత్ర మాం నేతుమర్హసి
యత్రాసౌ పురుషవ్యాఘ్రః పుత్రో మే తప్యతే తపః ॥
ఇదంహి తవ విస్తీర్ణం ధనధాన్యసమాచితమ్
హస్త్యశ్వరథసంపూర్ణం రాజ్యం నిర్యాతితం తయా ॥
ఇత్యాది బహుభిర్వాక్యైః క్రూరైః సంభర్త్సితోఽనఘః
వివ్యథే భరతస్తీవ్రం వ్రణే తుద్యేవ సూచినా ॥

అయోధ్య 75 స 11 17 శ్లో

నీవు తలచినట్లే ఈ అకంటక సామ్రాజ్యమెల్ల నీకు దక్కినది లభించెను నీ తల్లి నాకుమారుని నారచీరలుగట్టి వనములకేగునటు చేసి యిందు ఏ లాభము పొందదలచెనో!

ఆమె వన్నుగూడ నా రక్షయున్న వనమునకు రావలెను. నేను పుత్రశోకము దశరథుని చెంగ్నితోడను. అరటికి పోయెదను. అది వలెనె ఆ రాగ్నిచే దశరథ [illegible] అగ్ని సంస్కారము [illegible] చేసెనని ఆమె [illegible] నేను పెద్దభార్యను గాపున ఆ యగ్ని నాయందున్నది [illegible] అరణ్య [illegible] [illegible] మనివి [illegible] ధర్మ [illegible] [illegible] [illegible] తెలియును [illegible] వారయోధ్యకు తిరిగి వచ్చి [illegible] [illegible] [illegible] శ్లోకములందు [illegible] దీనరాలై న [illegible] నొందెను.

శ్లో॥ మమ దుఃఖమిదం పుత్ర భూయస్సముపజాయతే
[illegible] రేఖినావిహి [illegible] [illegible]

అయోధ్య 76 వ 81 శ్లో

శ్రీరాముని అయోధ్యకు తిరిగి రమ్మని ప్రార్థించుటకు ఎల్లరును అరణ్యము నకు పయనమైరి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

అనుయాతమపి తే పుత్రః కృతవాన్నరపుంగవః
భ్రాతృభిః సహితః సర్వం తత్త్వం తు ఇహాగతం గతే ॥

అయోధ్య 103 స 4 6 శ్లో

మన తనయు లిద్దరును అగ్రస్త్రీలంతటికి అక్కయించిరి. వారి సేవను కాదన జేయుందెను. కనుకను ఆ తమను గూర్చి యుండు పితృమాతరులు అంతదూరమునుండి వచ్చిన కాని వారి వివరాలెను విద తనకృతజ్ఞ తను పొందినవా అటు లెన్నగాని వలం కను ననెల్లను శ్రీరాముని అయోధ్యకు తిరిగి రమ్మని సన్న చెప్పుటకే వచ్చిరి. అని పలికెను. భరతుని కోరకను శ్రీరాముడు తప్పక మన్నించునని వారి చిత్త కాష్ఠ కౌసల్య ఆమెతో నీతుమా తుని నీరుమోహము ఇట్టి దివరిగా

శ్లో॥ అద్యాయమపి తే పుత్రః క్లేశానామతథోచితః
ఇదానీం సమాచారం దుఃఖస్య ముఖదః ॥

అయోధ్య 103 స 7 శ్లో

అతడుగూడ దుఃఖముని నిరమించుగాక అని చెప్పెను. ఆమె అపి (కూడ) అను శబ్దము నుపయోగించుటను వ్యాఖ్యాతలు చాతుర్యముగ వ్యాఖ్యానించెను. ఎట్లన ఆమె రెండవకుమారుడగు శత్రుఘ్నుని ఇచటనుండి చేయుండలేదు కావున అతనినికి, లక్ష్మణుని తనకు సేవ చేయునట్లు అనుగ్రహించుమని కోరెను. అంత కౌసల్య మునిత చెందెను ముందుకు నడచి వారు రామ పూజ్యమే రామ లక్ష్మణులు తమ తండ్రి మరణానంతరము పెట్టిన గారవంతికి ఇదిఇ పింగయాలములాని కౌసల్య దుఃఖముతో ఇట్లు పలికెను

శ్లో॥ చతురంతాం మహీం భుక్త్వా మహేంద్ర సదృశో విభుః
కథ మింగుది పిణ్యాకం స భుంక్తే వసుధాధిపః
అతో దుఃఖతరం లోకే నకించి త్ప్రతిభాతిమా
యత్రరామః పితుర్దద్యా దింగుదీక్షోద మృద్ధిమాన్
రామేణేంగుది పిణ్యాకం పితుర్దత్తం సమీక్ష్యమే
కథం దుఃఖేన హృదయం న స్ఫోటతి సహస్రధా
శ్రుతిస్తు ఖల్వియం సత్యా లౌకికీ ప్రతిభాతిమా
యదన్నః పురుషో భవతి తదన్నా స్తస్య దేవతాః ॥

అయోధ్య 103 స 12-16 శ్లో

'వారక్త మర్త్యలోకము లేదని' ప్రభువు ఇంద్రసమానుడు అరటి గారవించి వెళ్లి భుజించగండు; అట్టివాని పుత్రుడయ్యును శ్రీరాముడు దీని నేల భక్షింపవలసి వచ్చెను కాని శ్రీరామునివంటి సత్పురుషుడు మానవుడే యాహారము భుజించునో, వాని పితృదేవతలకును అదియే ఆహారమగును.

అంత వారు శ్రీరాముని పర్ణశాల ప్రవేశించిరి. అక్కడ సీతా రామ లక్ష్మణులు ఆసీనులై యుండిరి. కౌసల్య సీతనుజూచి —

శ్లో॥ విదేహ రాజస్య సుతా స్నుషా దశరథస్య చ
రామపత్నీ కథం దుఃఖం సంప్రాప్తా నిర్జనే వనే ॥
పద్మమాతప సంతప్తం పరిక్లిష్ట మివోత్పలమ్
కాంచనం రజసా ధ్వస్తం క్లిష్టం చంద్ర మివాంబుదైః ॥
ముఖంతే ప్రేక్షమాణాయాః శోకో దహ త్యగ్ని రివాశ్రయమ్
భృశం మనసి వైదేహి వ్యసనారణి సంభవః ॥

(అయోధ్య 108 స 21-23 శ్లో)

సీత జనకునింట బుట్టి ఇక్ష్వాకువంశమున మెట్టి శ్రీరాముని చేపట్టిన పతివ్రతయైయుండియు, ఏయుగములలో నెందరో గాంచని దీనావస్థ నందుచు ఎండచే రూపుతెరిగిన కమలమువలెను, వాడిన కలువవలెను, ధూళిగప్పిన బంగారు తీగెవలెను, మేఘములు మూసికొనిన చంద్రునివలెను కాంతిహీనమై యున్నది. సీతముఖము జూచి శోకాగ్నిచే నాయొడలెల్లను గ్రాగుచున్నదని దుఃఖించెను.

30 వ ఉపన్యాసము

సోదర సోదరీ మణులారా!

పెద్దల సంప్రదాయము ననుసరించి శ్రీ సీతారామ పట్టాభిషేకమును గూర్చి చేసి చివరి యుపన్యాసము ఇచ్చెదను. ఈ కావ్యమునందు నాలుగు పర్యాయములు రాజ్యాభిషేకము ప్రస్తావింపబడినది. అందు మొదటిది అయోధ్యయందు ... రెండవ రాజ్యాభిషేకము నెరవేరనైయుండగా ... సుగ్రీవుని పట్టాభిషేకము. మూడవది విభీషణుని పట్టాభిషేకము. యుద్ధ ప్రారంభించుటకు పూర్వము భరతదేశ సముద్రతీరమున శ్రీరామునిచే లక్ష్మణుని ద్వారా రహస్యముగ అభిషేకింపబడిన విధము, రావణవధానంతరము యథార్థముగ అభిషేకింపబడినవిధము. ఇది రెండు దశలుగ జరిగెను. అంత్యమున అయోధ్యయందు శ్రీరామ సామ్రాజ్యాభిషేకము జరిగెను. దీనిని మనము ప్రత్యేకముగ గుర్తింపవలెను.

ఇతర సందర్భములందు జరిగిన పట్టాభిషేకములనుగూర్చి యిందుక చెప్పెదను. ఏయే వాటికి కావలసిన ప్రయోగ్యములన్నియు సేకరించిన పద్ధతులందును, అభిషేకము జరిగినవిధానములందును ఈ సామ్రాజ్య పట్టాభిషేకమునందు జరిగినవానికిని గల భేదము నెరుగవలెను. అయోధ్యాకాండమునందు వసిష్ఠుడు రామునకు వివరించి, మరియు వస్తువులన్నియు సిద్ధముగనున్నవని చెప్పిన శ్లోకము చదివి వినిపించెదను

శ్లో॥ ఇమే గంగోదక ఘటాస్సాగరేభ్యశ్చ కాంచనాః
ఔదుంబరం భద్రపీఠ మభిషేకార్థ మాహృతమ్॥

అయోధ్య 14 స 31 శ్లో

గంగానది నుండియు, నానాసముద్రముల తీర్థముల క్షేత్రములనుండియు జలము తేబడెను. ఏడు నదులనుండి కలశముల పట్టాభిషేకమునకు సిద్ధపరుపబడెను. దశరథుడు శ్రీరామునకు యౌవరాజ్యాభిషేకము చేయదలచి మహార్త్విక్కుల అనుగుణముగ వెంటనే నిర్ణయించెను. ఈ స్వల్పవ్యవధియందు గంగాజలము అన్నిటి నుండియు జల మెట్లు తేబడెనని ప్రశ్న గలదు. వృద్ధరూపతి ఈ యభిషేకమునుగూర్చి ముందుగనే యోచించి ఈ పని సిద్ధపరుచినంత జలము తెప్పించి యుండవచ్చునని మనము ఊహింపవలెను

శ్లో॥ అభ్యషిఞ్చన్త తే ముదితా వరాః కన్యాస్తు షోడశ ॥

కిష్కింధ 26 వ 28 శ్లో

కిష్కింధయందు సుగ్రీవుని పట్టాభిషేకమునకు పదునారుగురు కన్యలను సిద్ధ పరచిరి కావున యౌవరాజ్యాభిషేకమునకు ఎనిమిదిమంది బాలికలుండుట స్పష్టము కిష్కింధయందు అసాధారణముగు కార్యములు చేయగల వానరవీరు లుండినందున పై చెప్పిన పవిత్రవస్తువులు లభించినందియు జలము వారాడే తెచ్చిరి

శ్లో॥ నదీ నదేభ్యః సంహృత్య తీర్థేభ్యశ్చ సమన్తతః
ఆహృత్య చ సముద్రేభ్యః సర్వేభ్యో వానరర్షభాః
శాస్త్రదృష్టేన విధినా మహర్షివిహితేన చ ॥

కిష్కింధ 26 వ 32 34 శ్లో

ఇచ్చట నొక వ్యాఖ్యాత పరివదరాజ్యములనుండి ఈకార్యము జరిపించుటకు కొంతమంది బ్రాహ్మణుల పిలిపించబడిరని వ్రాసెను లేదియొకం కావ్యపఠనము గల వానరు లెవరని కనుగొనుట కష్టమైయుండెడి వేరొక వ్యాఖ్యాత తోచాయు మని వ్రాసెను ఇచ్చట సుగ్రీవుని మంత్రులగు హనుమంతుడు జాంబవంతుడు మొదలగువారు, అతనిని అభిషేకించిరనుట గమనింపవలసియున్నది ఆ పట్టాభిషేక సుగ్రీవుని ప్రక్కన తార కూర్చునెనా లేక రుమయా అను విషయము వాల్మీకి వ్రాయకపోయెను అత డొకడే అభిషేకము పొందినట్లు అగపడుచున్నది

విభీషణు పట్టాభిషేకమున లక్ష్మణుడు ప్రముఖపాత్ర వహించెను. సుగ్రీవుని అభిషేకమునందు అతడు పాల్గొనెనా లేదా యను విషయము విశదము కాలేదు కావున వానరులచే అది జరుపబడినదని తలంపవచ్చును

విభీషణుడు సముద్రపు తీరముయొద్దనే లాంఛనపూర్వముగ అభిషేకము పొందెను

శ్లో॥ ఇత్యుక్తవన్తం రామస్తు పరిష్వజ్య విభీషణమ్
అబ్రవీల్లక్ష్మణం ప్రీతం సముద్రాజ్జలమానయ ॥
తేన చేమం మహాప్రాజ్ఞ మభిషించ విభీషణమ్
రాజానం రక్షసాం క్షిప్రం ప్రసన్నే మయి మానద ॥
ఏవ ము క్తస్తు సౌమిత్రి రభ్యషించ ద్విభీషణమ్
మధ్యే వానర ముఖ్యానాం రాజానం రామశాసనాత్

యుద్ధ 19 వ 24 26 శ్లో

సముద్ర మధ్యమునే యుండినందున ఆతనిని చెప్పుట మిగుల సులభమై యుండును ఇచ్చట లక్ష్మణుడే విభీషణుని నభిషేకించెనని చెప్పబడియున్నది రాముడు పరతంత్రుడగుటచే విభీషణుడు నిజముగ నభిషేకింపబడినపుడును అతడే అభిషేకించెను

శ్లో॥ తత స్త్వైకం ఘటం గృహ్య సంస్థాప్య పరమాసనే
ఘటేన తేన సౌమిత్రి రభ్యషించ ద్విభీషణమ్
లంకాయాం రక్షసాం మధ్యే రాజానం రామశాసనాత్
విధినా మంత్రయుక్తేన సుహృద్గణ సమావృతమ్
అభ్యషించత్ స ధర్మాత్మా శుద్ధాత్మానం విభీషణమ్॥

యుద్ధ 115 స 14 16 శ్లో

లక్ష్మణుడు లంకాద్వీపమందే నభిషేకించెను పిమ్మట రక్షస్సులును అం పిమ్మట వానరులును అభిషేకించిరి ఈ యభిషేకము జరిగినంతకాలమును అభిషేకింపబడినతడు తదుపరి కార్యములు కొంతవరకు బాధాకరముగనే యుండును కాని శ్రీరాముని విషయమున, ఏలాటి అవిశ్వాసము తాత్కాలికముండినందున ఆ యంశము కష్టతరముగ నుండి యుండదు

యుద్ధకాండమున 131 వ సర్గయందు ప్రారంభమున పెక్కు శ్లోకములు అయోధ్యాకాండమున 105 వ సర్గయందలి కొన్ని శ్లోకములకు రమారమి సమానమై శబ్దసామ్యము కలిగియున్నవి. వాల్మీకి శ్లోకసామ్యమును రెండు సందర్భములందు పాటించియున్నందున సంస్థితుల సామ్యమును తెలుపక మానవలెను అవి ఏవన భరతుడు రాజవాసము చతురంగబలముల ప్రముఖులైన అయోధ్యాపురజనులు శ్రీరాముని కలిసికొని అరణ్యపురమునకు రమ్మని నచ్చచెప్పుటకు వనములకు పోయిరి అంత భరతుడు శ్రీరాముని రాజ్యమును పరిగ్రహింపుమని ప్రార్థించెను తాను రాజగుటకు అనర్హుడనియు శ్రీరాముడు అర్హుడనియు భరతుడు విశదీకరించెను అనేకవిధముల శ్రీరాముడు రావణుని వధించినపిమ్మట విజయోత్సాహముతో అయోధ్యకు తిరిగి వచ్చినపుడు భరతుడు నేటింతవరకు నీ ప్రతినిధినై రాజ్యమును పాలించితిని నీవు వచ్చినందున నీ రాజ్యమును నీకు మరల సమర్పించెదను అని పలికెను కావున భరతుడు మాటనడచువలెనే రాజ్యము నతని కర్పించెను కావున వాల్మీకి స్థితులసామ్యమును గమనించి శ్లోకసామ్యమును పాటించెననుట స్పష్టము. రెండు శ్లోకములను పిమ్మట నా అనువాదమును తదిప వివరించెదను

శ్లో॥ పూజితా మామికా మాతా దత్తం రాజ్యమిదం మమ
తద్దదామి పునస్తుభ్యం యథాత్వ మదదా మమ ॥
ధుర మేకాకినా న్యస్తా మృషభేణ బలీయసా
కిశోరవ ద్గురుం భారం నవోఢు మహముత్సహే ॥
వారివేగేన మహతా భిన్నః సేతు రివ క్షరన్
దుర్బంధన మిదం మన్యే రాజ్యచ్ఛిద్ర మసంవృతమ్ ॥
గతిం ఖర ఇవాశ్వస్య హంసస్యేవ చ వాయసః
నాన్వేతు ముత్సహే రామ తవమార్గ మరిందమ ॥
యథాచారోపితో వృక్షో జాతశ్చాంతర్నివేశనే
మహాంశ్చ సుదురారోహో మహాస్కంధః ప్రశాఖవాన్ ॥
శీర్యేత పుష్పితో భూత్వా న ఫలాని ప్రదర్శయన్
తస్య నానుభవే దర్థం యస్య హేతోః సరోప్యతే ॥
ఏషోపమా మహాబాహో త్వమర్థం వేత్తు మర్హసి
యద్యస్మాన్ మనుజేంద్ర త్వం భర్తా భృత్యాన్నశాధిహి ॥
జగదద్యాభిషిక్తం త్వా మనుపశ్యతు సర్వతః
ప్రతపంత మివాదిత్యం మధ్యాహ్నే దీప్తతేజసమ్ ॥
తూర్యసంఘాతనిర్ఘోషైః కాంచీనూపురనిస్వనైః
మధురైర్గీతశబ్దైశ్చ ప్రతిబుధ్యస్వ రామ ॥

యుద్ధ 111 వ 2 10 శ్లో

శ్లో॥ సాంత్వితా మామికా మాతా దత్తం రాజ్యమిదం మమ
తద్దదామి తవైవాహం భుంక్ష్వరాజ్య మకంటకమ్ ॥
మహతేవాంబువేగేన భిన్నః సేతు ర్జలాగమే
దురావారం త్వదన్యేన రాజఖండ మిదం మహత్ ॥
గతిం ఖర ఇవాశ్వస్య తార్క్ష్యస్యేవ పతత్రిణః
అనుగంతుం న శక్తిర్మే గతిం తవ మహీపతే ॥
సుజీవం నిత్యశ స్తస్య యః పరై రుపజీవ్యతే
రామ తేన తు దుర్జీవం యః పరా నుపజీవతి ॥
యథాతు రోపితో వృక్షః పురుషేణ వివర్ధితః
హ్రస్వకేన దురారోహో రూఢస్కంధో మహాద్రుమః ॥

స యదా పుష్పితో భూత్వా ఫలాని న విదర్శయేత్
న తాం నానుభవేత్ప్రీతిం యస్య హేతోః ప్రరోపితః ॥
ఏషోపమా మహాబాహో త్వమర్థం వేత్తుమర్హసి
యద్యస్మాన్మనుజేన్ద్ర త్వం భక్తాన్భృత్యాన్న శాధి హి ॥
శ్రేణయస్త్వాం మహారాజ పశ్యన్త్వగ్ర్యాశ్చ సర్వశః
ప్రతపన్తమివాదిత్యం రాజ్యే స్థితమరిందమ ॥

అయోధ్య 105 స 4-12 శ్లో

ఈ శ్లోకములందుగల భరతుని భాషణము రెండు సందర్భములందును చెప్పి తోచును నీ పితృరాజ్యము నాకిచ్చినట్లే నేను దానిని నీకిచ్చెదను ఆనాడు అధిక జలప్రవాహముతో నుండిన వారధి తునాడు వంశక్షస్తెందెను నాకిట్లి గౌరవముగ నాటింపబడెను ఆమె కోర్కెయు నెరవేరెను ఈ రాజ్య మావారు నా కప్పగింప బడెను నీవిచ్చినట్లే యివాడు దానిని నీ కప్పగించెదను పడిందిన ఆలోచ పోయి కలపిన బయలు లేగ తరించకాలవల్లు నేనీ రాజ్యభారముము భరింపజాలను అనేక తెగినవెనుక ప్రవాహమును మరలించగ నాపజాలనట్లు రాజ్యమునం దొకసారి అల్లి రుణ బయలుదేరినయెడల వాని భరించు నకరము కాదలను. కావున నేనీ రాజ్య భారముచే భ్రంగిపోవుచుంటి ఆనోవుచుగు నీ మార్గమును నేనెట్లు అనుసరింప గలను గమనవేగమున అశ్వము వెనుక గాడిదవలెను హంస వెనుక కాకమువలెను అయ్యెదను నీవే ప్రజలను పాలించి రక్షింపక వారిని నిరాశపరచ జేసినయెడల, బాగుగ పెరిగి పెల్లుగ పొదిగి పలింపని యొక మహావృక్షమువలె నగును ఆ వృక్షమును నాటిన యతడు ఎంతయో శ్రమించి ఎంతకాలమునకో అది ఫలించు నను ఆశతో నుండి తుద కది ఫలశూన్యమగుటచు, ఎట్లు పరితపించునో ఆలోచింపుము నీవు మనకంత్రి కష్టదౌర్భాగ్యము రాకుండ జేయుము చేరివ్యమానముగ వెలుగుచు ఉదయించిన సూర్యుని జూచినట్లు నీవు పట్టాభిషేకమునొంది కిరీటము ధరించి వచ్చుట చూచ సంతోషముతో ప్రజ లెదురు చూచుచుండిరి ఈనాడు మొదలు ప్రతి దినము నీవు మేల్కొనునప్పుడును నిద్రింపబోవునప్పుడును మంగళవాద్యములును కటక తరంగ గర్జిత ఘర్షణములును అందెలయు మృదుమధురరవము, నీ వినుచు నిండొరకిందుగాక అని భరతుడు శ్రీరాముని రాజ్యమును పరిగ్రహింప ప్రార్థించెను

యుద్ధ 131 స 2-10 శ్లో

శ్రీరాముడు నందిగ్రామమునేగి జటాధరుడై యుండెను అంత శత్రుఘ్నుని యాజ్ఞచే నరులు క్షురకర్మ గావించిరి

శ్లో॥ తతః శత్రుఘ్నవచనా న్నిపుణాః శ్మశ్రువర్ధకాః ।
సుఖహస్తాః సుశీఘ్రాశ్చ రాఘవం పర్యుపాసత ॥

యుద్ధ 131 స 13 శ్లో

పిమ్మట సోదరులు ముగ్గురును స్నానమాడిరి సుగ్రీవుడు విభీషణుడు స్నానము గావించిరి కాని యిచ్చట శత్రుఘ్నుని ప్రస్తావన లేదాయెను చిత్రకూటమున వారు సమావేశమైనపుడును, అతని ప్రస్తావన లేదాయెను అతడు వారిలో నుండునని వ్యాఖ్యాత లూహించిరి పట్టాభిషేకసమయమున తల్లులును ఆసీనులైన పిదప శ్రీరాముడు వచ్చి కూర్చుండెను సీతాదేవిని అత్తలు ముగ్గురును స్వయముగ నలంకరించిరి సాధారణముగ ముత్తైదువ లలంకరింతురు కాని యిచ్చట వారే చేసిరి నందిగ్రామమునుండి అయోధ్యకు వెడలిన ఆ యుత్సవమున పాల్గొనిన వానరులెల్లను మానవరూపము దాల్చిరి యుద్ధకాండమునందు యుద్ధమారంభమైనదినమునందే శ్రీరాముడు వానరులతో మీరు మీరాకారములనే యుండుడు మానవరూపము దాల్పరాదు మనపక్షమున ఏడుగురమే మానవరూపమున యుద్ధము గావింతుము, అని పలికెను కాని యిచ్చట చూచుట కింపుగ నుండునని వానరులు మానవరూపము దాల్చిరి

శ్లో॥ ఉవాచ చ మహాతేజాః సుగ్రీవం రాఘవానుజః
అభిషేకాయ రామస్య దూతా నాజ్ఞాపయ ప్రభో ॥
సౌవర్ణాన్ వానరేంద్రాణాం చతుర్ణాం చతురో ఘటాన్
దదౌ క్షిప్రం స సుగ్రీవః సర్వరత్న విభూషితాన్ ।
యథా ప్రత్యూషసమయే చతుర్ణాం సాగరాంభసామ్
పూర్ణైర్ఘటైః ప్రతీక్షధ్వం తథా కురుత వానరాః ॥
ఏవముక్తా మహాత్మానో వానరా వారణోపమాః
ఉత్పేతు ర్గగనం శీఘ్రం గరుడా ఇవ శీఘ్రగాః ॥
జాంబవాంశ్చ సుషేణశ్చ వేగదర్శీ చ వానరః
ఋషభశ్చైవ కలశాం జ్జలపూర్ణానథానయన్ ॥

నదీశతానాం పంచానాం జలం కుంభేషు చాహరన్
పూర్వాత్ సముద్రాత్ కలశం జలపూర్ణ మథానయత్ ।
సుషేణః సత్త్వసంపన్నః సర్వరత్న విభూషితమ్
ఋషభో దక్షిణాత్తూర్ణ సముద్రాజ్జల మాహరత్ ॥
రక్తచందన కర్పూరైః సంవృతం కాంచనం ఘటమ్
గవయః పశ్చిమాత్తోయ మాజహార మహార్ణవాత్ ॥
రత్నకుంభేన మహతా శీతం మారుత విక్రమః
ఉత్తరాచ్చ జలం శీఘ్రం గరుడానిల విక్రమః ॥
ఆజహార స ధర్మాత్మా నలః సర్వ గుణాన్వితః ॥

యుద్ధ 131 స 48 67 శ్లో

భరతుడు సుగ్రీవునితో వానరులనుబంపి ఉదయమునవే నాలుగు సముద్రముల నుండియు అయిదువందల పుణ్యక్షేత్రములనుండియు జలము దెప్పించుమని చెప్పెను ఇప్పుడు సూచింపబడిన ఉత్తర సముద్రమేదియో అగోచరముగ నున్నది హిమ వంతము సంజీవని యోషధులను దెచ్చుటకు ఉత్తరదిశగా బరచు పయనించెను గాని, అప్పుడు మానవ పరోపకారముకప్ప సముద్రమేదియు లేదు అయినగాక రాజుతో రాణియు పట్టాభిషేకము నొందుట ఇది యే క్రమము సుగ్రీవ పత్ని బలం సంతర్పణమున అది జరుగవాయెను వసువులు ఇంద్రుని నభిషేకించినట్లు వారా వెల్లరు శ్రీరాముని నభిషేకించిరి అంత ఋత్విజులు అభిషేకించిరి దేవతలు పుష్పవృష్టి గురిపిరి మానవుల సృష్టించిన మనువు ధరించిన కిరీటమును వసిష్ఠుడు శ్రీరాముని శిరముపై నుంచగ ఋత్విజులు ఆభరణము లలంకరించిరి ఇంద్రుడు రత్నఖచితమైన హారమును వాయుదేవునిచేత పంపించెను శ్రీరాముడు లక్ష గోవులను అశ్వములను, నూరు కోడెలను ముప్పదికోట్ల బంగారునాణెములను దానము గావించెను ఈ సంపదము ఆ పురమున పలుకేంద్రములందు జరిగియుండును శ్రీరాముడు సీతాదేవికి గొప్ప ముక్తాహారమును బహూకరించెను ఆమె శ్రీరాముని యనుమతిపై దానిని హనుమంతునకు బహూకరించెను

అంత్యమున సామంతరాజులును అతిథి అభ్యాగతులును శ్రీరాముని సెలవు దీసికొని వారివారి పురములకేగిరి వానరులెల్లను శ్రీరాముడు తమ కిచ్చిన సెలవిని బహుమతులనుగొని తమతమ నెలవులకు పయనమైరి విభీషణుడు తన కులధనమును గ్రహించి బయలుదేరెను

శ్లో॥ విభీషణోఽపి ధర్మాత్మా సహతైః నైరృతర్షభైః ।
లబ్ధ్వా కులధనం రాజా లంకాం ప్రాయాద్విభీషణః ॥

యుద్ధ 131 స 90 శ్లో

ఇచ్చట కులధన మనగా తనకిచ్చిన లంకారాజ్యమని భావము. ఒక వ్యాఖ్యాత కులధన మనగ ఇక్ష్వాకుకులధన మని చెప్పెను. అప్పుడు వ్యాపించియుండిన కథ ననుసరించి శ్రీరాముని రాజనగరున రంగనాథుని విగ్రహ మున్నదనియు, అది విభీషణుని కీయబడెననియు మనము విశ్వసించవలెను. దాని కీ వాక్యమున ఆధార మేమియును లేదాయెను. ఈసందర్భమున యుద్ధకాండము సంపూర్ణం వృత్తాంతమునకు ముగింపు కలదు. ఉత్తరకాండమునందు శ్రీరామ పట్టాభిషేకమైనపిమ్మట విభీషణుడు అగస్త్యుడు చెప్పుచుండిన ఉపాఖ్యానములను వినుచు అనేకమాసములో ఒక సంవత్సరమో అయోధ్యయందే యుండెనని తెలియుచున్నది. ఒక వ్యాఖ్యాత యుద్ధకాండమునందు వర్ణింపబడిన వీడ్కోలు ఆ కాండమును పూర్తిచేయుటకే ఉద్దేశింపబడినదనియు ఉత్తరకాండమునందు గూడ నిజమైన వీడ్కోలనియు చాల చాతుర్యముగ చెప్పెను.

శ్లో॥ తతోఽస్య హారం చంద్రాభం ముచ్యకంఠాత్ స రాఘవః ।
వైడూర్యతరలం కంఠే బబంధచ హనూమతః ॥

ఉత్తర 40 స 21 శ్లో

యుద్ధకాండమున శ్రీరాముడు తన కంఠమందున్న ముత్యాలహారము తీసి హనుమంతుని కంఠ మలంకరించెనని చెప్పబడగా ఉత్తరకాండమునందు శ్రీరాముడు సీతాదేవికిచ్చి కొన్ని మణులను చేర్చి అవి ఎవరియందు అమరియున్నవో వారికి వాని నిమ్మని చెప్పెననియు అంత నామె దానిని తనయొక్క వర్తనైన హనుమంతున కిచ్చెననియు చెప్పబడెను.

ఉత్తరకాండమునందు వేరొకవిషయమును మనము గమనించవలెను.

శ్లో॥ కృతప్రసాదాస్తే నైవం రాఘవేణ మహాత్మనా ।
జగ్ముః స్వం స్వం గృహాన్సర్వే దేహీ దేహమివ త్యజన్ ॥

ఉత్తర 40 స 33 శ్లో

మరణించునప్పుడు చాల కొద్దిమందిమాత్రమే సంతోషముగ నుందురు. ఆ వానరులు మాత్రము తృప్తియున్నను, దుఃఖము వైరాగ్యము శ్రీరాముని వెంట దీసి

కానుగనుడు, దేహాదేహములు వదలిపోవునట్లు ప్రతివారును దుఃఖించెనని వాల్మీకి వర్ణించుచున్నారు. సోదర సోదరీమణులారా! పట్టాభిషేకవృత్తాంతమును మీకు సంపూర్ణముగ నెరిగించితిని. ఈ యుపన్యాసములు పట్టాభిషేకముతో అంతమొందుట మనకెల్లను సంతోషదాయకమై యుండును గాని నేనింతటితో పూర్తిచేసి సీతారాముల మన హృదయములందు ప్రతిష్ఠించి అభిషేకించుటయే నిజమైన పట్టాభిషేకమని చెప్పకుండిన మిమ్ము వంచించినవాడ నగుదును. శ్రీ సీతారాములు మన ఆలోచనలను జీవితమును దిద్దిదిద్దువారుగా [illegible] ఉపన్యాసములందును వారిని స్మరించుకొనుటయం చెప్పుటకై చెరని [illegible] ఆది మామూలుగా చెప్పు చివరివాక్యము [illegible] కొంతయుందరము [illegible] వాల్మీకిరామాయణము [illegible] సీతారాముల [illegible] సంపూర్ణముగ పరివర్తనము చెందిన [illegible] అది చాల మనోహరమైన భావము. [illegible] శ్రీరాముని జీవితమునకు [illegible] అతడనుభవించిన కష్టములు [illegible] అతని జీవితముపై ప్రభావము చూపలేదని యనుకొనుట [illegible] అది మానవస్వభావమే కాదు. మానవులు అడుగడుగునను నూతనాంశములను గ్రహింతురు. మహాజీవితమున జరిగిన ప్రతివిషయమును దానిప్రభావమును మనపై చూపును. ఆపదలు ఒకవిధమైన గుణపాఠమును, సంపదలు వేరొకవిధమైన గుణపాఠమును నేర్పును. మనపై నేదియు దానిప్రభావము చూపకపోదు. కావున శ్రీరాముడు క్రమక్రమముగ పరివర్తనము చెందెనని మన మెంచవలయును. సీతారాముల జీవితమునగల ప్రతి అంశమును ప్రతి ఘటనయు వారిపై నెట్టి ప్రభావమును చూపెనో, వారు దాని నెట్లు స్వీకరించిరో, మనము గమనించినపుడే మనకు అభ్యుదయము కలుగును. లేని [illegible] మనకు [illegible] ప్రయోజనముండదు. రామాయణము ప్రధానముగ మానవ సంబంధమైన కావ్యము. వాల్మీకి మానవస్వభావమును చిత్రించుటలో ఆరితేరిన మహాకవి. కావుననే అతడు సంఘటనలనన్నింటిని క్రమక్రమముగను సుదీర్ఘముగను వర్ణించెను. సీతారాములు వాటి వలన పొందిన ఆపదలందు కుందుచు సుఖములందు

సంతోషించుచు, వానిచే గుణపాఠములను గ్రహించి యెట్లు బాగుపడిరో గమనించి నపుడే మనము రామాయణమును పఠించుటవలన అధికప్రయోజనమును పొంద గలము కావున సీతారాములను మీహృదయము పీఠమున స్థిరముగ ప్రతిష్ఠించుకొను డని మనసార మిమ్మర్థించెదను. సీతారాములను మార్గదర్శకులుగ నెన్నుకొనుటకు మనము హృదయపూర్వకముగ ప్రయత్నించవలెను. అట్లు చేసినయెడల ఎనిమిది నెలలుగా గడచిన ప్రతి బుధవార సాయంకాలమును, మనము సద్వినియోగము గావించినవారమై, ఆధ్యాత్మిక, మానసిక, అభ్యుదయమును పొందినవార మగుదుము

కాళయుక్తి శ్రావణ
శుద్ధసప్తమి శుక్రవారము
తే 11 8 1978 ది

ఓమ్ తత్ సత్

శ్రీ రామచంద్రార్పణమస్తు